ఈనాడు
రాజన్న సిరిసిల్ల
గురువారం 31 ఆగస్టు 2017 16 పేజీలు

ఉపాధి డబ్బులకు నిరీక్షణ



మూడు నెలలుగా విడుదల కాని నిధులు

ఉపాధి పనులకు ఆసక్తి చూపని కూలీలు

ఉమ్మడి జిల్లాలో రూ. 40.65 కోట్ల బకాయిలు

మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులకు వెళ్లే కూలీలు అందరు చాలా వరకు నిరుపేదలే. అలాంటి నిరుపేద కూలీలు కూలి డబ్బులు వస్తేనే వారికి కాస్తో కూస్తో పొట్ట గడిచేది. అలాంటి నిరుపేద కూలీలకు గత మూడు నెలలుగా కూలీ డబ్బులు అందకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. చాలా మంది కూలీలు ప్రత్నామ్నాయ పనులను వెతుక్కోవల్సిన దుస్థితి ఏర్పడింది. దీంతో చాలా గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలు పనులపై ఆసక్తిని చూపని పరిస్థితి నెలకొంది.

వేములవాడ గ్రామీణం, న్యూస్‌టుడే

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జూన్ నుంచి కూలీలకు కూలి డబ్బులు విడుదల కాలేదు. ప్రతి నెలా ఉపాధి హామీ అధికారులు అంతర్జాలంలో కూలీ పనులు చేస్తున్న కూలీల పనుల వివరాలు నమోదు చేస్తున్నప్పటికి నిధులు విడుదలలోని జాప్యం కూలీలకు ఆందోళన కల్గిస్తోంది. గత మూడు నెలలుగా కూలి డబ్బుల కోసం నిరీక్షిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో కాంటూరు కందకాలు, నీటి నిల్వ గుంతలు, ఇంకుడు గుంతలు, హరితహారంలో చెట్లు నాటడానికి గుంతలు తవ్వకం వంటి పనులు పెద్ద ఎత్తున చేపట్టారు. గత మూడు నెలలుగా ఉమ్మడి జిల్లాలో 2 లక్షలకు పైగా మంది ఉపాధి కూలీలు పనులు చేశారు. వీరికి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో దాదాపు రూ. 40.65 కోట్ల బకాయిలున్నాయి. ఇంకా అంతర్జాలంలో కూలీల ఈ- మస్తర్లను నమోదు చేయనివి కూడా మిగతా2లో..




సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కృష్ణభాస్కర్

సిరిసిల్లలో నిరంతరం 'జనహిత'

సిరిసిల్లపట్టణం, న్యూస్‌టుడే: సామాన్యులు ఎప్పుడైనా ఎక్కడినుంచైనా పనిదినాల్లో సమస్యలకు సత్వర పరిష్కారం పొందేలా ప్రభుత్వం జనహిత ఆన్‌లైన్ సేవలకు శ్రీకారం చుట్టనుందని కలెక్టర్ కృష్ణభాస్కర్ అన్నారు. సిరిసిల్లలోని కలెక్టరేట్‌లో బుధవారం ఆయన మాట్లాడుతూ జనహిత సేవలను ప్రజలకోసం సిరిసిల్ల జిల్లాలో అమలు చేస్తామన్నారు. వీటిని మిగతా2లో..

సహాయం కరవు



రెండేళ్లుగా పూర్తి పరిహారం దక్కని రైతులు

ఎండిన పంటలతో అప్పులపాలైన అన్నదాతలు

పోసిన నారు మడిలోనే ఎండిపోయింది... దుక్కిలో వేసిన పత్తి గింజ మట్టి వేడికి మొలకెత్తనే లేదు.. చెదురుమదురు జల్లులకు ఊపిరిపోసుకున్న మొక్కలు ఎండ దెబ్బకు మాడిపోయాయి.. అంతో ఇంతో ఎదిగిన పంటను రక్షించుకునేందుకు కిలోమీటర్ల కొద్ది పైపులైన్లు.. వందల కొద్ది అడుగుల లోతు బోర్లతో పంటలు రక్షించుకునేందుకు నానాతంటాలు పడ్డారు. భూగర్భ జలం అడుగంటడంతో ఆఖరి దశలో అవి దక్కలేదు. మొత్తంగా రైతులు తీవ్రంగా నష్టపోయారు. నాడు పరామర్శల పేరుతో ఊరూరు తిరిగిన ప్రజా ప్రతినిధులు, అధికారులు సహాయం చేస్తామని హామీలు గుప్పించారు. చివరకు కరవు మండలాలుగా ప్రకటించి కొంత పరిహారం ప్రకటించారు. రెండు ఖరీఫ్‌లు దాటినా నేటికీ అది పూర్తిగా రైతులకు దక్కలేదు.

ఈనాడు, కరీంనగర్

రెండేళ్ల కిందట 2015 ఖరీఫ్ తరుణంలో సరైన వర్షాలు పడలేదు. ఉమ్మడి జిల్లాలోని 57 మండలాల్లో పంటలు మలమలా మడిపోయాయి. అంతకుముందు ఏడాది వర్షాభావంతో భూగర్భ జలాలు అడుగంటాయి. దీంతో వేసిన పంటలు రక్షించుకునేందుకు రైతులు నానాతంటాలు పడ్డారు. నీటి వనరుల సమీపంలో వందల కొద్ది అడుగుల లోతులో బోర్లు వేయించారు. అక్కడి నుంచి కిలోమీటర్ల కొద్ది దూరంలో ఉన్న తమ పొలాలకు పైపులు వేసుకున్నారు. ఇందుకు ఒక్కో రైతుకు రూ.3 లక్షలకుపైగానే ఖర్చయింది. వర్షాభావం.. భూగర్భ జలాల విపరీత తోడకంతో ఆ బోర్లు ఎండిపోయాయి. ఫలితంగా పొట్ట దశలోని పొలాలు నిలువునా ఎండిపోయాయి. డిసెంబరు నాటికే పత్తిని వదిలేయాల్సి వచ్చింది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా కరవుతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రతిపక్షాలు, రైతు సంఘాలు ఆందోళనకు దిగాయి.

రెండెకరాలకు దక్కింది రూ.749: నరసింగం, షానగర్, రామడుగు మండలం



నాకున్న మూడెకరాల్లో నాడు పంట వేశా. రెండెకరాల్లో పత్తి నష్టపోయిందని అధికారులు గుర్తించి జాబితాలో పేరు ఎక్కించారు. నాకు రూ.5 వేలకుపైగా పరిహారం వస్తుందని చెప్పారు. ఒక్కసారి మాత్రం నా బ్యాంకు ఖాతాలో రూ.749 వేశారు. ఇంత వరకు మిగతా డబ్బులు రాలేదు. ఇప్పటికైనా మిగతా పరిహారం అందజేయాలి.

గుర్తింపు తక్కువ.. దక్కింది మరీ తక్కువ

నాడు ఉమ్మడి జిల్లాలోని 57 మండలాల్లో కరవు ప్రభావం ఉండడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధి బృందాలు క్షేత్రస్థాయి పరిశీలనలు చేశాయి. ప్రజా ప్రతినిధులు పోటాపోటీగా పరామర్శలు కొనసాగించారు. అంతటా రైతులు నష్టపోయినా రాష్ట్ర ప్రభుత్వం చివరకు 19 మండలాల్లోనే పంటలు నష్టపోయినట్లు ప్రకటించింది. ఈ మండలాల పరిధిలోని 1,03,100 మంది రైతులకు చెందిన 53,965.55 హెక్టార్లలో పంట దెబ్బతినదని ప్రకటించి పరిహారంగా రూ.36,92,88,163 చెల్లించనున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో నాలుగు లక్షలకు పైగా రైతులంటే పంట నష్ట పరిహారం కేవలం 1.03 లక్షల మంది రైతులకే ప్రకటించారు. నాడు దుర్భిక్ష పరిస్థితుల్లో పంటల రక్షణకు ఒక్కో రైతు ఎకరానికి రూ.30 వేల వరకు ఖర్చు చేశారు. ప్రభుత్వం మాత్రం పరిహారం కింద హెక్టారుకు కేవలం రూ. 6,843 మాత్రమే ప్రకటించింది. అంటే ఎకరాకు దక్కింది రూ.3 వేల లోపే. లక్ష మంది రైతులకు ప్రభుత్వం ప్రకటించిన పరిహారం చూసుకుంటే సగటున దక్కేది రూ. 3,548 మాత్రమే.

ఇంత నిర్లక్ష్యమా..?

జిల్లా అంతటా పంట నష్టం వాటిల్లినా 19 మండలాలనే గుర్తించిన ప్రభుత్వం పరిహారంగా ప్రకటించింది మిగతా2లో..

2015 కరవు పరిహారం ఇలా..

గుర్తించిన మండలాలు: 19 (తిమ్మాపూర్, సైదాపూర్, రామడుగు, గంగాధర, చిగురుమామిడి, బెజ్జంకి, చందుర్తి, సిరిసిల్ల, ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, ముస్తాబాద్, ఇల్లంతకుంట, కోనరావుపేట, వేములవాడ, కథలాపూర్, హుస్నాబాద్, కోహెడ, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి)

అర్హులైన రైతులు: 1,03,100
ప్రకటించిన పరిహారం: రూ.36.92 కోట్లు
ఇప్పటి వరకు విడుదల: రూ.26.21 కోట్లు
రైతుల ఖాతాల్లో జమ: రూ.25.03 కోట్లు
వ్యవసాయ శాఖ ఖాతాలో ఉన్నవి: రూ.1.18 కోట్లు
ప్రభుత్వం విడుదల చేయాల్సినవి: రూ.10.71 కోట్లు
మొత్తంగా రైతులకు దక్కాల్సిన పరిహారం: రూ.11.89 కోట్లు

ఉపాధి డబ్బులకు నిరీక్షణ

(మొదటి పేజీ తరువాయి) ఉన్నాయి. ఉపాధి హామీ నిబంధనల ప్రకారం కూలీలు పని చేసిన 15 రోజుల్లో కూలి డబ్బులు చెల్లించాల్సి ఉంది. ఇది ఎక్కడా అమలు కావడం లేదు. ప్రభుత్వం నిధులను ఎప్పుడు విడుదల చేస్తుందో తెలియని పరిస్థితి ఉపాధి కూలీలను, ఉపాధి హామీ సిబ్బందిని అయోమయానికి గురి చేస్తోంది. జగిత్యాల జిల్లాలో అత్యధికంగా రూ.13.04 కోట్లకుపైగా డబ్బులు కూలీలకు బకాయిలుండగా కరీంనగర్ జిల్లాలో రూ. 7.97 కోట్ల మేర కూలీలకు బకాయిలున్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో రూ.10 కోట్ల మేర బకాయిలున్నాయి. పెద్దపల్లిలో రూ. 9.09 కోట్లు కూలీలకు బకాయిలున్నాయి.

ఉమ్మడి జిల్లాలో 2 లక్షల మంది కూలీలు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీలు దాదాపు 2 లక్షలకు పైగానే ఉన్నారు. ఇందులో రాజన్న సిరిసిల్ల జిల్లాలో 43,510 మంది కూలీలు, కరీంనగర్ జిల్లాలో 65,946 మంది కూలీలు, జగిత్యాల జిల్లాలో 52,985 మంది కూలీలు, పెద్దపల్లి జిల్లాలో 58,433 మంది కూలీలున్నారు. వీరికి వ్యవసాయ పనులు కూడా అంతగా సాగకపోవడంతో కూలీలకు ఉపాధి పనులే శరణ్యం అయ్యాయి. దీంతో చాలా మంది పనులకు వెళ్లినప్పటికి సరైన సమయంలో కూలీ డబ్బులు చేతికందకపోవడంతో సర్వత్రా ఆందోళన నెలకొంది.



కూలి డబ్బుల కోసం ఎదురుచూస్తున్నాం
బొక్కన నర్సయ్య, ఉపాధి కూలీ

చాలా సంవత్సరాల నుంచి ఉపాధి పనులకు వెళ్తున్నాను. కూలి డబ్బులు వస్తేనే ఇంటి అవసరాలు తీరుతాయి. గత మూడు, నాలుగు నెలల నుంచి కూలి డబ్బులు రావడం లేదు. ఒక నెల కాకున్న మరో నెలలో వస్తాయనే ఆశతో పనులకు వెళ్తున్నాం. డబ్బుల గురించి అధికారులను అడిగితే ఖాతాల్లో జమ అవుతాయని చెబుతున్నారు. డబ్బుల కోసం రోజూ ఎదురు చూడటం జరుగుతోంది. అధికారులు వెంటనే కూలి డబ్బులు ఇప్పించడానికి చర్యలు తీసుకోవాలి.

పదిహేను రోజుల్లో చెల్లింపులు పూర్తవుతాయి
రవీందర్, డీఆర్డీవో, రాజన్న సిరిసిల్ల జిల్లా



ఉపాధి హామీ పథకంలో కూలీలకు కూలి డబ్బులు రావడంలో జాప్యం జరిగింది. బకాయిలున్న నిధులను ప్రభుత్వం ఇటీవల విడుదల చేసింది. మరో పది, పదిహేను రోజుల్లో కూలీల ఖాతాల్లోకి డబ్బులు జమ అవుతాయి. కూలీలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

సహాయం కరవు

(మొదటి పేజీ తరువాయి) మాత్రం చాలా తక్కువ. ఒక్కో రైతుకు దక్కేది అందులో మరీ స్వల్పం. సరే ఎంతో కొంత ప్రకటించారు. వెంటనే విడుదల చేస్తారని రైతులు భావించారు. కానీ నేటివరకు అది పూర్తి స్థాయిలో రైతులకు దక్కలేదు. రూ. 36.92 కోట్లలో ఒక దఫా రూ.13.06 కోట్లు, మరోసారి రూ.13.15 కోట్లను విడుదల చేశారు. దీంతో రైతుల ఖాతాల్లోకి రూ.వెయ్యి, రూ.వెయ్యి, అంతకంటే తక్కువే జమయ్యాయి. ఇంకో రూ.10 కోట్లపైచిలుకు నిధులు నేటికీ విడుదల చేయలేదు. 2015 తర్వాత 2016 ఖరీఫ్ పూర్తయింది.. 2017 ఖరీఫ్ ఆఖరు నెలకు చేరుకుంది. ఇంతకాలమైనా ఇచ్చే పరిహారం పూర్తిగా చెల్లించకపోవడంపై రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఒకే సారి పరిహారం విడుదల చేస్తే తాము తెచ్చుకున్న అప్పులకు వడ్డీగానైనా పనికొచ్చేదని... కొద్ది కొద్దిగా విడుదల చేస్తుండడంతో అవి ఎందుకూ ఉపయోగపడకుండా పోయాయని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

అసలు ఇస్తారా...?

వివిధ పథకాలకు రూ.వందల కోట్లు ఖర్చుపెడుతున్న ప్రభుత్వం 19 మండలాల పరిధిలోని 1.03 లక్షల మంది రైతులకు రూ.36 కోట్లను ఒకసారి విడుదల చేయకపోవడమేమిటనే సందేహం రైతుల్లో తలెత్తుతోంది. రెండు దఫాలుగా కొద్ది కొద్దిగా విడుదల చేయడం, ఇటీవల దీనికి సంబంధించి ఎటువంటి సమాచారం లేకపోవడం.. అధికారులు పట్టించుకోకపోవడంతో మూడో విడత పరిహారం నిధుల విడుదలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పరిహారం విడుదల చేసే ఉద్దేశం లేనందునే ప్రజా ప్రతినిధులు, అధికారులు దీని ఊసు ఎత్తడం లేదనే భావన అన్నదాతల్లో వ్యక్తమవుతోంది..

మిగిలిన రూ.కోటి నిధులు

రెండు దఫాలుగా విడుదలైన రూ.26.21 కోట్ల పరిహారాన్ని వ్యవసాయ శాఖ రైతుల ఖాతాల్లో జమ చేసే క్రమంలో పలు ఇబ్బందులు ఎదురయ్యాయి. రైతుల బ్యాంకు ఖాతాలు, ఆధార్ నెంబర్ల అనుసంధానం కాకపోవడం.. పంట నష్టపోయినట్లు గుర్తించిన పలువురు రైతులకు బ్యాంకు ఖాతాలు లేకపోవడంతో ఆ మొత్తంలో రూ.25.03 కోట్లు మాత్రమే రైతుల ఖాతాల్లో జమ చేయగలిగారు. రూ.1.18 కోట్లు వ్యవసాయ శాఖ ఖాతాలోనే మిగిలిపోయాయి. ప్రభుత్వం ప్రకటించిన రూ.36.92 కోట్లలో ఇంకా విడుదల చేయాల్సిన రూ.10.71 కోట్లు, మిగిలిన రూ.1.18 కోట్లు మొత్తంగా రూ.11.89 కోట్లు రైతులకు అందాల్సి ఉంది.

నిధులు రాగానే జమ చేస్తాం: వాసిరెడ్డి శ్రీధర్, జిల్లా వ్యవసాయ శాఖాధికారి

2015 ఖరీఫ్ పంట నష్టపరిహారానికి సంబంధించి ప్రభుత్వం రెండు దఫాలుగా విడుదల చేసిన నిధులు రైతుల ఖాతాల్లో జమ చేశాం. పరిహారానికి అర్హులైన రైతుల పేర్లతో నాడే జాబితా విడుదల చేశారు. అర్హులైనా బ్యాంకు ఖాతాలు లేకపోవడంతో కొందరికి జమ చేయలేకపోయాం. వారు పూర్తి వివరాలు సమర్పిస్తే మా దగ్గర ఉన్న నిధులు అందజేస్తాం. ప్రభుత్వం పరిహారం నిధులు విడుదలు చేస్తే ఆ మొత్తాన్ని అర్హుల ఖాతాల్లో జమ చేస్తాం.



మాట్లాడుతున్న రఘునందన్

సిరిసిల్లలో సెప్టెంబరు 4న భాజపా సభ

సిరిసిల్ల(విద్యానగర్), న్యూస్‌టుడే: సెప్టెంబరు 4న సిరిసిల్లలో జరిగే సభను విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ(బీజేపీ) రాష్ట్ర అధికార ప్రతినిధి రఘునంధన్ కోరారు. స్థానిక శివనగర్‌లోని ఆంకారపు నర్సయ్య కళ్యాణ మంటపంలో బుధవారం పార్టీ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక పాత బస్టాండులో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ రాక సందర్భంగా నిర్వహిస్తున్న సభకు అందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు. టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టడానికి చేస్తున్న ప్రయత్నంలో భాగంగానే ఈ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సెప్టెంబరు 17 తెలంగాణ విమోచనా దినోత్సవాన్ని అధికారికంగా జరపడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అభ్యంతరం వ్యక్తం చేయడం శోచనీయమన్నారు. తెలంగాణా ముఖ్యమంత్రికి, ఆంధ్రా పాలకులకు తేడా లేదని, తెలంగాణ సాధించడం వలన ప్రజలకు లాభం లేదన్నారు. ప్రపంచంలో అగ్రరాజ్యమైన చైనాని యుద్ధానికి ముందడుగేయకుండానే, రాజకీయ నీతితో వెనక్కి పంపిన గొప్ప నాయకుడు నరేంద్రమోదీ అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ప్రతాపరామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆడెపు రవీందర్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు గడ్డం లత, నాయకులు వేణు, రోజా తదితరులు పాల్గొన్నారు.



బెల్లం ఊటను ధ్వంసం చేస్తున్న ఎక్సైజ్ సిబ్బంది

గుడుంబా తయారీ కేంద్రాలపై దాడులు

ఎల్లారెడ్డిపేట: ఎక్సైజ్ కమిషనర్ వెంకటేశ్ నేత, సూపరింటెండెంట్ చంద్రశేఖర్ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట తండాలో ఆబ్కారీ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. మొక్కజొన్న చేను, ఇళ్ల ఆవరణలో రహస్యంగా నిల్వ చేసిన బెల్లం ఊటను ధ్వంసం చేశారు. రవాణాకు సిద్ధంగా ఉన్న 12 లీటర్ల నాటుసారాతోపాటు ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. భూక్య బాజీ, ధరావత్ రవి, భూక్య లక్ష్మిలపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ వలయాధికారి చంద్రశేఖర్ తెలిపారు. ఈ దాడుల్లో జిల్లా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ ఎస్సై కిషన్, ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ స్టేషన్ ఎస్సైలు జమీల్, స్వప్న, సిబ్బంది లత తదితరులు పాల్గొన్నారు.

ఇరవై రోజుల క్రితం అదృశ్యం.. కామారెడ్డిలో ప్రత్యక్షం

ఎల్లారెడ్డిపేట, న్యూస్‌టుడే: ఇరవై రోజుల క్రితం అదృశ్యమైన ఓ మతిస్థిమితం లేని వ్యక్తి కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఉన్నట్లు సమాచారం అందడంతో కుటుంబీకులు ఊపిరిపీల్చుకున్నారు. స్థానికుల కథనం మేరకు...ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన బుచ్చేలు కొన్ని సంవత్సరాల క్రితం మతిస్థిమితాన్ని కోల్పోయాడు. 20 రోజుల క్రితం సమీప బంధువులతో కలిసి కోనరావుపేట మండలం వట్టిమల్లలోని వివాహానికి హాజరై తప్పిపోయాడు. చుట్టుపక్కల గ్రామాల్లో వెతికినా ఆచూకీ తెలియలేదు. కామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఉన్నట్లు సమాచారం అందుకున్న అతని భార్య భాగ్య బుధవారం రాత్రి బుచ్చేలును ఇంటికి తీసుకుచ్చినట్లు గ్రామస్థులు పేర్కొన్నారు.

సిరిసిల్లలో చోరీ

సిరిసిల్లపట్టణం, న్యూస్‌టుడే: సిరిసిల్లలోని బావనారుషినగర్‌లో బుధవారం దొంగతనం జరిగింది. మంగళవారం ఘటప మరువకముందే మరో దొంగతనం జరగడంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది. పట్టణంలోని బావనరుషినగర్‌లో బండారి భారతి ఇంటికి తాళం వేసి ఉండటంతో చోరులు తాళం పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించారు. తులం బంగారం, ఇతర వస్తువులను చోరీ చేశారు. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వలయాధికారి శ్రీనివాసరావు పేర్కొన్నారు.

కిరాణా దుకాణంపై ఎక్సైజ్ దాడులు

గజసింగవరం(గంభీరావుపేట) న్యూస్‌టుడే: గంభీరావుపేట మండలం గజసింగవరం స్టేజీవద్ద ఉన్న కిరాణా దుకాణంపై ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం దాడులు నిర్వహించారు. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి నుంచి తీసుకువచ్చిన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. దుకాణ యాజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్‌శాఖ సీఐ చంద్రశేఖర్ తెలిపారు. దాడుల్లో జిల్లా ఎక్సైజ్‌శాఖ టాస్క్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



దీక్షకు సంఘీభావం తెలుపుతున్న రఘునందన్‌రావు, నాయకులు

గుత్తేదారులకు దోచిపెడుతున్న ప్రభుత్వం

ఎల్లారెడ్డిపేట: ప్రాజెక్టుల నిర్మాణం పేరిట ప్రభుత్వం ఖజానాను గుత్తేదారులకు దోచిపెడుతోందని భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి రఘునందన్‌రావు ఆరోపించారు. 'మా భూములు మాకే చెందాలని' పేర్కొంటూ ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం సమీపంలో గొల్లపల్లికి చెందిన ఎస్సీలు చేపట్టిన రిలే నిరాహార దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. రఘునందన్‌రావు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమాన్ని సర్కారు విస్మరిస్తోందని అన్నారు. 1962లో ఇచ్చిన భూములను రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం కోసం తిరిగి స్వాధీనం చేసుకోవడం శోచనీయమని అన్నారు. కార్యక్రమంలో నాయకులు బుగ్గారెడ్డి, దేవేందర్‌రెడ్డి, సాయిలు, సత్యంరెడ్డి, శ్రీనివాస్, బాపురెడ్డి, దివ్య, శ్రీధర్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనానికి ఘనంగా ఏర్పాట్లు

సిరిసిల్ల(సాంస్కృతికం), న్యూస్‌టుడే: సంప్రదాయబద్ధంగా వినాయకుడి విగ్రహాల నిమజ్జనాన్ని నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు చేపూరి శ్రీనివాస్ తెలిపారు. స్థానిక తక్షశీల పాఠశాలలో సమితి కార్యవర్గ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటా నిర్వహించినట్లే ఈసారి కూడా సమితి పట్టణంలోని వినాయక ప్రతిమలను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. రోడ్ల విస్తరణ కార్యక్రమం కారణంగా గాంధీచౌక్‌లో సమితి వేదిక నిర్మాణానికి అనువైన ప్రదేశాన్ని పరిశీలించినట్లు వెల్లడించారు. శాంతి భద్రతలకు విఘాతం కల్పించకుండా కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించే విద్యార్థులు రేడియంట్ పాఠశాలలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు సత్యం, నాగుల సంతోష్, రాపెల్లి లక్ష్మినారాయణ, సాంస్కృతిక కార్యదర్శి రాజభాను తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్లలో నిరంతరం 'జనహిత'

(మొదటి పేజీ తరువాయి) మంత్రి కేటీఆర్ ప్రారంభిస్తారని తెలిపారు. ప్రజలు తమ సమస్యను ఎస్ఎంఎస్, వాట్సాప్, ఈ-మెయిల్ ద్వారా తెలియజేయవచ్చని, జనహిత ద్వారా నమోదైన సమస్యలను నిర్ణీత కాలంలో అధికారులు పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. లేకుంటే శాఖాపరమైన చర్యలు తప్పవని వివరించారు. సమావేశంలో జేసీ యాస్మిన్‌బాషా, డీఆర్వో శ్యాంప్రసాద్‌లాల్, ఐటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి యోగాపోటీలకు ఎంపిక



పోటీలకు ఎంపికైన విద్యార్థులు

లింగన్నపేట(గంభీరావుపేట) న్యూస్‌టుడే: మండలంలోని లింగన్నపేట ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న కరుణాకర్, స్వామిలు సెప్టెంబర్ 1 నుంచి 3 వరకు మహారాష్ట్రలోని నాసిక్‌లో జరిగే జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపికైనట్లు మండల విద్యాధికారి బంతీలాల్, యోగాశిక్షకుడు దేవయ్య తెలిపారు. ఈనెల 6న రాష్ట్ర స్థాయిలో జరిగిన పోటీల్లో ప్రతిభ కనబరిచారని దీంతో జాతీయస్థాయి పోటీలకు అవకాశం వచ్చిందని పేర్కొన్నారు. విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

తెరపై ఈనాడు



వేములవాడ

రాజరాజేశ్వర- జయ జానకి నాయక
శివరామకృష్ణ- నేనే రాజు నేనే మంత్రి

సిరిసిల్ల

విమల - ఆనందోబ్రహ్మ
నటరాజ్- జయ జానకీ నాయక
లక్ష్మీ- అర్జున్‌రెడ్డి



భావి విజేతలు... బంగారు కొండలు



బంగారు పతకాలు సాధించిన విద్యార్థుల బృందం

ప్రతిభతో పసిడి పతకం పొందిన ఎస్సారార్ విద్యార్థులు

కరీంనగర్ (గణేశ్‌నగర్), న్యూస్‌టుడే

అందరిలో ఒకరిగా కళాశాలలో చేరారు. నలుగురిలో ఒకరిగా ఉండొద్దనుకున్నారు. ప్రత్యేక గుర్తింపునకై ఒక ప్రణాళిక. అందుకే డిగ్రీ అంటే సరదా అనే భావనకు దూరంగా ఉన్నారు. జీవితంలో ఉన్నత స్థానం.. అభిరుచికి తగిన ఉద్యోగం లక్ష్యంగా ముందుకు నడిపింది. ప్రతి పరీక్షలో ప్రతిభ చాటారు. ఉత్తమ ప్రతిభ కనబరిస్తే బంగారు పతకం అందిస్తామనే కళాశాల ప్రకటన ఉత్సాహాన్నిచ్చింది. అధ్యాపకుల మార్గదర్శనం..కన్న వారి ప్రోత్సాహం ముందంజలో నిలిపేందుకు తోడ్పడింది. వార్షిక పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించడంతో 65 మంది విద్యార్థులకు శ్రీరాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ డిగ్రీ కళాశాల బంగారు పతకం అందజేసింది. మంగళవారం కళాశాలలో నిర్వహించిన పసిడి పతకాల ప్రదానోత్సవంలో విజయానికి తొలి మెట్టు ఎక్కి పతకం అందుకున్నారు. పతకం సాధించాలనే ఆశయాన్ని నిజం చేసుకున్నారు. ఇదే స్ఫూర్తితో జీవిత లక్ష్యం దిశగా కృషి చేస్తామనే ఆత్మవిశ్వాసం చాటారు. ప్రభుత్వ కళాశాలల్లో చదివి ఉత్తమ మార్కులు సొంతం చేసుకొని ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిన విద్యార్థుల అభిప్రాయ మాలిక.

అయిదు పతకాలతో ఆనందం: జి.సాయి కుమార్



మాది కోనరావుపేట వట్టిమల్ల. నాన్న అంజయ్య గీత కార్మికుడు, అమ్మ పుష్పలత వ్యవసాయ కూలీ. బాగా చదివి ఉన్నత స్థాయిలో నిలవాలనేది నా ఆశయం. బీఎస్సీ కంప్యూటర్ సైన్స్‌లో టాపర్‌గా నిలవడం గర్వంగా ఉంది. అలాగే పలు సబ్జెక్టుల్లో అత్యధిక మార్కులు సాధించడంతో అయిదు స్వర్ణ పతకాలు వరించాయి. విశ్వవిద్యాలయంలో ఆచార్య వృత్తి స్వీకరించాలని ఉంది. ఎందుకంటే మా మామయ్య అంజయ్య ఉపాధ్యాయుడు ఆయన ప్రభావం నాపై ఉంది. డిగ్రీలో సాధించిన మార్కులు, కళాశాలలో బంగారు పతకాలు సాధించడంతో జీవితాశయం నెరవేరడం ఖాయమనే ధీమా ఏర్పడింది.

ఐఏఎస్ నా లక్ష్యం: పి.అజయ్ కుమార్



మాది సైదాపూర్ మండలం వెన్నెంపల్లి. అమ్మ రమ గృహిణి, నాన్న రాజు సూపర్‌వైజర్. డిగ్రీ ద్వితీయ సంవత్సరంలో సాధించిన మార్కులకు బంగారు పతకం లభించింది. బీఏలో 95 శాతం మార్కులు లభించాయి. నాకు చిన్న నాటి నుంచి ఐఏఎస్ అవ్వాలనే ఆశయం ఉంది. అందుకే బీఏ కోర్సు ఎంపిక చేసుకున్నాం.. ఏది చదవాలి, ఏం చేయాలనే విషయంలో నాకే పూర్తి స్వేచ్ఛనిచ్చారు. ద్వితీయ సంవత్సరంలో మాదిరిగానే తృతీయ సంవత్సరంలో అత్యుత్తమ మార్కులు సాధించి మరిన్ని బంగారు పతకాలను అందుకోవాలనే స్ఫూర్తి నిండింది. ప్రతి విద్యార్థికి ఒక లక్ష్యం ఉండాలి.

ప్రోత్సాహానికి తగిన ఫలితం: ఎన్.మనీషా



కరీంనగర్ మండలం సీతారాంపూర్. అమ్మ విజయ గృహిణి, నాన్న వీరయ్య పోలీసు.. అమ్మ, అక్కయ్య (సాఫ్ట్‌వేర్ ఇంజనీర్) నన్నెంతో ప్రోత్సహించారు. చదువుపై శ్రద్ధ భవిష్యత్‌పై ఆశ వారిద్దరితోనే ఏర్పడింది. అందుకే బాగా చదివా.. బీఎస్సీ బయో టెక్నాలజీలో 80 శాతం మార్కులు సాధించా. నాకు బైపీసీ అంటే ఇష్టం. నా ఇష్టాన్ని గౌరవించి చదివించారు. ఇక నా లక్ష్యం..మంచి ఉద్యోగం సాధించడమే. ప్రభుత్వ ఉద్యోగం చేయాలనే ఆలోచన ఉంది. ఎందుకంటే అనేక మందికి సేవ చేసే అవకాశం ఉంటుంది. డిగ్రీ పట్టా సాధించడం ప్రధానం కాదు పాఠ్యాంశాలపై సంపూర్ణ అవగాహన పొందాలి.

గ్రూపు I ఉద్యోగం లక్ష్యంగా: శ్రీరాముల సాయి గణేశ్



సుల్తానాబాద్ మండలం సుద్దాల మాది. నాన్న పోషాలు క్షౌర వృత్తి, అమ్మ వ్యవసాయ కూలీ. నేను బాగా చదివి ఉన్నత స్థాయిలో ఉండాలనేది వారి కల. అందుకే ఇంటర్ నుంచి చదువుపై అధిక శ్రద్ధ కనబరిచి సమయం వృధా చేయకుండా ప్రణాళికతో ముందుకెళ్తున్నా. బీకాంలో మూడు బంగారు పతకాలు రావడం ఆనందంగా ఉంది. గ్రూపు టాపర్‌తో పాటు రెండు సబ్జెక్టుల్లో అత్యధిక మార్కుల సాధనకు స్వర్ణ పతకాలిచ్చారు. ఇప్పుడు ఎస్సారార్‌లోనే ఎం.కాం ప్రవేశం తీసుకున్నాం.. ఇకపై నా దృష్టి గ్రూప్స్ రాయడమే.. పీజీ చేస్తూనే పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతా..

ఐఏఎస్ కన్న వారి కల : షహనా ఫర్వీన్



మాది కరీంనగర్. అమ్మ నాజియా సుల్తానా గృహిణి, నాన్న ఎం.డి హమీదుద్దీన్ విశ్రాంత ఉద్యోగి. కూతురు అయినప్పటికీ చదువు విషయంలో కావాల్సినంత ప్రోత్సాహం అందించారు. డిగ్రీ హైదరాబాద్‌లో పూర్తి చేసుకొని ఎస్సారార్‌లో ఎమ్మెస్సీ మైక్రోబయాలజీలో చేరాను. మంచి బోధనతో పాటు ప్రయోగాత్మక పరిజ్ఞానం అందివ్వడం వలన మంచి మార్కులు వచ్చాయి. 82శాతం మార్కులు రావడంతో ఈ విభాగంలో నాకు బంగారు పతకం ప్రదానం చేశారు. చాలా సంతోషంగా ఉంది. నేను ఐఏఎస్ అవ్వాలనేది అమ్మనాన్న కోరిక. అది నెరవేర్చడమే నా ముందున్న లక్ష్యం. అందుకే సమయం వృధా చేయకుండా పోటీ పరీక్షల కోసం సన్నద్ధం అవుతున్నా. ఇకపై జరగబోయే పోటీ పరీక్షలన్నీ రాస్తూ సివిల్స్‌లో విజయం సాధించాలనేది నా ఆలోచన. చదువు అంటే ఆట పాట కాదు. శ్రద్ధ పెట్టి చదివితేనే మంచి మార్కులు వస్తాయి. అంటే పాఠ్యప్రణాళికపై అవగాహన, పట్టు లభిస్తుంది.

సమాజానికి పరిశోధన ఫలితం: ఎం.పూజ



మెట్‌పల్లి మండలం వెల్లుల్ల. నాన్నా జలపతి విదేశాల్లో ఉద్యోగం, అమ్మ చంద్ర గృహిణి. నాకు చదువంటే ఎంతో ఇష్టం. అది గుర్తించిన అమ్మ బాగా చదవాలని ప్రోత్సహించింది. ఎస్సారార్‌లో బీఎస్సీ ఇండస్ట్రియల్ మైక్రోబయాలజీ 85శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి గ్రూపు టాపర్‌గా నిలిచా. ఇది నాకెంతో గర్వంగా ఉంది. అన్నింటికి మించి ఆత్మస్థైర్యం నింపింది. ఇక్కడ అధ్యాపక బృందం, ప్రయోగశాలలు, క్షేత్ర పర్యటనలు, ప్రాజెక్టులు విషయ పరిజ్ఞానం సాధించేందుకు తోడ్పడ్డాయి. అంతే కాదు పరిశోధన రంగంపై దృష్టి మళ్లించాయి. పీహెచ్‌డీ చేసి సమాజంలోని సమస్యలకు పరిష్కారం చూపాలనేది నా కోరిక. తప్పకుండా అనుకున్నది సాధిస్తామనే నమ్మకం ఏర్పడింది. ఇప్పుడు ఎమ్మెస్సీ తెలంగాణ విశ్వవిద్యాలయంలో ప్రవేశం లభించింది. ఎమ్మెస్సీ ఆ తర్వాత డాక్టరేట్ ఇదే లక్ష్యంగా నా విద్యాభ్యాసం సాగుతోంది. విద్యార్థుల అభిరుచికి తగిన కోర్సు ఎంపిక చేసుకునే అవకాశం కల్పిస్తే తప్పకుండా మంచి ఫలితం ఉంటుంది.

చిన్న నాటి నుంచి పీహెచ్‌డీ లక్ష్యం: ఎల్. అశ్విత



మాది మెట్‌పల్లి మండలం వెల్లుల్ల. నాన్న రాజేందర్ విదేశాల్లో ఉద్యోగం, అమ్మ లక్ష్మీ గృహిణి. ఎస్సారార్‌లో బీఎస్సీ పారిశ్రామిక సూక్ష్మ జీవశాస్త్రంలో 80శాతం మార్కులు రావడంతో స్వర్ణ పతకం సాధించాను. ఇది నా వరకు ఒక విజయం. ఎందుకంటే నాకు చిన్న నాటి నుంచి పీహెచ్‌డీ చేయాలనే ఉండేది. అయితే అక్కడి వరకు వెళ్తామా..అని అప్పుడప్పుడు అనుకునేదాన్ని. ఇప్పుడు ఇతర విద్యార్థుల కంటే మంచి మార్కులు, బహుమతి పొందడంతో నాలో ఆత్మస్థైర్యం మరింత పెరిగింది. ఇటీవలే తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఎమ్మెస్సీ ప్రవేశం తీసుకున్నాను. పీజీ చేస్తూనే పీహెచ్‌డీలో ప్రవేశం సాధించేందుకు కావాల్సిన ప్రతిభను మెరుగు పరుచుకోవాలనే ప్రణాళిక ఉంది. తప్పకుండా అనుకున్నది సాధించి కన్న వారి పేరు నిలబెట్టాలనే దృఢ సంకల్పంతో ముందుకెళ్తున్నా.

2న బోవేరా కవితా పురస్కార ప్రదానం

తెలంగాణచౌక్, న్యూస్‌టుడే : స్వాతంత్ర్య సమర యోధులు బోయినిపల్లి వేంకటరామారావు 97వ జయంతితో పాటు సారస్వత జ్యోతి మిత్రమండలి స్థాపనా దినోత్సవాన్ని వచ్చే నెల 2న ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని బోవేరా సంస్థల అధ్యక్షుడు బోయినిపల్లి హనుమంతరావు అన్నారు. బుధవారం కరీంనగర్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. బోవేరా 2014లో మరణించాడని, 2015 నుంచి ఆయన జయంతి సందర్భంగా బోవేరా స్మారక ఉపన్యాసం, బోవేరా కవితా పురస్కారం ప్రదారం చేస్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాది కవి, సినీగేయ రచయిత సుద్దాల అశోక్‌తేజకు ఇవ్వనున్నట్లు తెలిపారు. 1954లో ఆయన స్థాపించిన సారస్వత జ్యోతి మాసపత్రికను వచ్చే నెల నుంచి ప్రజాసారస్వత జ్యోతి మాసపత్రికగా ప్రజల్లోకి తీసుకువస్తున్నట్లు ప్రకటించారు. పత్రిక రెండు తెలుగు రాష్ట్రాలలో అందుబాటులో ఉంటుందని, ఇందులో కరీంనగర్ జిల్లాకు చెందిన కవులు, కళాకారులు, రచయితలకు ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తామన్నారు. సెప్టెంబరు 2న నగరంలోని బోవేరా భవన్‌లో మధ్యాహ్నం 2 గంటలకు జరిగే జయంతి కార్యక్రమానికి, సభాధ్యక్షుడిగా తెలంగాణ రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షుడు దేవులపల్లి ప్రభాకర్‌రావు వ్యవహరిస్తారని, ప్రముఖ పాత్రికేయులు కె.శ్రీనివాస్ బోవేరా స్మారకోపన్యాసం చేస్తారని చెప్పారు. ముఖ్య అతిథులుగా స్పీకర్ మధుసూదనాచారి, రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ బి.ఎస్.రాములు, ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్, జడ్పీ ఛైర్‌పర్సన్ తుల ఉమ, పద్మశ్రీ పురస్కార గ్రహీత ఎక్కా యాదగిరిరావు, ప్రజా వాగ్గేయకారులు గోరటి వెంకన్న హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

ఎస్సారెస్పీకి కొనసాగుతున్న వరద...

కాకతీయ కాలువకు 3 వేల క్యూసెక్కుల నీరు

జగిత్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే: మహారాష్ట్రలో కురుస్తున్న వర్షంతో గోదావరి ద్వారా శ్రీరామ్‌సాగర్ జలాశయంలోని వరదనీటి రాక కొనసాగుతోంది. బుధవారం సాయంత్రం 5 గంటల వరకు 29,435 క్యూసెక్కుల చొప్పున ఇన్‌ఫ్లో వస్తుండగా ప్రాజెక్టులో నీటినిల్వ 33.763 టీఎంసీలకు చేరింది. జలాశయం గరిష్ఠ నీటిమట్టం 1091 అడుగులుకాగా ప్రస్తుతం 1072.30 అడుగుల నీటిమట్టానికి చేరింది. గణపతుల నిమజ్జనం నిమిత్తం కాకతీయ కాలువకు నీటివిడుదలను వెయ్యి క్యూసెక్కుల నుంచి 3 వేల క్యూసెక్కులకు పెంచారు.

సిరిసిల్ల

వచ్చే నెల 27 నుంచి వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవాలు

సిరిసిల్ల(సాంస్కృతికం), న్యూస్‌టుడే: స్థానిక వేంటేశ్వరస్వామి దేవాలయంలో ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా వార్షికోత్సవం ఘనంగా జరుపుతామని, అందరూ హాజరు కావాలని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబరు 27 నుంచి అక్టోబరు 7 వరకు వార్షికోత్సవాలు జరుగుతాయని పేర్కొన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కుల అందజేత

తంగళ్లపల్లి, న్యూస్‌టుడే: తంగళ్లపల్లి మండలం రామన్నపల్లె గ్రామానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు స్థానిక సర్పంచి సిలివేరి రాజేశ్వరి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బుధవారం అందజేశారు. గ్రామానికి చెందిన మేడుదుల ఎల్లవ్వకు రూ. 51 వేలు, ఆత్మకూరి లచ్చవ్వకు రూ. 75 వేల చెక్కులను అందజేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు సిలివేరి రాజు, పూర్మాణి లచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



నామాపూర్‌లో మంగళహారతులతో మహిళలు



ఎల్లారెడ్డిపేట: ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎస్సై శ్రీనివాస్



ముస్తాబాద్ అంజనాయూత్ ఆధ్వర్యంలో పూజలు

అన్నదానాలు, ప్రత్యేక పూజలు

సిరిసిల్ల(సాంస్కృతికం), న్యూస్‌టుడే: సిరిసిల్ల పట్టణంలో ఆయా ప్రాంతాల్లో వినాయకుని పూజలు బుధవారం ఘనంగా జరిగాయి. స్థానిక సుభాష్‌నగర్‌లో వినాయక యువ మిత్ర ఆధ్వర్యంలో వినాయకుని పూజ, నెహ్రూనగర్‌లో యువ బృందం ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించారు. పట్టణంలో వినాయకుని మండపాలను విద్యుత్తుదీపాలతో ఆకర్షణీయంగా రూపుదిద్దారు. స్థానిక నెహ్రూనగర్‌లో కళాకారుల సంఘం పట్టణ అధ్యక్షులు వడ్డెపల్లి సత్యం బృందం వినాయకుని మండపాన్ని ఆకట్టుకునేలా ఏర్పాటు చేశారు.



సుభాష్‌నగర్‌లో వినాయకుని పూజలు చేస్తున్న భక్తులు

గంభీరావుపేట : మండలంలోని సముద్రలింగాపూర్‌లో ఉన్న వినాయక మండపం వద్ద బుధవారం కుంకుమపూజలను నిర్వహించారు. ఎంపీపీ గంగ సాయవ్వ, సర్పంచి కుంకుమపూజలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. రాజుపేట గ్రామంలో యంగ్ సేన యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించి అన్నదానం చేశారు.

ఎల్లారెడ్డిపేట : వినాయకుడి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలాల్లోని వివిధ గ్రామాల్లో బుధవారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. గొల్లపల్లిలో వాసవి ఫ్రెండ్స్ యువజన సంఘం ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాస్ పాల్గొన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సర్పంచి నేవూరి మమత అన్నదానంలో పాలుపంచుకున్నారు.

ముస్తాబాద్ : వినాయక నవరాత్రుల్లో భాగంగా ముస్తాబాద్ మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణనాథుల విగ్రహాల వద్ద నిత్యం ఘనమైన పూజలు జరుగుతున్నాయి. ముస్తాబాద్ మండల కేంద్రంలోని అంజనయూత్, ఆవునూర్ గాంధీనగర్ ఫ్రెండ్స్‌యూత్, గూడెం పవర్‌రెంజర్స్ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేశారు. అవునూర్ అంబేడ్కర్, నామాపూర్ బాలజీయూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకులకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆయా యూత్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



వడ్డెపల్లి సత్యం బృందం తయారుచేసిన వినాయకుని మండపం

తంగళ్లపల్లి : తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ప్లే బాయ్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని కే.కే విద్యార్థి యువసేన మండల నాయకులు ప్రదీప్ బుధవారం ప్రారంభించారు. గ్రామంలోని యువజన సంఘాల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని గణేశుడిని దర్శించుకున్నారు. యువజన సంఘం నాయకులు మహేష్, సాయి, రాకేష్, అజయ్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిద్దిరాములు

కనీస వేతన జీవో అమలు చేయాలి

గంభీరావుపేట, న్యూస్‌టుడే: రానున్న కాలంలో బీడీ కార్మికులకు కనీస వేతన జీవోను అమలు చేయాలని తెలంగాణ-బీడీవర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సిద్దిరాములు తెలిపారు. గంభీరావుపేట మండల కేంద్రంలో బుధవారం కార్మికసంఘం ప్రథమ మహాసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీడీలు చుడుతున్న కార్మికులందరికీ జీవనభృతి అందించాలని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. వి. రమ, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మూషం రమేష్, అంజనేయులు, కావేటి సత్యం, మాడ్గుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలపై సర్వే

తంగళ్లపల్లి : మధ్యమానేరులో ముంపునకు గురవుతున్న తంగళ్లపల్లి మండలం చీర్లవంచ గ్రామంలో నాన్ నోటిఫైడ్ ఇళ్లను బుధవారం ఆర్డీవో పాండురంగ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నోటిఫైడ్ కాని 186 ఇళ్లను పదిమంది తహసీల్దార్లతో కలిసి ఇంటింటి సర్వే చేశారు. ఇళ్ల నిర్మాణం ఎప్పటివి, వాటిని ఏ సంవత్సరంలో కట్టారు, ఇప్పటి వరకు గెజిట్ లిస్టులో ఎందుకు రాలేదు అన్న విషయాలను నిర్వాసితులను అడిగి తెలుసుకున్నారు. వీరివెంట తహసీల్దార్‌లు అంజన్న, రమేష్, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

సిరిసిల్ల(విద్యా విభాగం), న్యూస్‌టుడే: విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ స్టూడెంట్స్ యూనియన్(టీఎస్‌యూ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జింక రాజు కోరారు. స్థానిక టీఎస్‌యూ కార్యాలయంలో తెలంగాణ ఇంటి పార్టీ వ్యవస్థాపకులు చెరుకు సుధాకర్ జన్మదిన వేడుకలు బుధవారం జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుధాకర్ తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో పోరాటాలు చేసి 14 నెలలు జైలు శిక్షను అనుభవించి తెలంగాణ సాధన కోసం ఎంతో కృషి చేశారన్నారు. ప్రైవేటు కళాశాలల్లో ఫీజులను తగ్గించాలని లేనిపక్షంలో టీఎస్‌యూ ఆధ్వర్యంలో ఆందోళన తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి దావీదు, గుడిసె ప్రభాకర్, గుండె శ్యాం, అశోక్, సాయి, ప్రశాంత్ పాల్గొన్నారు.

చీరల నిల్వకోసం గోదాం పరిశీలన

తంగళ్లపల్లి : రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మహిళలకు బతుకమ్మ పండగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అందించే బతుకమ్మ చీరలను నిల్వ ఉంచేందుకు డీఆర్‌డీవో రవీందర్, ఏపీడీ మదన్‌మోహన్‌లు బుధవారం తంగళ్లపల్లి మండలంలోని టెక్స్‌టైల్ పార్కులోని గోదాంను పరిశీలించారు. వచ్చే నెల 19 నుంచి పంపిణీ చేసే 2.30 లక్షల చీరలను ఈ గోదాంలో నిల్వ ఉంచి ఇక్కడి నుంచి జిల్లాలోని అన్ని మండలాలకు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. వీరివెంట డీపీఎం సుధారాణి, ఏపీవో పవన్‌కుమార్ తదితరులు ఉన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

గంభీరావుపేట, న్యూస్‌టుడే: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని జడ్పీటీసీ సభ్యురాలు మల్లుగారి పద్మ తెలిపారు. గంభీరావుపేట మండల కేంద్రంలో బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలను ప్రారంభించారు. విద్యార్థులతో కరచాలనం చేశారు. ఈ సందర్భంగా మల్లుగారి పద్మ మాట్లాడుతూ విద్యార్థులకు చదువు ఒక్కటే ప్రాధాన్యం కాదని క్రీడలు సైతం ఎంతో అవసరమని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కమ్మరి గంగసాయవ్వ, మండల విద్యాధికారి బంతీలాల్, సర్పంచి భూలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు హమీదొద్దీన్, కమలాకర్‌రెడ్డి, ఎస్ఎంసీ ఛైర్మన్ కాశీరాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

...న జరిగే ధర్నాను విజయవంతం చేయండి

సిరిసిల్ల(విద్యా విభాగం), న్యూస్‌టుడే: కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం(సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ " ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ", టీసీపీఎస్‌ఈఏ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగే ధర్నాను విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు భూపాల్‌రెడ్డి కోరారు. బుధవారం జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక కలెక్టర్ కార్యాలయం ఎదుట తలపెట్టిన 'పెన్షన్ విద్రోహ దినం, చీకటి దినం' నిరసన ధర్నా కార్యక్రమానికి ఉపాధ్యాయులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీఎస్‌యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పాకాల శంకర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి జక్కని నవీన్, ఉపాధ్యాయులు మొగిలి లక్ష్మణ్, సదానందం, రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

దారి మూసివేస్తున్నారంటూ స్థానికుల నిరసన

చీకోడ (ముస్తాబాద్), న్యూస్‌టుడే: పురాతన దేవాలయమైన రేకులకుంట మల్లన్న ఆలయానికి వెళ్లే రోడ్డు మూసివేతకు సోలార్‌ప్లాంట్ నిర్వాహకులు ప్రయత్నిస్తున్నారని ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామస్థులు అగ్రహం వ్యక్తం చేస్తూ బుధవారం నిరసన తెలిపారు. సైట్ ఇంజనీర్ లెనిన్‌తో వాగ్వాదానికి దిగారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచి గూడ దుర్గారెడ్డి, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు కరెడ్ల మల్లారెడ్డిలు మాట్లాడుతూ ముస్తాబాద్ మండలం చీకోడ్, దుబ్బాక మండలం రాజక్కపెట ఇరుజిలాల్ల సరిహద్దులో ఉన్న పురాతన దేవాలయానికి దాదాపు పదిజిల్లాల భక్తులు నిత్యం వస్తారని, వారు చీకోడ్ మీదుగా ఈ ఆలయానికి వెళుతుంటారని పేర్కొన్నారు. ఇలాంటి రోడ్డును మూసే ప్రయత్నాలు చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. నాలాపన్ను చెల్లించకుండా, పర్యావరణ అనుమతులులేకుండా ప్లాంట్ ఏర్పాటు చేయడం విడ్డూరమన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు గున్నాల రమేశ్‌గౌడ్, ఎల్లం, ఎంపీటీసీ సభ్యుడు అంజనేయులు, పల్లె కనకయ్య, ముత్తయ్య, సరిహద్దు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న స్థానికులు



అవార్డు అందుకుంటున్న విజేందర్‌రెడ్డి

నేరెళ్ల సహకార సంఘానికి అవార్డు

తంగళ్లపల్లి, న్యూస్‌టుడే : తంగళ్లపల్లి మండలం నేరెళ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి రైతులకు అందించే సేవలను, రికార్డుల నిర్వహణను గుర్తించిన రాష్ట్ర సహకార సంఘాల అధ్యక్షులు కొండూరి రవీందర్‌రావు ప్రోత్సాహక అవార్డు రూ. 50 వేలను ప్రకటించారు. ఈ అవార్డును నేరెళ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో టెస్కాబ్ ఛైర్మన్ కొండూరి రవీందర్‌రావు సంఘం అధ్యక్షులు పబ్బతి విజేందర్‌రెడ్డికి బుధవారం అందజేశారు. బ్యాంకు మేనేజర్ సునీల్, డీఈ ప్రవీన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌యార్డులో సౌకర్యాల కల్పనకు కృషి

ఎల్లారెడ్డిపేట, న్యూస్‌టుడే: మార్కెట్‌యార్డులో కనీస సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామని వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు అందె సుభాష్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్‌లో కమిటీ సర్వసభ్య సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. అధ్యక్షుడు అందె సుభాష్ మాట్లాడుతూ మార్కెట్‌యార్డులో పనులపై ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపిస్తామని అన్నారు. నిధులు మంజూరు కాగానే అన్ని హంగులతో తీర్చిదిదద్దడం ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక శ్రద్ధ చూపుతామని అన్నారు. యార్డులో విద్యుత్తు తీగలను మార్చే ప్రక్రియను సెస్ అధికారులు, డైరెక్టర్ మల్లారెడ్డికి విన్నవిస్తామని అన్నారు. పాలకవర్గం విజ్ఞానయాత్రలో సభ్యులు అన్ని అంశాలపై అవగాహన పెంచుకొని రైతులకు మేలు జరిగేలా చొరవ తీసుకోవాలని సుభాష్ కోరారు. సమావేశంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ప్రభాకర్, డైరెక్టర్లు దేవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, దాదె నర్సయ్య పాల్గొన్నారు.



బొప్పాపూర్‌లో సమావేశమైన మార్కెట్ కమిటీ పాలకవర్గం

సిరిసిల్ల



ఎస్‌ఎఫ్‌ఐ మండల నూతన కమిటీ ఎన్నిక


ముస్తాబాద్, న్యూస్‌టుడే: ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థి విభాగం మండల నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. ముస్తాబాద్ మండల అధ్యక్షునిగా కడమంచి ప్రణీత్ ఉపాధ్యక్షులుగా అజయ్, మండల కార్యదర్శిగా కొనేటి తరుణ్, అనిల్, సహాయకార్యదర్శులుగా వంశీకృష్ణ, భానుప్రకాశ్, స్వామిలను ఎన్నుకున్నారు. వీరి ఎన్నికపట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి

అధికారుల పనితీరుపై మండల సభలో ఆగ్రహం

ఎల్లారెడ్డిపేట, న్యూస్‌టుడే: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే పల్లెలు త్వరితగతిన అభివృద్ధి చెందుతాయని జడ్పీటీసీ సభ్యుడు తోట ఆగయ్య అన్నారు. ఎంపీపీ ఎలుసాని సుజాత అధ్యక్షతన ఎల్లారెడ్డిపేట మండల సర్వసభ్య సమావేశం బుధవారం జరిగింది. జడ్పీటీసీ సభ్యుడు తోట ఆగయ్య మాట్లాడుతూ ఇప్పటి వరకు గ్రామాల్లో ప్రారంభించిన వివిధ పనులు వేగవంతమయ్యేలా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులు సద్వినియోగమయ్యేలా చూడాలని అన్నారు. ముఖ్యంగా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లి సర్కారుపై నమ్మకం పెరిగేలా వ్యవహరించాలని అన్నారు. సకాలంలో పనులు పూర్తయ్యేలా శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్ పథకం సత్ఫలితాలనిస్తుందని, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది గర్భిణులకు అవగాహన కల్పించి ఎక్కువ సర్కారు దవాఖానాల్లో ప్రసవాలు జరిగేలా చూడాలని తోట ఆగయ్య కోరారు. మండల సభకు గైర్హాజరైన డీఈ, ఈఈ స్థాయి అధికారులపై చర్యలకు సభ్యులు తీర్మాణించారు. అక్కపల్లి, అల్మాస్‌పూర్ గ్రామాల్లో తాగునీటి ట్యాంకుల నిర్మాణాలకు భూమిపూజ చేసినా ఇంకా పనులు ప్రారంభం కాలేదని సర్పంచులు దేవేందర్‌యాదవ్, పుణ్యానాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. గుత్తేదారులతో ఒప్పందం కుదరలేదని అధికారులు తెలపడంతో ప్రజాప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు. ఒప్పందం కుదరని పక్షంలో భూమిపూజ ఎలా చేస్తారని ప్రశ్నించారు. మిషన్ భగీరథ పనులు మందకొడిగా సాగుతున్నాయని సభ్యులు సభ దృష్టికి తీసుకెళ్లారు. మిషన్ భగీరథ అధికారులు, గుత్తేదారుల అలసత్వం వల్లే ఈ దుస్థితి తలెత్తిందని అన్నారు. మిషన్ కాకతీయ పథకం పనులను సరిగా చేయడం లేదని తెలిపారు. ఈ రెండు పథకాల పనులను దక్కించుకున్న గుత్తేదారులకు నోటీసులు జారీ చేసి, టెండర్లు రద్దు చేయాలని సభ తీర్మాణించింది. స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల అంగన్‌వాడీ కేంద్రాలకు నాసిరకం గుడ్లు సరఫరా అవుతున్నాయని, గుడ్ల పరిమాణం తక్కువగా ఉంటోందని అన్నారు. సంబంధిత ఏజెన్సీని రద్దుచేసి నాణ్యమైన గుడ్లను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. పంచాయతీరాజ్ పనులు నత్తనడకన నడుస్తున్నాయని, ఎల్లారెడ్డిపేట రెండవ బైపాస్ రహదారి ఇంకా ప్రారంభం కాకపోవడం అందుకు నిదర్శనంగా నిలుస్తుందని ఎంపీటీసీ సభ్యుడు ఒగ్గు బాలరాజు యాదవ్ అన్నారు. అభివృద్ధి పనులను నిర్లక్ష్యం చేస్తున్న అధికారులను ప్రభుత్వానికి సరెండర్ చేయాలంటూ బాలరాజు యాదవ్ ప్లకార్డు ప్రదర్శించారు. గొర్రెల యూనిట్‌ల కోసం గొల్ల, కుర్మలు పడిగాపులు కాస్తున్నారని, లబ్ధిదారులను ఎంపిక చేసిన గొర్రెలను పశువైద్యాధికారులు పరిశీలించి త్వరగా అందజేయాలని అన్నారు. అనంతరం 26 మందికి కల్యాణలక్ష్మి, ఒకరికి షాదీముబారక్ చెక్కులు అందజేశారు. సమావేశంలో ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి తహసీల్దార్లు మధుసూదన్‌రెడ్డి, రవీంద్రచారి, ఎంపీడీవో చిరంజీవి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సుమలత, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సుజాత



బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా నా క్లైంట్లు (1) పొరండ్ల అంజయ్య తండ్రి రామయ్య, (2) జక్కని బలరాం తండ్రి బుచ్చిరామయ్య, (3) వంగరి రామకృష్ణ తండ్రి సత్యనారాయణ, (4) ఆకుల మహేష్ తండ్రి సత్తయ్య మరియు (5)వీరబత్తిని శ్రీనివాస్ తండ్రి మల్లేశం అందరి నివాసము సిరిసిల్లా పట్టణము, రాజన్న సిరిసిల్ల జిల్లా (తె.రా) గార్లు సర్వే నం. 769/B,C,D లలో గల ఖాళీ ప్లాట్లు, అలువాల కుంటయ్య మరియు అలువాల బాలమల్లయ్య వీరి తండ్రి పోచయ్య (యాదవులు), తుక్కారావుపల్లె గార్లకు సంబంధించిన సర్వే నం 769/c లో వారికి గల 0ఎ-20 గుం॥ల భూమిని అలువాల గౌరమ్మ భర్త మల్లయ్య, తుక్కారావుపల్లె గారికి తేది 11-08-1975 సం॥ రోజున, రిజిష్టర్ సేల్‌డీడ్ నం 2799/1975 ద్వారా విక్రయించి కబ్జా స్వాధీనము చేసినారు. శ్రీమతి అలువాల గౌరమ్మ వారి భర్త మల్లయ్య ద్వారా వారికి గల భూమిని సర్వే నం. 769/B&Cను తేది. 1-11-1984 రోజున రిజిష్టర్ సేల్‌డీడ్ నం. 2555/84 ద్వారా 1ఎ-01 గుం॥ల భూమిని జిందం రామస్వామి మరియు వేముల మల్లయ్య గార్లకు అమ్మగా, వారు అట్టి భూమిని నా క్లైంట్లకు మరియు ఇతరులకు అమ్మి రిజిష్ట్రీచేసి కబ్జాకూడ ఇచ్చినారు. వారు కొన్న రోజు నుండి ఈ రోజు వరకు నా క్లైంట్లు వారి వారి ప్లాట్లలో సొంతం కబ్జా కల్గియున్నారు.
పైన తెల్పిన వ్యక్తులు అలువాల కుంటయ్య, బాల మల్లయ్య మరియు డి. ప్రభాకర్‌రావు అనువారలు మూకుమ్మడిగా ఒక్కటై నా క్లైంట్లకు సంబంధించిన ప్లాట్ల భూములను అక్రమంగా వారి పేర పహాణీలలో నమోదు చేయించుకొని అమ్మే ప్రయత్నం చేస్తున్నారు. కావున పై ముగ్గురు వ్యక్తులు స.నం. 769/సిలో 0ఎ-20 గుం॥ల భూమిని అన్యాయంగా, అక్రమంగా 2వ సారి రిజిష్టర్ చేసి డబ్బులు గుంజే ప్రయత్నం చేస్తున్నారు. కావున తామెల్లరు జాగరూకతతో ఉండి పై సర్వే నం. 769/సి కి సంబంధించిన భూమిని పై వ్యక్తులు అమ్మినచో ఎవ్వరును కొనకూడదు. ఒకవేళ ఈ ప్రకటన ప్రచురించిన తదుపరి కొన్నను, కొన్నవారికి ఏలాంటి హక్కులు సంక్రమించవు. ఈ పై భూమిని కొని ఎవ్వరు నష్టపోకూడదనే సదుద్దేశ్యంతో ఈ యొక్క ప్రకటన ఇవ్వనైనది.

ఇట్లు
కోడం సురేష్(9440405583)
న్యాయవాది
సురభి సుకృతి అపార్ట్‌మెంట్స్
బైపాస్‌రోడ్, రేణుకానగర్
సిరిసిల్ల, రాజన్నసిరిసిల్ల జిల్లా

ఉపాధి కల్పనే జాగృతి లక్ష్యం


సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ జాగృతి నాయకులు

ఎల్లారెడ్డిపేట, న్యూస్‌టుడే: యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా తెలంగాణ జాగృతి స్వచ్ఛంద సంస్థ ముందుకుసాగుతోందని సంస్థ యువజన విభాగం ఎల్లారెడ్డిపేట మండల శాఖ అధ్యక్షుడు షాదుల్లా అన్నారు. జాగృతి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. షాదుల్లా మాట్లాడుతూ యువతకు ఉపాధి కల్పించడం కోసం నైపుణ్య కేంద్రాలను జాగృతి సంస్థ ఏర్పాటు చేస్తోందన్నారు. వాటిలో శిక్షణ పొందిన వారికి వివిధ కంపెనీల్లో ఉపాధి చూపడంతోపాటు ప్రభుత్వ పథకాలు అందేలా చేస్తుందన్నారు. ప్రభుత్వం, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తోందన్నారు. జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కవిత, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు విజయేందర్ ఆదేశాల మేరకు వచ్చే నెల 4 నుంచి అన్ని గ్రామాలు, మండలాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. సమావేశంలో నాయకులు వరద సతీష్‌కుమార్, శ్రీనివాస్‌గౌడ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ బలోపేతానికి కృషి చేయాలి

గంభీరావుపేట, న్యూస్‌టుడే: వచ్చే ఎన్నికల సమయం వరకు బహుజన్ సమాజ్ పార్టీ బలోపేతం కావాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్‌ఛార్జి వర్ధవెల్లి స్వామి గౌడ్ తెలిపారు. గంభీరావుపేట మండల కేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో బుత్‌స్థాయి నుంచి కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. బహుజన రాజ్యం కోసం ప్రతీఒక్క కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో నియంత పాలనసాగుతుందని ఆరోపించారు. సమావేశంలో మండల అధ్యక్షుడు కర్రోల్లరాజు పాల్గొన్నారు.

మూఢ నమ్మకాలను రూపుమాపాలి

తంగళ్లపల్లి, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో కొనసాగుతున్న మూఢనమ్మకాలను రూపుమాపాలని ఆర్.ఐ భిక్షపతి అన్నారు. బుధవారం తంగళ్లపల్లి మండలం దేశాయిపల్లె గ్రామంలో పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచి కనుకలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలో అంతా కలిసి మెలిసి ఉండాలని, ఐకమత్యంతో ఉంటేనే గ్రామంలో అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. బాల్య వివాహాలను, మూఢ నమ్మకాలను రూపుమాపేందుకు అందరూ కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి రవీందర్, ఆటవీశాఖ, పోలీసుశాఖ, తెరాస నాయకులు పొన్నం చందు, రవీందర్‌రావు పాల్గొన్నారు.


కెనరా బ్యాంక్ సిరిసిల్ల శాఖ బంగారు ఆభరణముల వేలం ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా బ్యాంకు యందు బంగారు ఆభరణములు తాకట్టు పెట్టి ఋణము పొందియున్నారు. అట్టి ఋణము సకాలములో చెల్లించనందున అట్టి నగలు "ఎక్కడ ఎట్లా ఉన్నది అట్లాగే" అనే ప్రాతిపదికన వేలము వేయుటకు నిర్ణయించనైనది. వేలము తేది: 7-09-2017 సమయం 11 నుండి 2.30 గం॥ల వరకు. స్థలం: మా బ్యాంకు ఆవరణలో. వేలములో పాల్గొనదలచినవారు ముందుగా బ్యాంకు యందు దరావత్తు సొమ్ము రూ॥ 10,000=00 చెల్లించి వేలములో పాల్గొనగలరు. వేలము నిర్వహించుటకు గాని రద్దు చేయుటకు బ్యాంకు మేనేజర్ గారికి పూర్తి అధికారము కలదు. మిగితా తదితర వివరములకు బ్యాంకు సమయాలలో సంప్రదించగలరు.

క్ర.సం.	ఖాతా నెం.	ఋణగ్రస్తుని పేరు, చిరునామా	తూకం Gross Weight
1	4170836000112	గరిపల్లి జగదీశ్వర్, S/o. రాములు 2-4-76/A, సర్ధార్‌నగర్, సిరిసిల్ల	30.00 గ్రా॥
2	4170836000422	గరిపల్లి జగదీశ్వర్, S/o. రాములు 2-4-76/A, సర్ధార్‌నగర్, సిరిసిల్ల	19.20 గ్రా॥

స్థలం: సిరిసిల్ల
తేది: 30-8-2017

బ్రాంచ్ మేనేజర్
కెనరా బ్యాంక్, సిరిసిల్ల శాఖ




విశ్రాంత ఉద్యోగులకు కంటి పరీక్షలు

గంభీరావుపేట, న్యూస్‌టుడే: గంభీరావుపేట మండల కేంద్రంలో హన్మకొండకు చెందిన శరత్ లేజర్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో విశ్రాంత ఉద్యోగ, ఉపాధ్యాయులకు కంటి పరీక్షలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు పురుషోత్తం మాట్లాడుతూ వృద్ధాప్యంలో కంటి సంబంధ ఇబ్బందులు ఎదురవుతాయని, ఉచితంగా పరీక్షలను నిర్వహించడం సంతోషకరమని తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు మోహన్‌రావు, సిబ్బంది ఎంపీటీసీ సభ్యులు కమలాకర్‌రెడ్డి, హమీదొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

నియంత్రిక నిర్మాణానికి భూమిపూజ

గంభీరావుపేట : లోవోల్టేజీ సమస్యతో మండల కేంద్రంలోని పెద్దకాలువ సమీపంలో ఉన్న అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారని బోరు మోటార్లు మరమ్మతులు గురవుతున్నాయని సెస్ డైరెక్టర్ దేవేందర్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్లగా 1.80 లక్షలతో నియంత్రికను మంజూరు చేశారు. బుధవారం పెద్దకాలువ సమీపంలో భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సెస్ డైరెక్టర్ మాట్లాడుతూ రైతుల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యమని రైతుల అభివృద్ధికోసం ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సెస్‌ఏఈ రవీందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.





EENADU CLASSIFIEDS

AGRIBUSINESS

FOR SALE

ముస్లీం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు గ్రా॥ వేగురుపల్లి మం॥ మానకొండూర్ నందు 400 గొర్రెపొట్టేళ్లు అమ్మకానికి కలవు. కావల్సిన వారు సంప్ర॥ 98497 22200, 98497 56851.

BUSINESS SERVICES

BUSINESS OFFER

నెలకు రూ.20 వేలు పైగా ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి: ✆ 91339 39828 & 91339 44327.

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే ఉంటూ పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు, Govt. రిజిస్ట్రేషన్. సాయి విగ్నేష్ ఏజెన్సీస్, ✆ 99630 02088.

కరీంనగర్ పట్టణం వావిలాలపల్లి మెన్‌రోడ్‌లో రన్నింగ్‌లో ఉన్న కంప్యూటర్ ఇన్స్‌ట్యూట్ ప్రాజెక్ట్‌లతో సహ అర్జంటుగా అమ్మబడును. అన్ని ప్రాజెక్టులకు అనువైనది. సంప్ర॥ 98493 33994.

EDUCATION

B.Sc. (Agriculture) icar acredited Low Fee. Limited Seats. Ph.D. (Regular/ Part Time). Cell: 79012 42909, 96761 18505.

★ Inter/SSC One Sitting & Inter/ Dip Fail ఐనా! Degree. చివరి తేది 31st ★ Inter సప్లి/ Reg & NEET & EAMCET Classes. సాయి MEDHA. 9700327445.

HEALTH CARE

మీ ఇంట్లో త్రాగుడుకు బానిసైన వారు ఉన్నారా? త్రాగేవారికి తెలియకుండా త్రాగుడు గ్యారంటీగా మాన్పించవచ్చు. ఈ మందుతో వేలాదిమంది త్రాగుడు మానేశారు. సంప్ర॥ 96660 70552, 96664 91238.

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

బాల్‌సాని రమేష్‌గా పిలవబడే నాపేరు బాలసాని రమేష్‌గా మార్చబడినది. Balasani Ramesh S/o B.Yellaiah, H.No-3-15. Jillella, Thangallapally, Rajanna Siricilla, 505405.

LOST

బూర్ల నరేష్ హుజూరాబాద్‌కు సంబంధించిన పర్సులోని ఆధార్‌కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్‌కార్డు, ATM కార్డులు, బైక్ R.C. పోయినవి. దొరికినవారికి పారితోషికం ఇవ్వబడును. Cell: 90524 92806, 98497 28024, 99894 64154.

REAL ESTATE

జమ్మికుంట గ్రా.నందు సర్వేనెం. 719/A/2 & 719/2/B లలో 6668.88 చ॥గ॥ల స్థలము 2) రేకుర్తి గ్రా.నందు ఇ.నెం. 3-65/1 లో 137 చ॥గ॥లు 3) తీగలగుట్టపల్లి, శ్రీకైలాస రెసిడెన్సి ఫ్లాటు - 509 -1556 చ॥అ॥లు. సం. 9848865001, 7793933657

HOUSE FOR SALE

KNR నుండి 5km దూరంలో చింతకుంట గ్రా॥లో గ్రామపంచాయితి సమీపంలో 205 sq. yards తూర్పు/ ఉత్తరం గల నూతనంగా నిర్మించిన Rcc బిల్డింగ్ అమ్మబడును. బ్యాంక్‌లోన్ సౌకర్యం కలదు. Cell: 83310 12652.

PLOT FOR SALE

చింతకుంట మాతా గార్డెన్స్ ఫంక్షన్ హాల్ వెనుకవైపు 3 ఎకరాల భూమి అర్జంటుగా అమ్మబడును. సంప్ర॥ 90320 12209.

SHOP FOR SALE

సిరిసిల్లలో మంచి రన్నింగ్ కండిషన్‌లో ఉన్న అన్ని వసతులతో కూడిన బేకరి ఫర్నిచర్‌తో సహ అమ్మబడును. సంప్ర: 91778 27350.

TO-LET

APARTMENTS

KNR హనుమాన్‌నగర్‌లో (గణేష్‌నగర్ లొకాలిటీ) మహాలక్ష్మి రెసిడెన్సీనందు Flat No: 401 2BHK అన్ని వసతులతో అద్దెకు ఇవ్వబడును. సంప్ర. ✆ 92901 56212.

JOBS

Wanted Female Typist/ Computer Operator. Vinayaka Diagnostic Center, Civil Hospital Road, KNR. Cell: 99590 33753.

Wanted Teachers to teach 6th to 10th English, Maths and 1st to 5th Science and Floor Incharge For E/M School. Cont: 94909 00950, 97031 39694.

Urgently Required Passionate teachers for a School in Karimnagar for Social, Science, English for Primary & Higher Section. Contact Immediately: 86866 17656.

AADHAR Enrollment Work: Required Qualified Operators/ Supervisors in A.P & T.S ✆ 9334395471/ 9608247907. Mail: aadhaarutl@gmail.com

మా హాస్పిటల్ నందు పనిచేయుటకు వార్డ్‌బాయ్స్ మరియు ఆయాలు కావలెను. ఆకర్షనీయమైన జీతం ఇవ్వబడును. నేరుగా సంప్రదించండి. సూర్యనర్సింగ్ హోం CVRN రోడ్, కరీంనగర్.

HYD 5 Star Hotels లో ఫిలింస్టార్స్ ఫుడ్ సర్వీస్‌కై క్యాటరింగ్ బాయ్స్ & హెల్పర్స్ కావలెను. వ॥ 18-30, రూం + మీల్స్ ఫ్రీ. జీ:12000 - 14500 ✆ 7036016128.

జీతం: 8000-15000 వరకు ఉచితవసతి భోజనం చదువున్న లేకున్న ఉచిత నర్సింగ్ ట్రైనింగ్ ఇచ్చి స్త్రీ/పులకు నర్సింగ్‌కేర్ జాబ్ చూపించబడును. 9966310431/ 9010137634.

S.K.V.R కంపెనీలకు BSC కెమిస్ట్రీ, ITI ఆల్‌ట్రేడ్స్ హెల్పర్స్, ప్యాకర్స్, సూ॥ వైజర్స్ కావలెను. జీతం: 10,000/- to 17,000/- PM రూం+మీల్స్ సౌకర్యం. ✆ 9705549598/ 9553633437.

30 సం॥ల అనుభవం గల కన్స్ట్రక్షన్ కంపనీ కొరకు అనుభవం గల మార్కెటింగ్ మేనేజర్స్, డెవలప్‌మెంట్ మేనేజర్స్, జనరల్ మేనేజర్స్ కావలెను. టీమ్‌లీడర్స్, హౌస్‌వైఫ్స్ & రిటైర్డ్ ఎంప్లాయిస్‌కి ప్రాధాన్యత. సంప్ర॥ 9885169696.

సమత హాస్పిటల్‌లో పని చేయుటకు ఆయాలు కావలెను. Cont: 98490 53021, 97034 78931.

మీ జిల్లాలో & Hydలో గల కంపెనీలకు సూ॥వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీ: 10వేలు to 17 వేలు/ pm రూం+మీ. సౌకర్యం చదువులేని వారికి కూడా ✆ 9951037941.

బాంబే క్లాత్ హౌస్ షాపింగ్ మాల్ జగిత్యాలలో పనిచేయుటకు సేల్స్‌మెన్స్, సేల్స్‌గర్ల్స్, హెల్పర్స్, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Cell: 81870 00111.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీలలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, హెల్పర్స్, టీమ్‌లీడర్స్, ఇన్‌ఛార్జీలు కావలెను. జీతం: 17,000+ OT కలదు. బోనస్ 2000, రూం+ భోజనం ఫ్రీ. Cell: 81253 05238, 98661 87561.

శ్రీనిధి ఆటో మోటర్స్ మరియు లక్ష్మి ఫైనాన్స్‌లో పనిచేయుటకు అనుభవం గల ఆడ/ మగ కంప్యూటర్ అపరేటర్, కలెక్షన్ బాయ్స్, సీజింగ్ బాయ్స్, టెలీకాలర్స్, సేల్స్‌బాయ్స్ మరియు సర్వీస్ కొరకు కావలెను. KNR, Cell: 81870 08899, 81870 08800.

No Fee. Hyd లోని ప్రముఖ లిమిటెడ్ కంపెనీలకై హెల్పర్స్, ప్యాకింగ్ బాయ్స్ క్యాటరింగ్ బాయ్స్ సూ॥వై॥ కా॥ జీ: 13-18 వేలు. రూం + మీల్స్ ఫ్రీ. చదువు లేకున్నా జాబ్ ✆ 9121910923

ఫైనాన్స్ కంపెనీలో పనిచేయుటకు Sr./Jr. అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డేటా ఎంట్రీ, కలక్షన్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. జీతం: 13 - 18 వేలు. రూం + మీల్స్ ఫ్రీ. Q: 10th to P.G. బైక్ సౌకర్యం కలదు. M/F కావలెను. 7330380732/ 7097722976.

ఆదర్శ TVS షోరూం: జగిత్యాల, సిరిసిల్ల, హుజురాబాద్, హుస్నాబాద్ ఏరియాలలో పనిచేయుటకు డ్రైవింగ్ లైసెన్స్ కల్గిన సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆయా పరిసర ప్రాంతాలలో నివసించే అభ్యర్థులు మాత్రమే బయోడేటాతో సంప్రదించగలరు & జిల్లా వ్యాప్తంగా పనిచేయుటకు A.D కో ఆర్డినేటర్స్ కావలెను. ఆదర్శ TVS షోరూం, బైపాస్ రోడ్, ఆటోనగర్, కరీంనగర్. ✆ 73867 97657.

మా సెక్యూరిటీ సంస్థ యందు హైద్రాబాద్‌లో పనిచేయుటకు సెి॥సూ॥వైజర్స్, సెి॥గార్డ్స్, ఆఫీస్ బాయ్స్ కావలెను. వసతి సౌకర్యం కలదు. ✆ 9246663777/ 903001313

అర్జంటుగా కావలెను షంషాబాద్ HYD ఏరియాలలో పనిచేయుటకు క్యాంటిన్ బాయ్స్ హౌస్ కీపర్స్, కార్గో సూ॥వైజర్స్ కావలెను. అర్హత: 10th-డిగ్రీ ఆకర్షణీయమైన జీతం రూం + భోజనం ఫ్రీ నెలకు 19రోజులు డ్యూటీ 96668 77949.

కరీంనగర్ పట్టణంలో ప్రముఖ విద్యాసంస్థలో Part Time గా పనిచేయుటకు English Faculty కావలెను. Cell: 96537 44320, 99666 39141.

విలేఖరులు కావలెను కరీంనగర్ పాత జిల్లాలో పనిచేయుటకు గ్రామాల వారీగా రిపోర్టర్‌లు కావలెను. సంప్రదించండి: ✆: 9000197254.

Wanted Medical Representative Karimnagar, Q: Any Degree, Exp: 6 Months above. Biomedic Pharma Pvt.Ltd. ✆: 9603351728.

WANTED JOB

ప్రముఖ హోల్‌సేల్ బట్టల షాపులో పనిచేయుటకు M/F 30 సం॥లోపు వర్కర్స్ కావలెను. అడ్రస్: కరీంనగర్, శనివారం మార్కెట్. Cont: 95151 31003, 74168 81660.

T.S లో SHARA గ్రూప్ ఆఫ్ కంపెనీకి కొత్త జిల్లాలో పర్మినెంట్ ఉద్యోగాలు. నో ఫీజు, ఫ్రీ రూం, అ. 10th, Inter. వ. 18 to 26 సం॥లోపు స్త్రీ/పు సంప్ర॥ 86863 32214, 99892 14893.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.



సమయమిస్తా.. సమస్యలు పరిష్కరిస్తా..

వర్సిటీ ప్రగతికి కృషి.. శాతవాహన ఇన్‌ఛార్జి వీసీ టి.చిరంజీవులు

శాతవాహన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే : తరచూ విశ్వవిద్యాలయాన్ని సందర్శించి అధ్యాపక, విద్యార్థులకు అందుబాటులో ఉండేందుకు కావాల్సిన సమయం కేటాయించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎస్‌యూ ఇన్‌ఛార్జి వీసీ టి.చిరంజీవులు అన్నారు. బుధవారం వర్సిటీ పరిపాలన భవనంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరీంనగర్‌కు తనకు చాలా అవినాభావ సంబంధం ఉందని, డీఆర్‌డీఏ పీడీగా పని చేసిన సమయంలో అనేక కార్యక్రమాలు చేపట్టి విజయవంతం చేశామని గుర్తుచేశారు. హైదరాబాద్‌లో బిజీగా ఉన్నప్పటికీ, వర్సిటీ కోసం తప్పకుండా సమయం వెచ్చిస్తానని వారం, పక్షం రోజుకోలసారి విధిగా సందర్శించి సమీక్షిస్తానని చెప్పారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో 18 నెలలు ఇన్‌ఛార్జి వీసీగా పనిచేసిన అనుభవం ఉందని, సమస్యల పరిష్కారానికి అది తోడ్పడుతుందని పేర్కొన్నారు. వర్సిటీలో కొన్నేళ్లుగా పూర్తి స్థాయి వీసీ లేకపోవడంతో అనేక సమస్యలు పేరుకుపోయి ఉండొచ్చని.. గత అనుభవాన్ని వినియోగించి సత్వర నిర్ణయాలు తీసుకొని సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని చెప్పారు. బోధన సిబ్బంది లేమి, విద్యార్థుల సమస్యలు గురించి ప్రభుత్వంతో సంప్రదించి పరిష్కారం కోసం కృషిచేస్తానని, ప్రభుత్వం తనపై విశ్వాసంతో అప్పగించిన బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. అనంతరం బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులతో సమేకం అయ్యారు. తరగతి గదులు, వసతి గృహాలు, మౌలిక సదుపాయాలను తెలుసుకొనేందుకు వర్సిటీలోని భవనాలను సందర్శించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.కోమల్ రెడ్డి, పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య టి.భరత్, అబ్రరుల్ భాఖీ, ప్రిన్సిపల్ డాక్టర్ సుజాత, అసిస్టెంట్ రిజిస్ట్రార్ వై.కిశోర్, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు ఏకరవు పెట్టిన విద్యార్థి ఐకాస : కొత్తగా ఉపకులపతి నియామకం జరుగుతుందని, తమ సమస్యలు పరిష్కారం అవుతాయని భావించిన విద్యార్థులకు ఇన్‌ఛార్జి వీసీ నియామకం మింగుడు పడలేదు. గతంలో ఇన్‌ఛార్జి వీసీ వర్సిటీ సమస్యల పరిష్కారం కోసం సమయం కేటాయించలేదని, మళ్లీ అదే పరిస్థితి పునరావృతం అవుతుందని భావించిన విద్యార్థులు ప్రస్తుత ఇన్‌ఛార్జి వీసీని అడ్డుకునేందుకు ర్యాలీగా వచ్చారు. అయితే పోలీసులు జోక్యం చేసుకుని, వినతిపత్రం అందజేయాలని సూచించడంతో.. విద్యార్థి సంఘాల ఐకాస బాధ్యతలు స్వీకరించిన టి.చిరంజీవులుకు వినతిపత్రం అందజేసింది. సమస్యలను పరిష్కరిస్తానని వీసీ హామీ ఇవ్వగా, తమకు సమయం కేటాయించి మాట్లాడాలని కోరారు. అందుకు వీసీ అంగీకరించడంతో మధ్యాహ్నం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. ఇందులో ఐకాస నాయకులు మెంచు సందీప్, లింగంపల్లి మహేశ్, మహేందర్, మాతంగి సురేశ్, రాహుల్, శ్రీనివాస్, శ్రీలత, శ్రవంతి, మమత తదితరులు సమస్యలను విన్నవించారు. ప్రగతి లోపించిందని, నేటికి తమకు మౌలిక సదుపాయాలు అందడం లేదన్నారు. వసతిగృహాలు అసౌకర్యంగా ఉండటమే కాకుండా, వాటిని ప్రైవేటు వ్యక్తులు నిర్వహించడంతో ఆర్థికభారం తప్పడం లేదన్నారు. బోధన సిబ్బంది పూర్తిస్థాయిలో లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదని, అలాగే బ్యాంకు సేవలు, ఏటీఎం కేంద్రం, వ్యాయామశాల, ఆరోగ్య కేంద్రం ఏర్పాటు కలగానే మిగిలిందన్నారు. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ చేసి విద్యార్థులకు ఆర్థికభారం కాకుండా చూడాలని కోరారు. సమస్యలన్నింటిని శ్రద్ధగా విన్న వీసీ విద్యార్థులకు పూర్తిస్థాయిలో న్యాయం చేసేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.


బాధ్యతల స్వీకరణలో భాగంగా సంతకం చేస్తున్న వీసీ చిరంజీవులు

రెగ్యులర్ వీసీని నియమించాలని ధర్నా

శాతవాహన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే : శాతవాహన విశ్వవిద్యాలయం ఇప్పటికే అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతోందని, ఇప్పుడు మళ్లీ ఇన్‌ఛార్జి ఉపకులపతి నియామకం చేయడం ఏంటని తెలంగాణ బీసీ యువజన సంఘం ప్రశ్నించింది. ఇన్‌ఛార్జి వీసీ నియామకంపై నిరసిస్తూ.. బుధవారం వర్సిటీ ప్రధాన ద్వారం వద్ద ధర్నా చేపట్టి, వీసీని అడ్డుకునేందుకు యత్నించగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాశ్, జిల్లా బీసీ యువజన సంఘం అధ్యక్షులు సిరిశెట్టి రాజేశ్‌గౌడ్ మాట్లాడుతూ.. వర్సిటీ ఏర్పాటైనప్పటి నుంచి ఇంఛార్జీ వీసీలతోనే కొనసాగడంతో అనేక సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాజమల్ల రాజు, మారుతి, సాయి, మోహన్, సూర్య తదితరులు పాల్గొన్నారు.


దేవస్థానం హుండీని లెక్కిస్తున్న దృశ్యం

ధర్మపురి ఆలయ హుండీ లెక్కింపు

41 రోజులకు రూ.17,29,925 ఆదాయం

ధర్మపురి, న్యూస్‌టుడే: ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం హుండీని బుధవారం లెక్కించారు. 41 రోజుల కాలానికి గాను రూ.17,29,925 నగదు, 13 గ్రాముల 500 మిల్లీగ్రాముల బంగారం సమకూరింది. మిశ్రమ వెండి 2 కిలోల 820 గ్రాములు వచ్చింది. విదేశీ నోట్లు 25 రాగా, 1 పాత వేయి నోటు, 23 పాత 500 నోట్లు వచ్చాయి. కార్యక్రమంలో ఈవో నాయిని సుప్రియ, దేవస్థానం అధ్యక్షులు ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, ధర్మకర్తలు వెంకటేశ్వరరావు, రాజన్న, బుచ్చిగంగాధర్, నరేందర్, రమ్య, తిరుపతి, సునీల్‌కుమార్, శ్రీనివాస్, లింగన్న, రఘునాథాచార్యులు, ఇన్స్‌పెక్టర్ నవీన్, జక్కు దేవేందర్, రోవర్సు రేంజర్లు, సేవాదళ్ సభ్యులు, ధర్మపురి, కోరుట్ల, మెట్‌పల్లి, లక్షెటిపేట వ్యాపారులు, ఆర్య వైశ్య మహిళలు పాల్గొన్నారు.

ప్రమాణాలకే న్యాక్ ప్రాధాన్యం

శాతవాహన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే : కళాశాలలోని ప్రమాణాలను పాటించడంతోనే యూజీసీ న్యాక్ గుర్తింపు లభిస్తుందని తెలంగాణ విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి, న్యాక్ పీర్ టీం ఛైర్మన్(బీజాపూర్) ఆచార్య అక్బర్ అలీఖాన్ అన్నారు. బుధవారం ఎస్సారార్ కళాశాలలో నిర్వహించిన ఒకరోజు కార్యశాలలో ఆయన మాట్లాడారు. న్యాక్ గుర్తింపునకు కళాశాల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రధానంగా మానవ, భౌతిక వనరులు, పరిశోధన అంశాలు, అభ్యసనం, మూల్యాంకనం, నైపుణ్య తరగతులు, నాయకత్వం, ప్రాంగణ నియామకాలు, క్షేత్ర పర్యటనలు వంటివి పరిగణలోకి తీసుకొని మార్కులు కేటాయిస్తారని వివరించారు. కళాశాల పూర్వవిద్యార్థిగా న్యాక్ 1 గ్రేడు సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పి.నితిన్, న్యాక్ కోఆర్డినేటర్ డాక్టర్ హర్‌జ్యోత్‌కౌర్, అధ్యాపకులు జహీర్ అహ్మద్, భిక్షపతి, సంజీవ్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విదేశాలలో ఉద్యోగాల కోసం ప్రభుత్వ వెబ్‌సైటు

కరీంనగర్ (గణేశ్‌నగర్), న్యూస్‌టుడే : యువత విదేశాల్లో ఉద్యోగాలను చేయాలనుకుంటే టాంకాం(తెలంగాణ విదేశీ ఉద్యోగ కల్పన సంస్థ) వెబ్‌సైటులో వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా ఎంప్లాయిమెంటు అధికారి, టాంకాం ఎక్సఫిషియో ఛైర్మన్ సీహెచ్ ఉమారాణి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన సంస్థతో, దళారుల వలలో పడకుండా ఉద్యోగం చేసుకునే అవకాశం లభిస్తుందన్నారు. ఉమ్మడి జిల్లాకు చెందిన యువత టీఎస్ ఆన్‌లైన్ ద్వారా www.tomcom.telangana.gov.inలో వివరాలను నమోదు చేసుకుంటే ఉద్యోగావకాశాల వివరాలను నిరుద్యోగుల చరవాణికి తెలియజేస్తారన్నారు. మరిన్ని వివరాలకు టాంకాం టోల్ ఫ్రీ నెంబరు 180030027131లో సంప్రదించాలని సూచించారు.

నిధులివ్వటం నా బాధ్యత...

పనుల నాణ్యత మీ బాధ్యత

- మట్టిరోడ్డు అనేది లేకుండా చేస్తాం
- అర్హులందరికీ రెండు పడక గదుల ఇళ్లు
- ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్

హుజూరాబాద్, న్యూస్‌టుడే: ఎన్ని నిధులు కావాలన్నా ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నానని, అభివృద్ధి పనుల విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించేలా చూడాల్సిన బాధ్యత మీపై ఉందని ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. హుజూరాబాద్‌లో బుధవారం పలు అభివృద్ధి పనులకు కరీంనగర్ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావులతో కలసి మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం సాయిరూప గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో రాజీపడేది లేదన్నారు. ఎంత ఖర్చు చేశామనేది ముఖ్యంకాదన్నారు. ఇచ్చిన నిధులు సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. హుజూరాబాద్, జమ్మికుంట పట్టణాలలో రైతు బజార్‌ల ఏర్పాటు కోసం నిధులను కేటాయించామని, త్వరలో నిర్మాణాలు పూర్తవుతాయన్నారు. మోడల్ చెరువును బృందావన్ గార్డెన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రానున్న ఎన్నికల ముందే మిషన్ భగీరథ పథకం కింద ఇంటింటికీ నల్లా నీరు అందిస్తామన్నారు. మహిళలు బతుకమ్మ ఆడుకునేందుకు కేటాయించిన స్థలంలో మహిళలు ఇబ్బందులు పడకుండా ఆ స్థల సమీపంలో ఒక చెక్‌డ్యాంను నిర్మించనున్నట్లు వివరించారు. మంత్రి పదవి ప్రజలు పెట్టిన భిక్ష అని, ప్రజలకు విధేయుడిగా పని చేస్తానన్నారు. అర్హులందరికి రెండు పడక గదుల ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రతి ఒక్కరు గమనిస్తున్నారన్నారు.



హిందూ శ్మశాన వాటికను ప్రారంభిస్తున్న మంత్రి ఈటల

రూ.70 కోట్ల పనులకు శంకుస్థాపన

హుజూరాబాద్ పట్టణంలో బుధవారం రూ. 70 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంత్రి ఈటల రాజేందర్, కరీంనగర్ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు శంకుస్థాపన చేశారు. ప్రయాణ ప్రాంగణ కూడలి సమీపంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండలంలోని బోర్నపల్లిలో మిషన్ భగీరథ పైపులైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ. 1.80కోట్లతో నిర్మించిన మోడల్ హిందూ శ్మశాన వాటికను ప్రారంభించారు. అందులో నిర్మించిన పలు విభాగాలను పరిశీలించారు. అనంతరం కూరగాయల మార్కెట్ ఆవరణలో రైతు బజార్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తరవాత రూ. 50 కోట్లతో నిర్మిస్తున్న మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి మోడల్ చెరువును పరిశీలించారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి వస్తున్న మంత్రి ఈటల, కరీంనగర్ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావులకు ఘన స్వాగతం పలుకుతూ నగర పంచాయతీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఒగ్గుడోలు కళాకారులు కళా ప్రదర్శనలు నిర్వహించారు. మహిళా కళాకారులు కోలాట ప్రదర్శనను నిర్వహించారు. అంబేడ్కర్ కూడలి వద్ద నుంచి పట్టణ శివారులోని చిలుకవాగు సమీపంలో నిర్మించిన హిందూ శ్మశాన వాటిక నిర్మాణం వరకు మంత్రి రాజేందర్ పాదయాత్ర చేశారు. కార్యక్రమంలో బీసీ కమిషన్ సీనియర్ సభ్యులు డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, ఎంపీపీ సరోజినీదేవి, హుజూరాబాద్, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీల ఛైర్మన్లు ఎడవెల్లి కొండాల్‌రెడ్డి, పింగిళి రమేశ్, నగర పంచాయతీ వైస్‌ఛైర్ పర్సన్ తాళ్లపల్లి రజిత, జడ్పీటీసీ సభ్యురాలు మొల్గూరి సరోజన, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు తిరుపతియాదవ్, తెరాస పట్టణశాఖ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, మండలశాఖ అధ్యక్షుడు గోపు కొమురారెడ్డి, నాయకులు బండ శ్రీనివాస్, తాళ్లపల్లి శ్రీనివాస్, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



భారీ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఇందుర్తిలో నకిలీ విత్తనాల కలకలం

ఓదెల, న్యూస్‌టుడే: ఓదెల మండలంలోని ఇందుర్తిలో నకిలీ విత్తనాలు కలకలం సృష్టిస్తున్నాయి. గ్రామంలోని చెరువు కట్ట కింద గుర్తు తెలియని వ్యాపారులు నకిలీ విత్తన ప్యాకెట్లతో పాటు విడి విత్తనాలను పారబోశారు. ప్యాకెట్లపై పల్లవి కంపెనీకి చెందినవిగా ఉన్నాయి. దీంతో చుట్టుపక్కల జోరుగా నకిలీ విత్తనాలు అమ్మి ఉంటారని పలువురు రైతులు పేర్కొంటున్నారు. ఇందుర్తిలో విత్తన దుకాణం లేకపోగా, చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన వ్యాపారులు తమ గుట్టురట్టు కాకూడదనే ఉద్దేశంతో చెరువు వద్ద పారబోసినట్లుగా అనుమానిస్తున్నారు. ఈ విషయమై ఓదెల వ్యవసాయాధికారి డి.నాగార్జునను వివరణ కోరగా మండలంలోని ఎరువులు, విత్తనాల దుకాణాల్లో పలుమార్లు తనిఖీ చేశామని, ఎలాంటి నకిలీ విత్తనాలు అమ్మకాలు జరపలేదని పేర్కొన్నారు. ప్రైవేటు వ్యక్తులు విత్తనాలు తెచ్చి రైతులు ఎవ్వరూ కొనుగోలు చేయకపోగా విధిలేక పారబోసి ఉంటారని చెప్పారు. ఏదేమైనా అధికారులు నకిలీ విత్తనాల అమ్మకాలపై మరింత నిఘా పెట్టి, కఠిన చర్యలు తీసుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు.



పారబోసిన నకిలీ పత్తి విత్తన ప్యాకెట్లు

వాగేశ్వరిలో ఫార్మా జాతీయస్థాయి సదస్సు

కరీంనగర్ (గణేశ్‌నగర్) : సెర్బ్ (సైన్స్, ఇంజినీరింగ్ రీసెర్చ్ బోర్డు), కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ సహకారంతో, వాగేశ్వరి ఫార్మసీ కళాశాలలో జాతీయ స్థాయి సదస్సు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సార్క్ సౌజన్యంతో సెప్టెంబరు 11, 12లలో జరిగే సదస్సుకు ఫార్మా అధ్యాపకులు, స్కాలర్స్, విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. సెప్టెంబరు 5లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రెండు రోజులపాటు కొనసాగే ఈ సదస్సులో రీసెంట్ అడ్వాన్స్‌డ్ ఇన్ ఫార్మా కొవిజిలెన్స్, ఫార్మా కోఎపిడోమోలజీ ఇన్ ఇండియా 2017 అంశంపై చర్చ జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు http:///www.vcpk.ac.i-ను సందర్శించాలని, లేదంటే rappivcp2017@gmail.comకు మెయిల్ చేయాలని సూచించారు.

బీ థర్మల్‌లో ఒప్పంద కార్మికుల ఆందోళన

- ఉద్యోగ క్రమబద్ధీకరణలో అన్యాయం జరిగిందని..
- చిమ్నీ, టవర్‌లపైకి ఎక్కి నిరసన

రామగుండం, న్యూస్‌టుడే: ఉద్యోగ క్రమబద్ధీకరణలో తమకు అన్యాయం జరిగిందంటూ రామగుండం జెన్‌కో 62.5 మెగావాట్ల బీ థర్మల్ విద్యుత్తు కేంద్రంలో ఒప్పంద కార్మికులు బుధవారం సాయంత్రం ఆందోళన చేపట్టారు. అయిదుగురు కార్మికులు ప్లాంటులోని చిమ్నీ, హైటెన్షన్ విద్యుత్తు టవర్‌లపైకి ఎక్కడంతో ఉద్రిక్తత నెలకొంది. గత నెల 49 మంది కార్మికులను క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మిగిలిన 103 మంది కార్మికులు ఆందోళన చేపట్టడంతో వారికి న్యాయం చేస్తామని జెన్‌కో ఉన్నతాధికారులు హామీ ఇచ్చారు. ఈ క్రమంలో రెండో జాబితాలో అందరిని క్రమబద్ధీకరిస్తామనితెలిపారు. కాగా బుధవారం రెండో జాబితాను విడుదల చేశారు. అందులో కేవలం ముగ్గురు కార్మికులను మాత్రమే చేర్చారు. కోల్‌ప్లాంటు రవాణా విభాగంలో పని చేస్తున్న ఎల్.విజేందర్, జి.మురళి, ఎస్.డి.రషీద్‌లను క్రమబద్ధీకరించారు. తమను ఎందుకు క్రమబద్ధీకరించలేదంటూ మిగిలిన కార్మికులందరూ ఎస్‌ఈ విజయేందర్‌ను పరిపాలన కార్యాలయంలో నిలదీశారు. ఆయన సర్దిచెప్పినా వినలేదు. అక్కడి నుంచి నేరుగా బీ-థర్మల్‌కు చేరుకుని ప్లాంటు ఎదుట జెన్‌కో ఉన్నతాధికారులు, కార్మిక సంఘాల ఐ.కా.స. నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసన ప్రదర్శన చేపట్టారు. ఒప్పంద కార్మికులు ఎండి.కరీం, ఎండి.మోహినోద్దీన్, ఎస్.డి.తాహిద్ ప్లాంటు లోపలికి వెళ్లి చిమ్నీపైకి ఎక్కారు. ఎం.మోహన్, జె.నాగరాజులు కూడ ప్లాంటు లోపలికి వెళ్లి విద్యుత్తు టవర్‌పైకి ఎక్కారు. ఎస్‌ఈ విజయేందర్, ఇతర ఇంజనీర్ అధికారులు నచ్చజెప్పడంతో మోహన్, నాగరాజులు టవర్‌పై నుంచి కిందికి దిగారు. అయితే మిగిలిన ముగ్గురు మాత్రం చిమ్నీపై నుంచి కిందికి దిగలేదు. సుమారు 3 గంటలపాటు చిమ్నీపైనే కూర్చొని ఆందోళన చేపట్టారు. చివరికి శుక్రవారం జెన్‌కో సి.అండ్.ఎం.డి. వద్దకు తీసుకెళ్లి అందరికీ న్యాయం చేస్తామని ఎస్‌ఈ హామీ ఇవ్వడంతో కిందికి దిగారు.



విద్యుత్తు టవర్ పైకి ఎక్కి ఆందోళన చేస్తున్న ఒప్పంద కార్మికులు



బీ-థర్మల్ కేంద్రంలో చిమ్నీ పైకి ఎక్కిన ఒప్పంద కార్మికులు

ప్లాంటు ఎదుట ఉద్రిక్తత

కార్మికులు చిమ్నీ, టవర్‌లపైకి ఎక్కిన విషయం తెలుసుకున్న ఒప్పంద కార్మికులు, పట్టణ నాయకులు బీ-థర్మల్ ప్లాంటు ప్రధాన ద్వారం వద్దకు వచ్చారు. తమను లోపలికి వెళ్లనీయాలని డిమాండ్ చేశారు. అయితే ఎస్.పి.ఎఫ్. రక్షణ సిబ్బంది అందుకు అంగీకరించలేదు. ఎవరినీ లోపలికి వెళ్లనీయలేదు. ఈ విషయమై ప్రధాన ద్వారం ఎదుట కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ద్వారం దూకి లోపలికి వెళ్లేందుకు కార్మికులు ప్రయత్నించారు. జెన్‌కో యాజమాన్యానికి వ్యతిరేకంగా నిరసన తెలిపి నినాదాలు చేశారు. ఉద్యోగ క్రమబద్ధీకరణ విషయంలో తమకు అన్యాయం చేశారంటూ రోదించారు. చివరికి ప్లాంటు లోపల చిమ్నీపై నుంచి ముగ్గురు కార్మికులు కిందికి దిగి బయటకు రావడంతో కార్మికులు ఆందోళన విరమించారు. కాగా, అధికారులు హెచ్చరించడంతో చిమ్నీ, టవర్‌లపైకి ఎక్కిన ఒప్పంద కార్మికులు ఆందోళన విరమించిన వెంటనే ఎవరి కంట పడకుండా ఇళ్లకు వెళ్లిపోవడంపై మిగతా కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

వేర్వేరు ఘటనల్లో ఉరేసుకుని ఇద్దరి ఆత్మహత్య



మృతి చెందిన కమలాకర్

జోగాపూర్(చందుర్తి): చందుర్తి మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన కాదాసు కమలాకర్(38) అనే యువకుడు బుధవారం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య పద్మ కోరుట్ల మండలం కల్లూరులో అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలిగా పని చేస్తుంది. కమలాకర్ వివాహం అయినప్పటి నుంచి భార్యతో కలిసి అక్కడే నివసించేవాడు. 9 నెలల నుంచి కమలాకర్ తన భార్యను విడిచి తన స్వగ్రామమైన జోగాపూర్‌లో ఉంటున్నాడు. వివాహమై 9 సంవత్సరాలు అయినప్పటికి సంతానం లేకపోవడంతో మనస్తాపం చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో సమీపంలోని వ్యవసాయ క్షేత్రంలోని వేపచెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ప్రాంతీయ ఆస్పత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చందుర్తి పోలీసులు తెలిపారు.

పోతిరెడ్డిపల్లి(వీణవంక): వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లికి చెందిన బండారి మధునయ్య (38) అనే వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. పోతిరెడ్డిపల్లికి చెందిన మధునయ్య కొన్ని సంవత్సరాలుగా దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్నాడు. వ్యాధి నయంకాకపోవడంతో జీవితంపై విరక్తి చెంది బుధవారం మధ్యాహ్నం తన ఇంటికి సమీపంలో గుడిసెలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు పేర్కొన్నారు. మృతునికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నట్లు తెలిపారు. మృతుని తండ్రి సాయిలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పి.దామోదర్‌రెడ్డి తెలిపారు.


బొమ్మల ద్వారా బోధిస్తున్న ఉపాధ్యాయుడు

స్వచ్ఛతకు చిరునామా.. బొమ్మలతో బోధన

- విద్యార్థులను ఆకట్టుకుంటున్న ప్రభుత్వ పాఠశాల
- ఆదర్శంగా నిలుస్తున్న నర్సింహులపల్లె పాఠశాల


విద్యార్థులు తయారు చేసిన బొమ్మలు

సారంగాపూర్, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలంటే ప్రజలకు నమ్మకం తక్కువగానే ఉంటుంది. విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుండగా... మారుమూల ప్రాంతాల్లో కొన్ని పాఠశాలలు మూత పడ్డాయి. ఇదే క్రమంలో ఓ పాఠశాల మూత పడే దశలో ఉపాధ్యాయులు చొరవ తీసుకుని విద్యార్థుల సంఖ్యను పెంచి ఆదర్శంగా నిలిచారు. బీర్‌పూర్ మండలం నర్సింహులపల్లె ప్రాథమిక పాఠశాలలో రెండేళ్ల క్రితం వరకు 20 మంది మాత్రమే విద్యార్థులు ఉండేవారు. అప్పుడే పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా చేరిన వేణుగోపాల్ విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రణాళిక తయారు చేయగా మరో ఉపాధ్యాయుడు తన కూతురును ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి గ్రామస్థుల్లో నమ్మకం పెంచారు. వారి స్ఫూర్తితో ప్రభుత్వ పాఠశాల వంద మంది విద్యార్థులు చేరడమే కాకుండా పూర్తిగా ఆంగ్ల మాధ్యమం మాత్రమే బోధిస్తుండటం విశేషం.

పాఠశాలలో విద్యార్థులకు బొమ్మలతో బోధన

అన్ని ప్రభుత్వ పాఠశాలల కాకుండా వినూత్న పద్ధతిలో బోధన అందించాలని నిర్ణయించుకున్నారు. ఉపాధ్యాయ వృత్తిలోకి రాకముందు వేణుగోపాల్ చిత్రకారుడు కావడంతో ముందుగా పాఠశాలను అందంగా తీర్చిదిద్దాలనుకున్నారు. సొంత డబ్బులతో పాఠశాలలోని తరగతి గదులతోపాటు పాఠశాలలోని అన్ని గోడలకు పూర్తిగా వివిధ రకాల చిత్రాలను వేసి వాటి ద్వారా విద్యార్థులకు బోధించారు. సులభంగా అర్థం కావడమే కాకుండా నేర్చుకోవడం సులువుగా ఉండటంతో విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకుంది. పాఠశాల ఆవరణ పూర్తిగా బొమ్మలతో నిండిపోయింది. పచ్చదనానికి కూడా ప్రాధాన్యం ఇవ్వడంతో పాఠశాలను స్వచ్ఛతగా మార్చి పరిశుభ్రంగా ఉంచడంతో గతేడాది స్వచ్ఛ పాఠశాలగా కూడా ఎంపికైంది.

పాఠశాలలో పూర్తిగా ఆంగ్లమాధ్యమం

నర్సింహుపల్లె ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి అయిదో తరగతి వరకు పూర్తిగా ఆంగ్ల మాధ్యమం కొనసాగిస్తున్నారు. ఒకటో తరగతి నుంచి అయిదో తరగతి వరకు 61 మంది విద్యార్థులు ఉండగా ఇందులో కేవలం అయిదో తరగతిలోని ఇద్దరు విద్యార్థులకు మాత్రమే తెలుగులో బోధన చేస్తుండగా మిగతా విద్యార్థులందరికీ ఆంగ్లమాధ్యమంలో పాఠాలు చెబుతున్నారు. ఇటీవల ప్రభుత్వం అంగన్‌వాడీ కార్యకర్తలను ఉపాధ్యాయులుగా మార్చి ప్రభుత్వ పాఠశాలల్లో విలీనం చేశారు. గ్రామంలోని నాలుగు అంగన్‌వాడీ కేంద్రాలను కూడా ఈ పాఠశాలలోనే కొనసాగుతున్నాయి. కేంద్రాలు విలీనం కావడంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతోపాటు అంగన్‌వాడీ చిన్నారులు మరో 46 మంది ఇందులో చేరారు. వీరికి కూడా ఆంగ్ల మాధ్యమంలోనే బోధన అందిస్తున్నారు.

ఉపాధ్యాయుడు ఆదర్శం

పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు గొడుగు మధుసూదన్ తన కూతురు శ్రీనిధి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఆదర్శంగా నిలిచారు. రెండేళ్లుగా కూతురును తన వెంట ప్రతి రోజు తీసుకువస్తుండటంతో గ్రామస్థులు కూడా కొంత మంది విద్యార్థులను పాఠశాలకు పంపిస్తున్నారు.

ఆదర్శంగా ఉండాలని చేర్పించా

-గొడుగు మధుసూదన్, ఉపాధ్యాయుడు



గ్రామంలోని పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరితే గ్రామస్థుల నుంచి వ్యతిరేక భావన ఏర్పడుతుంది. ముందుగా మన పిల్లలను పాఠశాలలో చేర్పించాలని భావించి కూతురును పాఠశాలలో చేర్పించా. అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలలో స్వేచ్ఛా వాతావరణంలో బోధన అందుతుంది. రెండేళ్లుగా ప్రభుత్వ పాఠశాలలోనే చదివిస్తున్నాను.

బొమ్మలతో నేర్చుకుంటున్నాం

- గోనే మాధవి, అయిదోతరగతి



పుస్తకాలతో కాకుండా బొమ్మలతో నేర్పించడంతో సులభంగా అర్థం చేసుకో గలుగుతున్నాం. పాఠశాలలో ఎక్కడా చూసిన బొమ్మలు ఉండటంతో నేర్చుకున్న వాటిని మర్చిపోకుండా ఉంటుంది. ప్రభుత్వ పాఠశాలలో కూడా ఆంగ్లమాధ్యమాన్ని ప్రారంభించడంతో వ్యయ భారం కూడా తగ్గింది. అంతేకాకుండా పాఠశాల ఆవరణలో ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకుంటున్నాం.

సులభంగా అర్థం చేసుకోగలుగుతారు

- మండలోజు వేణుగోపాల్, ప్రధానోపాధ్యాయుడు



విద్యార్థులకు ఎంత బోధన చేసిన అర్థం చేసుకోవడం కొంత ఇబ్బందిగా ఉంటుంది. అదే బొమ్మలతో పాఠాలు చెబితే సులభంగా అర్థమవుతుంది. ఇందుకు గోడలపైనే కాకుండా వివిధ రకాల బొమ్మలను తీసుకువచ్చి వారికి బోధన అందిస్తున్నాం. సొంతంగా బొమ్మలను తయారు చేయడం, బొమ్మలను గీయడం నేర్పిస్తున్నాం.

పాఠ్యాంశం.. నటరూపం

- ప్రదర్శన రూపంలో బోధనతో ప్రయోజనం
- వైజ్ఞానిక నాటకోత్సవాలకు సిద్ధమవుతున్న విద్యార్థులు


సైన్స్ పాఠ్యాంశాన్ని నాటకంగా వేస్తున్న విద్యార్థులు

జగిత్యాల పట్టణం, న్యూస్‌టుడే:

వెండితెరకు ముందు తరువాత కొన్నాళ్ల వరకు 'నాటిక' ఆబాల గోపాలాన్ని ఆకట్టుకున్న గొప్ప మాధ్యమం. ఇప్పటికీ వార్షికోత్సవాల్లో వివిధ వేదికలపైనా నాటికల ప్రదర్శన ప్రత్యేకతను సంతరించుకుంది. వీటిని నూతన ఆవిష్కరణలకు సోపానంగా వినియోగించుకోవాలని ఎస్‌సీఈఆర్టీ (స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ (ట్రెయినింగ్) భావించింది. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు సామాన్యశాస్త్రాల అధ్యయనంపై ఆసక్తి కలిగించేందుకు పలు ప్రయత్నాలు చేస్తున్నా ప్రభుత్వం తాజాగా మరో అవకాశం అందించనుంది. తరగతి గదిలో ఒకటికి రెండుసార్లు చెప్పిన పాఠాన్ని గుర్తుంచుకోని విద్యార్థులు ఒకసారి చూసిన సినిమాలోని సన్నివేశాన్ని బుర్రకెక్కించుకుని సమయం చిక్కినప్పుడల్లా అభినయిస్తారు. అభినయానికి ప్రాధాన్యం అలాంటిది. ఇది సైన్సు పరిశోధనలు, ఆవిష్కరణకు స్ఫూర్తినిస్తుందని భావించిన ప్రభుత్వం ఈ దిశగా అడుగులు వేస్తోంది.


పాఠ్యాంశ ప్రదర్శనలో విద్యార్థులు

తరగతి గదిలో ఉపన్యాస పద్ధతిలో చెప్పిన పాఠ్యాంశాలు విద్యార్థులకు ఒక పట్టాన అర్థంకావు. అదే పాఠ్యాంశాన్ని ప్రయోగ పూర్వకంగా, ప్రదర్శనాత్మకంగా బోధిస్తే విద్యార్థి జీవితాంతం మరచిపోడు. ఈ సూక్ష్మాన్ని గమనించిన కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో సామాన్య శాస్త్రాల పాఠ్యాంశాల విషయంలో నాటిక పోటీలు నిర్వహించనుంది. ఇందుకోసం జిల్లా సైన్సు క్లబ్‌ల సహకారం కోరింది. కార్యాచరణ ప్రణాళిక రచన అమలు కోసం తేదీలు నిర్వహణ కూడా పూర్తయింది. ఇక సామాన్యశాస్త్రాల ఉపాధ్యాయులు ఇందుకోసం శ్రమించడమే తరువాయి.

దక్షిణ భారత సైన్స్ డ్రామా ఉత్సవాలను నిర్వహించేందుకు బెంగళూరు కేంద్రంగా ఉన్న విశ్వేశ్వరాయ ఇండస్ట్రియల్ అండ్ టెక్నాలజికల్ మ్యూజియం దక్షిణ భారత స్థాయిలో రాష్ట్రస్థాయి సైన్సు నాటికల పోటీలు నిర్వహించనుంది. ఈ పోటీల్లో అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొనేలా చూడాలని రాష్ట్ర విద్యా పరిశోధక శిక్షణ మండలి ఆదేశించింది. సైన్సు నాటిక పోటీల గురించి జిల్లా సైన్సు కేంద్రం అధికారి బాజోజు శ్రీనివాస్ వెల్లడించిన వివరాలిలా ఉన్నాయి. సైన్సు పాఠ్యాంశాలను ఉపన్యాస పద్ధతిలో కాకుండా ప్రదర్శన రూపంలో బోధిస్తే ఫలవంతంగా ఉంటుందని ఎస్సీఈఆర్టీ భావిస్తోంది. ఇందులో భాగంగా విద్యార్థి పాఠశాల స్థాయిలో నేర్చుకున్న పాఠ్యాంశాన్ని నాటికరూపంలో ప్రదర్శించేందుకు వేదిక కల్పిస్తోంది. ప్రతిభ చూపిన జట్టుకు బహుమతి ఇవ్వడంతోపాటు జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేస్తారు. ప్రదర్శన వివరాలిలా ఉన్నాయి.

విజేతలకు బహుమతులు..



దక్షిణభారత స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొనే జట్లలో మొదటి రెండు స్థానాలు పొందిన జట్లను జాతీయస్థాయి పోటీలకు పంపిస్తారు. జాతీయస్థాయి పోటీలు వచ్చే ఏడాది జనవరిలో ముంబైలోని నెహ్రూ సైన్సు కేంద్రంలో జరుగుతాయి. సైన్సు డ్రామా ఫెస్టివల్ సెప్టెంబర్ మూడోవారం జిల్లా స్థాయిలో, అక్టోబర్ రెండోవారంలో రాష్ట్రస్థాయిలో, నవంబర్ మూడోవారం దక్షిణభారతస్థాయి, జనవరిలో జాతీయస్థాయిలో నిర్వహిస్తారు. జిల్లాలో సెప్టెంబర్ 10 లోపు విద్యార్థులు తమ నామినేషన్లు పంపించాలి. గ్రీన్ ఇండియా, స్వచ్ఛభారత్, డిజిటల్ ఇండియా, క్లీన్ ఆఫ్ రివర్స్ ఈ నాలుగు అంశాల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు తర్ఫీదునివ్వాలి.

పోటీల నిబంధనలు..

ప్రతి నాటిక 30 నిమిషాల వ్యవధి ఉండాలి. ఇందులో చెప్పదలుచుకున్న అంశాన్ని ప్రదర్శన రూపంలో వివరించాలి. వేదికను కేవలం అయిదు నిమిషాల వ్యవధిలో సిద్ధం చేసుకోవాలి. ప్రతి నాటికలో ఎనిమదికి మించి పాత్రలు ఉండకూడదు. మంచి శాస్త్రీయమైన సందేశాన్ని ఇవ్వాలి. ఆహార్యం, దుస్తులు, భాష సున్నితంగా ఉండాలి. సంగీతం, మూకాభినయం (మైమ్), నృత్యం సహా ప్రత్యేకంగా ఏదైనా ఏర్పాటు చేసుకుని ప్రదర్శనకు ఆద్యంతం రక్తి కట్టించాలి. సామాన్యశాస్త్రం అధ్యయనంపై ఆసక్తి కలిగించేలా ఈ విషయాలకు సంబంధించి మంచి సందేశం ఇవ్వాలి. భారత ప్రభుత్వ గుర్తింపు పొందిన ఏ భాషలోనైనా ప్రదర్శన ఇవ్వవచ్చు. కానీ ప్రదర్శన తాలూకు రాతప్రతిని ఆంగ్లం లేదా హిందీలో అనువాదం చేసి నిర్వాహకులు ముందుగానే అందించాలి. దీంతో న్యాయనిర్ణేతలకు భాషాపరమైన సమస్య రాదు.



అభినయంతో ఆకట్టుకోవాల్సిందే

న్యాయ నిర్ణయం ఇలా..

ఇందుకోసం సామాన్యశాస్త్రం అధ్యయనంలో మంచి పట్టున్నవారు న్యాయనిర్ణేతులగా వ్యవహరిస్తారు. నాటికలో సామాన్యశాస్త్రాల ప్రస్తావన ముఖ్యోద్దేశం కోసం 30 మార్కులు, ప్రదర్శనలో ఎలాంటి బెరకు, తడబాటు లేకపోవడం సహా చెప్పదల్చుకున్న అంశాన్ని సూటిగా ఆసక్తికరంగా ప్రదర్శిస్తే ఇందులో 50 మార్కులు. ప్రదర్శన ఏ మేరకు ప్రభావం చూపిందనే విషయమై మరో 20 మార్కులను కేటాయిస్తారు.

విద్యార్థుల ప్రతిభకు కొలమానం

- ఎస్.వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖాధికారి, జగిత్యాల

సైన్సు డ్రామా ఫెస్టివల్ విద్యార్థుల ప్రతిభకు కొలమానంగా చెప్పుకోవాలి. వినటం కంటే దృశ్యం ద్వారా విద్యార్థులు బాగా గుర్తుంచుకుంటారు. అందుకే ప్రభుత్వం కూడా పాఠశాలల్లో డిజిటల్ తరగతుల బోధనకు ప్రాధాన్యతనిస్తోంది. సామాన్య పాఠ్యాంశాలు నాటిక రూపంలో ప్రదర్శించడం వల్ల జాతీయ స్థాయిలో ప్రతిభను ఆవిష్కరించడమే కాకుండా విషయ అవగాహన మెరుగుపడుతుంది. సైన్సు డ్రామా ఫెస్టివల్‌లో విద్యార్థులు పాల్గొనే విధంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చొరవచూపాలి.

గిరిజన కెరటం


మౌనిక

డిగ్రీలో మూడేళ్లు వరుసగా బంగారు పతకాలు సాధించిన విద్యార్థిని

బీర్‌పూర్, న్యూస్‌టుడే: మారుమూల గ్రామం.. నిరుపేద కుటుంబం.. ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువు.. ఇలా ఎన్నో ప్రతికూలతలు ఆ విద్యార్థిని ప్రతిభను అడ్డుకోలేకపోయాయి. పట్టుదల.. ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగితే మార్కులు సాధించడం సులువేనని నిరూపించింది. డిగ్రీ చదువులో ప్రతి ఏడాది బంగారు పతకం సొంతం చేసుకుంటూ నేటి విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తోంది. బీర్‌పూర్ మండల కేంద్రానికి చెందిన ఆజ్మీర కళ, పున్నం నాయక్‌లు ఉన్న కొద్దిపాటి భూమిలో వ్యవసాయంతోపాటు కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కూతురు ఆజ్మీర మౌనిక ఉన్నత చదువులు చదివించాలని కష్టపడుతున్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా మౌనిక పాఠశాల స్థాయి నుంచే అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. బీర్‌పూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో పదోతరగతి చదివిన మౌనిక 9.3 జీపీఏ పాయింట్లు సాధించి మండల టాపర్‌గా నిలువగా, మళ్లీ బీర్‌పూర్ ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ చదివి బైపీసీ విభాగంలో 848 మార్కులు సాధించి కళాశాలలో స్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది. ప్రస్తుతం కరీంనగర్‌లోని ఎస్సారార్‌లో డిగ్రీ పూర్తి చేయగా మూడేళ్ల పాటు వరుసగా కళాశాలలో అత్యుత్తమ మార్కులు సాధించి బంగారు పతకాలు సాధించి ఆదర్శంగా నిలిచింది.

- డిగ్రీ ప్రథమ సంవత్సరం జంతుశాస్త్రంలో 86/100, ద్వితీయ సంవత్సరంలో 95/100, వృక్షశాస్త్రంలోనూ 86/100 మార్కులతో కళాశాలలో అత్యధిక మార్కులు సాధించడంతో బంగారు పతకాన్ని అందించారు. వరుసగా మూడేళ్లలో మొత్తం 1800 మార్కులకు గాను 1502 మార్కులు పొందింది. కళాశాల యాజమాన్యం ఆగస్టు 29న బంగారు పతకం అందించి సత్కరించింది.



కళాశాలలో జ్ఞాపిక తీసుకుంటున్న మౌనిక (పాత చిత్రం)

జగిత్యాల విద్యానగర్, న్యూస్‌టుడే:

కండలు పెంచేందుకు కష్ట పడాల్సిందే.. అందులోనూ పోటీల్లో రాణించాలంటే దృఢ సంకల్పం, క్రమశిక్షణగా వ్యాయామం చేయడం, అనుగుణంగా ఆహార నియమాలు పాటించడం మరింత అవసరం. కనీసం రోజుకు ఆరు గంటలు శ్రమించడం తప్పనిసరి కాగా, ఇందు కోసం రోజుకు రూ. వెయ్యి వెచ్చించాల్సిందే. ఇంత చేసినా క్రమపద్ధతిలో శరీర ఆకృతిని పెంపొందించుకోకుంటే పోటీల్లో వెనకబడక తప్పదు మరి. ఈ నేపథ్యంలో ఇన్ని అంశాలు ఇవి ఇమిడి ఉన్న దేహదారుఢ్య పోటీల్లో రాణిస్తున్న జగిత్యాల యువకులపై 'న్యూస్‌టుడే' కథనం.



కండల వీరులు

దేహదారుఢ్య పోటీల్లో రాణిస్తున్న యువకులు

వంద పోటీలు.. 95 పతకాలు!



కలెక్టర్, డాక్టర్ ఎ.శరత్ చేతుల మీదుగా పతకం అందుకుంటున్న విజేత రాజేశ్

జగిత్యాల పట్టణానికి చెందిన బోగ రాజేశ్‌కు దేహదారుఢ్యంపై బాల్యం నుంచి అమితమైన ఆసక్తి. తండ్రి రమేశ్ ప్రభుత్వ ఉద్యోగిగా పదవీ విరమణ పొందగా, తల్లి మల్లీశ్వరి గృహిణి. ఓపెన్ యూనివర్సిటీ ద్వారా డిగ్రీ చేసేందుకు సిద్ధమవుతున్న రాజేశ్ గత పన్నెండేళ్లుగా ఉదయం, సాయంత్రం 3 గంటల చొప్పున ప్రతి రోజు 6 గంటలు అకుంఠిత దీక్షతో జిమ్‌లో వ్యాయామం చేస్తూ పోటీలకు సన్నద్ధం అవుతున్నాడు. పోటీలో పాల్గొన్న ప్రతిసారి ముందు వరుసలో నిలిచి పతకం సాధిస్తుండగా, ఇప్పటి వరకు 100కు పైగా పోటీల్లో పాల్గొన్న రాజేశ్ 70 వరకు బంగారు పతకాలు, మరో 25 వెండి పతకాలను తన ఖాతాలో వేసుకున్నాడు. ఒకసారి మిస్టర్ తెలంగాణాగా నిలవడంతో పాటు, అయిదు సార్లు టోర్నీ ఛాంపియన్‌గా సాధించడం విశేషం. మిస్టర్ ఇండియాగా నిలిచి జాతీయ స్థాయిలో రాణిస్తానని ఆత్మవిశ్వాసం వ్యక్తం చేస్తున్నాడు.

అన్నయ్యే నాకు మార్గదర్శకం



జగిత్యాల పట్టణానికి చెందిన బోగ రాకేశ్ తన సోదరుడు రాజేశ్ స్ఫూర్తితో దేహదారుఢ్యం పోటీల్లో పాల్గొంటూ రాణిస్తున్నాడు. తండ్రి రమేశ్ ప్రభుత్వ ఉద్యోగిగా పదవీ విరమణ పొందగా, తల్లి మల్లీశ్వరి గృహిణి. సివిల్ డిప్లొమా పూర్తి చేసిన రాకేశ్ గత అయిదేళ్లుగా నిత్యం ఆరు గంటలు వ్యాయామం చేస్తూ శరీర ఆకృతి కోసం సాధన చేస్తున్నాడు. సోదరుని వద్ద మెలకువలు నేర్చుకుంటూ పోటీల్లో పాల్గొంటున్నాడు. ఇప్పటి వరకు 50కి పైగా పోటీల్లో పాల్గొనగా, రాష్ట్ర స్థాయిలో బంగారు, వెండి పతకాలు, జిల్లా స్థాయి పోటీల్లో బంగారు, వెండి పతకాలు సాధించాడు. మిస్టర్ తెలంగాణ పోటీల్లో విజేతగా నిలువడంతో పాటు, జాతీయ స్థాయిలో రాణించడం లక్ష్యమని పేర్కొన్నాడు.

ఫిట్‌నెస్ కోసమే వ్యాయామం



జగిత్యాల పట్టణానికి చెందిన జి.లక్ష్మణ్ దేహదారుఢ్యంపై మక్కువ పెంచుకుని దానినే వృత్తి, ప్రవృత్తిగా మార్చుకున్నాడు. జిమ్ నిర్వహణలో తనదైన తీరులో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడంతో పాటు, పోటీల్లో రాణిస్తున్నాడు. తండ్రి విష్ణు రైతు కాగా, తల్లి రాధ గృహిణిగా కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తోంది. గత పదకొండేళ్లుగా వ్యాయామం చేస్తున్న లక్ష్మణ్, శిక్షకుని మార్గదర్శనంలో మెలకువలపై పట్టు సాధిస్తూ పోటీల్లో పాల్గొంటున్నాడు. ఇప్పటి వరకు ఎనిమిది సార్లు పోటీల్లో పాల్గొనగా, ఒకసారి బంగారు పతకం సాధించడంతో పాటు, మరోసారి మిస్టర్ తెలంగాణగా నిలిచి ప్రతిభను చాటుకున్నాడు. జిమ్ నిర్వహణలో హైదరాబాద్‌లో శిక్షణ పొంది విద్యార్థులకు శిక్షకునిగా వ్యవహరిస్తూ ఉపాధి పొందుతున్నాడు.

మోడల్‌గా గుర్తింపు సాధిస్తా..



జగిత్యాల పట్టణానికి చెందిన పి.ఆకాశ్‌కు చిన్ననాటి నుంచే దేహదారుఢ్యంపై మక్కువ. తండ్రి దూరం కాగా, తల్లి లక్ష్మి గృహిణిగా కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తోంది. ఇంటర్మీడియట్ పూర్తి చేయడంతో పాటు, కుటుంబం గడవడానికి సాయం పడుతూ వ్యాయామంపై దృష్టి సారించాడు. గత మూడేళ్లుగా క్రమం తప్పకుండా ప్రతి నిత్యం ఆరు గంటల పాటు క్రమ ఆకృతిలో కండలు పెంచేందుకు శ్రమిస్తున్నాడు. శిక్షకుని ప్రోత్సాహంతో మెలకువలు తెలుసుకుని సాధన చేస్తూ పోటీల్లో పాల్గొంటున్నాడు. ఇప్పటి వరకు పదికి పైగా రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో పోటీల్లో పాల్గొన్నాడు. రాష్ట్ర పోటీల్లో రెండో స్థానంలో నిలిచి వెండి పతకం సాధించడంతో పాటు, జిల్లా స్థాయిలో బంగారు పతకం తన ఖాతాలో వేసుకున్నాడు. ఫిట్‌నెస్ మోడల్‌గా నిలవడమే లక్ష్యమని పేర్కొన్నాడు.

నిధులున్నా.. పనులు సున్నా

ప్ర'గతి' తప్పిన ఆర్టీసీ
మంత్రులు చెప్పినా తీరుమారని అధికారులు





మరమ్మతులు చేపట్టాల్సిన కరీంనగర్ బస్టాండు ప్రాంగణం

"పనులు కేవలం ఆరు నెలల్లోపు జరగాలి.. పాత గుత్తేదార్లకు కాకుండా కొత్తవారికి అవకాశం ఇవ్వండి.. ఆలస్యం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి"

- నెల కిందట సమావేశం సందర్భంగా మంత్రి ఈటల చెప్పిన మాటలివీ..

న్యూస్‌టుడే, కరీంనగర్ రవాణా విభాగం

సాక్ష్యాత్తు జిల్లా మంత్రి ఈటల రాజేందర్ ఆదేశించినా అధికారులకు పెడచెవిన పెడుతున్నారు.. కేవలం గోదావరిఖని బస్టాండ్ మినహాయిస్తే.. మిగతా ఎక్కడా పనులకు మోక్షం కలగడం లేదు. ఆర్టీసీకి నిధులివ్వండని స్వయానా ఆ శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి శాసన సభ్యులకు లేఖ రాసినా స్పందించ లేదు. అసలే నష్టాల్లో ఉన్న ఆర్టీసీని పట్టించుకునే దిక్కు లేదు.. అయితే, స్వయానా ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ స్పందించి ఆరు నెలల కిందట రూ.10 కోట్ల నిధులు కేటాయించినా పనులు చేయడంలో అధికారులు వెనకడుగేస్తున్నారు. గతంలో నిధులు లేక ఖాళీగా కూర్చుంటే.. ఇప్పుడు నిధులున్నా వారు ఆడిందే ఆటగా మారింది. మంత్రి నిధులివ్వడమే కాకుండా రవాణా శాఖ మంత్రిని రప్పించి ఆయనతో శాఖా పరంగా మరో రూ.4 కోట్లు మంజూరు చేయించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 14 బస్టాండ్‌లకు రూ.10 కోట్ల నిధులు కేటాయిస్తే అందులో కేవలం ఒక్క గోదావరిఖని బస్టాండులోనే పనులు తుది దశకు చేరుకోగా.. మిగతా 13 బస్టాండుల్లో పనులు నేటికీ ప్రారంభం కాకపోవడం శోచనీయం.. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకుంటే పనుల్లో పురోగతి ఉండనుంది.

బస్టాండుల వారీగా..

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని బస్టాండ్‌ల అభివృద్ధికి మొత్తం రూ.10 కోట్లు నిధులు కేటాయించారు. ఇందులో మరో రూ.4 కోట్లు అదనంగా కరీంనగర్ జిల్లా బస్టాండు అభివృద్ధికి శాఖాపరంగా కేటాయించారు. ఇందులో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని బస్టాండుల ఆధునికీకరణ కోసం చొప్పదండి, హుజురాబాద్, జమ్మికుంట, కరీంనగర్, మానకొండూరు, కేశవపట్నం, పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని, సిరిసిల్ల, ఎల్లారెడ్డిపేట, వేములవాడ, హుస్నాబాద్‌లకు కేటాయించారు. ఇందులో కేవలం పనులు ప్రారంభమైంది కేవలం గోధావరిఖని, కరీంనగర్ జిల్లా బస్టాండ్‌లోనే.. ఇందులో గోదావరిఖని బస్టాండ్ ఆధునికీకరణ తుది దశకు చేరగా.. కరీంనగర్ జిల్లా బస్టాండు కేవలం రూ.5 లక్షలతో ఎలక్ట్రికల్ పనులు కూడా చేయలేదు.

ఎందుకింత నిర్లక్ష్యం..?

ఉమ్మడి కరీంనగర్ జిల్లా బస్టాండ్ రాష్ట్రంలోనే రెండోది.. నిత్యం ఇక్కడి నుంచి లక్షలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. అయితే ఇక్కడ సమస్యలు కుప్పలు తెప్పలుగా ఉన్నాయి. సాక్ష్యాత్తు మంత్రులు వచ్చి శంకుస్థాపన చేసినా మోక్షం కలగకపోవడం విచారకరం. ఇతర గ్రామాలకు రాకపోకలు సాగించడానికి కరీంనగర్ జిల్లా బస్టాండ్‌కి వచ్చిన ప్రయాణికులు సమస్యలతో సతమతమవుతున్నారు. పరిశుభ్రంగా లేకపోవడం, మూత్రశాలలు సరిగా శుభ్రపర్చకపోవడం, పలు భవనాలు పెచ్చులూడి ఎప్పుడు ఊడిపోతాయో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపాటి గోదావరిఖని బస్టాండును ఆధునికీకరణ చేసిన అధికారులు జిల్లా బస్టాండు విషయంలో నిర్లక్ష్యం చూపడం గమనార్హం. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం లేకుండా పనిచేస్తే రూ.4 కోట్ల 48 లక్షలతో బస్టాండ్ పూర్తిస్థాయిలో ఆధునికీకరణ చెందనుంది.



కరీంనగర్ బస్టాండ్



గోదావరిఖని బస్టాండ్

గుత్తేదారుల నిర్లక్ష్యం

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పనులకు టెండర్లు దక్కించుకున్న పలువురు గుత్తేదారులు పనులు ప్రారంభించడం లేదు. తక్కువ ధరకు టెండర్లు దక్కించుకోవడంతో పాటు ఒక్క గుత్తేదారే పలు పనులకు టేండర్ వేయడం వలన పనులలో ఆలస్యం అవుతున్నట్లు తెలుస్తుంది. అధికారుల లెక్కల ప్రకారం ఇప్పటికి కేవలం రూ.3కోట్ల 50లక్షలు పనులు జరుగుతుండగా అందులో కేవలం రూ. కోటితో పనులు పూర్థయినట్లు అధికారులు చెప్తున్నారు. మిగత రూ.9కోట్ల పనులు ఎప్పుడు పూర్థవుతాయో అధికారులకే తెలియాలి మరీ.

ఛైర్మన్ నియోజకవర్గంపై మమకారం

కనీసం ఆర్టీసీ ఛైర్మన్ సోమారపు సత్యనారాయణ నియోజకవర్గంలోనైనా బస్టాండ్ అభివృద్ధి పనులు చివరిదశకు చేరుకున్నాయి. అయితే మిగతా బస్టాండుల్లో పూర్తి కాకపోవడం విమర్శలకు తావిస్తోంది. అన్ని డిపోల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి పనులపై ఆర్టీసీ ఛైర్మన్ సమీక్ష చేయాల్సిన అవసరం ఉంది. అప్పుడే పనుల్లో కదలిక వస్తుంది.

త్వరలోనే ప్రారంభిస్తాం

-లక్ష్మణ్, డీఈ, ఆర్టీసీ

రూ.10 కోట్ల ప్రత్యేక నిధులతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పనులు జరుగుతున్నాయి. జిల్లా బస్టాండ్‌కి రూ.48లక్షలు కేటాయించాం. ఇందులో రూ.5లక్షలతో విద్యుత్తుత పనులు జరుగుతున్నాయి. మిగతా రూ.43 లక్షలతో సీసీ రహదారి పనులు త్వరలోనే ప్రారంభిస్తాం. జిల్లా బస్టాండ్ ఆధునికీకరణకు శాఖాపరంగా మంజూరైన రూ.4 కోట్ల పనుల దస్త్రం ఆర్టీసీ ప్రధాన కార్యాలయంలోనే ఉంది.

గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి : మంత్రి ఈటల





మాట్లాడుతున్న మంత్రి ఈటల; పోటీల్లో తలపడుతున్న యువకులు

కరీంనగర్ క్రీడా విభాగం, న్యూస్‌టుడే : చిన్నతనంలో నేర్చుకున్న గ్రామీణ క్రీడలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం ఎరుకుల విద్యార్థి, యువజన సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను అంబేడ్కర్ స్టేడియంలో నిర్వహించారు. ఈ పోటీలను మంత్రి ప్రారంభించి మాట్లాడారు. రెండుతరాల వారు కుల వృత్తి జీవనంపైనే ఆధారపడ్డారని, నేటితరం యువత కులవృత్తిని బతికించుకుంటూ, చదువుపై దృష్టి సారించాలని చెప్పారు. గతంలో ఈ కులవృత్తి వారిని చిన్నచూపుగా చూసిన వారే, నేడు ఉన్నత స్థాయిలో ఉండడంతో గౌరవిస్తున్నారని చెప్పారు. ఎరుకుల కుల చైతన్యం కోసం మొదటిసారి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని, జిల్లా కేంద్రంలో ఎరుకుల కుల సంఘానికి కమ్యూనిటీ హాల్ కోసం తమవంతుగా సహకారం అందిస్తామన్నారు. గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకు తనవంతుగా నిరంతరం సాయపడుతానని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తెలిపారు. పోటీల్లో తలపడేందుకు మొత్తం 21 జట్లు తమ పేర్లను నమోదు చేసుకొన్నాయి. రెండు రోజుల పాటు జరిగే పోటీలు గురువారంతో ముగుస్తాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, డీవైఎస్‌వో అశోక్‌కుమార్, కార్పొరేటర్ వై.సునీల్‌రావు, ఇల్లంతకుంట జడ్పీటీసీ సిద్దం వేణు, ఎరుకుల సంఘం జిల్లా అధ్యక్షుడు సమ్మయ్య, యువజన, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కెమసారం తిరుపతి తదితరులు ఉన్నారు.

పూర్తిస్థాయి వైద్య సిబ్బందిని నియమించాలని ధర్నా



ప్రభుత్వ ఆసుపత్రి ముందు ధర్నా చేస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు

చైతన్యపురి, న్యూస్‌టుడే : కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పూర్తి స్థాయి వైద్య సిబ్బందిని నియమించాలని కోరుతూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డీవైఎఫ్ఐ) ఆధ్వర్యంలో బుధవారం ఆసుపత్రి ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి జి.తిరుపతి మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లా ఆసుపత్రిలో 100 మంది వైద్యులు, 300 మంది నర్సులు ఉండాల్సి ఉండగా.. కేవలం 25 మంది వైద్యులు, 70 మంది నర్సులు ఉండటంతో రోగులకు సకాలంలో వైద్యసేవలు అందక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఖాళీలను భర్తీ చేయడంతో పాటు ఉన్న వైద్యులు సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ధర్నా అనంతరం ఆసుపత్రి ఆర్‌యంవో శ్రీధర్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సూర్యనాయక్, రమేష్, వినోద్, నరేష్, సురేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తక ప్రపంచంలో విహరిద్దామా..!

రేపటి నుంచి 11 రోజుల పాటు పుస్తక ప్రదర్శనలు



పుస్తక ప్రదర్శన స్టాళ్లు

కరీంనగర్ సాంస్కృతికం, న్యూస్‌టుడే : జిల్లా కేంద్రం.. విభిన్న పుస్తకాల ప్రదర్శనకు వేదిక కాబోతోంది.. కరీంనగర్ శ్రీ రాజరాజేశ్వర కల్యాణ మండపంలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు తమ పుస్తకాలను ప్రదర్శించనున్నారు. ప్రపంచ వికాసాన్ని ఇక్కడికి తీసుకొస్తున్నట్లే.. అందకనుగుణంగా ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. ఇది ఒక రకంగా పుస్తక ప్రియులకు పండుగే.. రోజూ మధ్యాహ్నం 12.30 గంటల నుంచి రాత్రి 8.30 వరకు ఈ పుస్తక ప్రపంచంలో విహరించవచ్చు.. ఇందులో సినారె సాహిత్య వేదికను ఏర్పాటు చేస్తున్నారు. సెప్టెంబర్ 1న అంటే శుక్రవారం సాయంత్రం 4 గంటలకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్, తెలంగాణ సాహిత్య అకాడమీ ఛైర్మన్ నందిని సిధారెడ్డిలతో పాటు జిల్లా ప్రజాప్రతినిధులు ప్రారంభోత్సవం చేయనున్నారు.

ఇదో అరుదైన అవకాశం : పుస్తక ప్రదర్శనలు అనేది పెద్దపెద్ద నగరాలకే పరిమితమయ్యేవి.. కరీంనగర్‌లో మొదటిసారి పెట్టడంతో ఎన్నో రకాల పుస్తకాలు చూడటమే కాదు.. కొన్నింటిని భద్రపర్చుకునే అవకాశం ఉంది. ముఖ్యంగా పాఠశాల, కళాశాల, నిరుద్యోగులు, ఉపాధ్యాయులు, పుస్తక ప్రేమికులకు కావాల్సిన పుస్తకాలు అందుబాటులో ఉండే అవకాశం ఉంది. 11 రోజులు తల్లిదండ్రులు తమ పిల్లలను తీసుకొని వచ్చి ఈ పుస్తక ప్రపంచాన్ని పరిచయడం చేయడంతో ఇన్ని రకాల పుస్తకాలను తెలుసుకునే అవకాశం ఉంటుంది.. విజ్ఞానం, సాహిత్యం, ఆధ్యాత్మికం ఇలా ఎన్నో వైజ్ఞానిక అంశాలకు సంబంధించిన పుస్తకాలు చూసే అవకాశం ఉంటుంది. అలాగే రోజూ సినారే సాహిత్య వేదిక మీద ఏదో ఒక సాహిత్య కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో పుస్తకావిష్కరణలు, పుస్తక సమీక్షలు, చర్చలు, పురస్కారాలు, ఇలా ఎన్నో కార్యక్రమాలకు ఇది వేదిక కాబోతోంది.


జాతీయపతాకంతో సీఐ ప్రశాంత్‌రెడ్డి

మది నిండుగా.. దేశభక్తి మెండుగా..

తెల్లారితే నిత్య 'జనగణమన'ం

జాతీయత భావం పెంపొందించడానికి పోలీసుల కృషి


కొత్తపల్లి రోడ్డుపై జనగణమన గీతాలాపనలో పాల్గొన్న స్థానికులు

కార్మికులు, కూలీలు, కర్షకులు, వ్యాపారులు, చిన్నారులు, ఉద్యోగులు, వలంటీర్లు ఇలా ప్రతి ఒక్కరిలోనూ జాతీయతా భావం మది నిండుగా వెల్లువిరుస్తుంది. కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ దేశభక్తిని చాటేందుకు తెల్లారితే చాలు నిత్యం జనగణమన జాతీయ గీతాన్ని ఆలాపిస్తున్నారు. పోలీసుల సహకారంతో చేపడుతున్న ఈ కార్యక్రమంలో పట్టణవాసులతోపాటు వివిధ పనులపై జమ్మికుంటకు వచ్చిన వారు సైతం ఇందులో పాలొనడం విశేషం.

–జమ్మికుంట, న్యూస్‌టుడే

జమ్మికుంటలో దేశభక్తి చాటుతూ ఉదయమే భారత మాతకు జైజైలు..బంగారు భూమికి జైజైలు..గాంధీ పుట్టిన దేశం..రఘురాముడు ఏలిన రాజ్యం... ఇలా స్వాతంత్ర్యం సిద్ధించేందుకు పోరాడిన మహాత్ములను స్మరిస్తూ గేయాలను మైక్‌ల ద్వారా ప్రసారం చేస్తున్నారు. తద్వారా నాటి స్మృతులను గుర్తుచేస్తున్నారు. అనంతరం ఉదయం 8 గంటలకు జనగణమన గేయాన్ని మైక్‌లో ప్రసారం చేస్తున్నారు. ఈ సమయంలో ఎక్కడి వారు అక్కడే నిలబడి జాతీయ జెండాకు వందనం చేస్తూనే జనగణమన గేయాన్ని ఆలాపిస్తున్నారు. ఇందు కోసం నగరంలో ఎక్కడికక్కడ మైకులను ఏర్పాటు చేశారు. జనగణమనకు సంబంధించి ఫ్లెక్సీలను పోలీసులు పెట్టించారు. చిరువ్యాపారాలు చేసే వారు, బస్సుల్లో వచ్చే వారు, విద్యార్థులు, పలు పనులకు వెళ్లే వారు ఇలా ప్రతి ఒక్కరు నిత్యం జనగణమన గేయాలాపనలో తాము సైతం అంటూ స్వచ్ఛందంగా పాల్గొంటున్నారు. తరవాత ఎవరి విధుల్లో వారు నిమగ్నం అవుతున్నారు. పంద్రాగస్టు నుంచి జమ్మికుంటలో ఆరంభించిన నిత్య జనగణమన గేయాలాపన పదిహేను రోజులుగా సాగుతుంది. జిల్లాలో వ్యాపార కేంద్రమైన జమ్మికుంట ఠాణాగా అన్ని హంగులతో ఆధునికీకరించారు. అదేవిధంగా పట్టణంలో 61 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నిత్యం నిఘా నేత్రాల పర్యవేక్షణ జరుగుతుంది. ఇదే సమయంలో స్థానికుల్లో దేశభక్తి, జాతీయతను పెంపొందించడానికి స్థానిక సీఐ ఆధ్వర్యంలో చేపట్టిన నిత్య జనగణమన ఆలాపనకు మంచి స్పందన వస్తుంది.


మేము సైతం అంటూ వృద్ధులు


పంద్రాగస్టు నుంచి...

పంద్రాగస్టు నుంచి జమ్మికుంటలో పోలీసుల సహకారంతో ఏర్పాటు చేసిన మైక్‌ల ద్వారా ఉదయం 8 గంటలకు జనగణమన గేయాలాపన ప్రసారానికి ముందే దేశభక్తి గేయాలను ప్రసారం చేస్తున్నారు. సీఐ నిత్య జనగణమన, దేశభక్తి స్ఫురించే ప్రసంగం తర్వాత జాతీయ గీతం జనగణమన మైక్‌ల ద్వారా ప్రసారం చేస్తున్నారు. గీతాలాపన సమయంలో పనులకు వెళ్లే స్థానికులు ఎక్కడి వారు అక్కడే నిలబడి జాతీయ గీతాలాపన చేస్తున్నారు. అనంతరం వారి విధులను ఆరంభిస్తున్నారు. ఇందుకు గాను స్థానిక కూడళ్లు వద్ద పోలీసులు, వలంటీర్లు స్వచ్ఛందంగా పాల్గొనడం గమనార్హం. కొత్తపల్లి కూడలి వద్ద, స్థానిక కూడళ్లు, రహదారులు, వీధుల్లోనూ నిత్య జనగణమనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుతున్నారు. వృద్ధులు, చిరు వ్యాపారులు, కార్మికులు, విద్యార్థులు, విద్యా సంస్థల ప్రతినిధులు, మహిళలు, ప్రయాణికులు, డ్రైవర్లు, ఇలా ప్రతి ఒక్కరు జనగణమనలో పాలు పంచుకుంటున్నారు. నిత్య జనగణమనతో పలువురిలో మార్పు వస్తుందని స్థానికులు పేర్కొంటున్నారు.



ప్రశాంతత పెరిగింది - రావికంటి రాజు, వ్యాపారి

నిత్య జనగణమనతో స్థానికుల్లో మార్పు కన్పిస్తుంది. నిత్యం దేశభక్తి గేయాలతో స్వాతంత్ర్యం సిద్ధించేందుకు పోరాడిన వారిని స్మరిస్తున్నారు. ఉదయం 8 గంటలకే ఆరంభించే జనగణమనకు మంచి స్పందన వస్తుంది. చిరు వ్యాపారులతోపాటు ఏ పనిలో ఉన్నా పాల్గొనటం విశేషం. దేశభక్తి, జనగణమనతో ప్రశాంతత లభిస్తుంది. ప్రతి ఒక్కరికి దేశంపై మమకారం పెరిగింది. నేరాలు చేయాలనే వారిలో మార్పు రావటానికి జనగణమనతో మార్పు వస్తుంది. సానిక సీఐ నిత్యం ఒక కూడలి వద్ద జనగణమన ఆలాపనలో పాల్గొని చైతన్య పరుస్తున్నారు.



మంచి స్పందన వస్తుంది

దొనకొండ మల్లారెడ్డి, వ్యాపారి, జమ్మికుంట

ఉదయం 8 గంటలు కాగానే కూడళ్ల వద్ద నిల్చోని జనగణమన ఆలాపన, పతాక వందనం చేయటం స్థానికులకు అలవాటు అవుతుంది. గ్రామీణ ప్రాంతాలకు కేంద్రంగా ఉన్న జమ్మికుంటకు పలు పనుల కోసం గ్రామీణ ప్రాంతాల వారు నిత్యం రాకపోకలు సాగిస్తున్నారు. ఉదయం వచ్చే ప్రయాణికులు జనగణమన ఆలాపనలో పాల్గొనటం విశేషం.



పల్లెల్లోనూ ప్రారంభిస్తాం

పి.ప్రశాంత్‌రెడ్డి, సీఐ, జమ్మికుంట

నిత్య జనగణమనకు శతశాతం ప్రజా స్పందన కన్పిస్తుంది. స్థానికులు, చిరువ్యాపారులు, విద్యార్థులు, యువత, విద్యాసంస్థలు, వైద్యులు, ప్రయాణికులు, పలు వృత్తులు చేసే వారు ఉత్సాహంగా పాల్గొనటం తృప్తిని ఇస్తుంది. జాతీయ గీతాలాపనతో నేర ప్రవృత్తి, ఒకరికి అన్యాయం చేయాలనే ఆలోచన రాకుండా ఉంటుంది. విద్యార్థులు, తల్లులు, పిల్లాపాపలతో పాలుపంచుకుంటున్నారు. పోలీసుంటే ప్రేమ, అభిమానం, మనమంతా ఒక్కటే అనే భావన పలువురిలో కలుగుతుంది. ఆబాది జమ్మికుంట, రామన్నపల్లి, ధర్మారంలో త్వరలోనే ఆరంభించేందుకు సహకరిస్తాం.

వైఫల్యాలు బయటకు వస్తాయని సమావేశం వాయిదా

సీఎల్పీ ఉపనేత జీవన్‌రెడ్డి విమర్శ

సారంగాపూర్, న్యూస్‌టుడే: ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించే జడ్పీ సమావేశంలో కేవలం రెండు అంశాలను మాత్రమే చర్చించి మిగతా 30అంశాలను చర్చించకుండా వాయిదా వేయడం ప్రభుత్వ వైఫల్యాలు బయటకు వచ్చి ప్రజల్లో చర్చ జరుగుతుందనే సమావేశాన్ని అర్ధంతరంగా వాయిదా వేశారని సీఎల్పీ ఉపనేత జీవన్‌రెడ్డి విమర్శించారు. బుధవారం సారంగాపూర్ మండలంలోని రేచపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... స్థానిక సంస్థలకు నిధుల కొరతతో గ్రామాల్లో ప్రజాప్రతినిధులు ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేక ప్రజల్లో తిరగలేని పరిస్థితి నెలకొనగా కనీసం సమస్యల పైనైనా చర్చించేందుకు మూడు నెలలుగా ఎదురు చూస్తే వారికి సమస్యలపై చర్చించకుండా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో నిర్వహించే భగీరథ సమావేశం కోసం వాయిదా వేయడం అర్థరహితమన్నారు. నిబంధనలకు అనుగుణంగా తప్పకుండా మూడు నెలలకోసారి జిల్లా పరిషత్తు సమావేశం నిర్వహించాల్సి ఉంటుందని, అదే మిషన్ భగీరథపై నిర్వహించే సమావేశానికి అలాంటి నిబంధనలు ఏవీ లేకున్నా అంత ప్రాముఖ్యత ఇవ్వడం చూస్తే ప్రజల సమస్యలపై ప్రభుత్వానికి ఏ మేర చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందన్నారు. సీనరేజీ, తలసరి ఆదాయం, స్టాంప్ డ్యూటీ, ఎంఎన్‌పీ గ్రాంట్ నిధులు విడుదల చేయడంలేదని, కేంద్రం నుంచి వచ్చే నిధులను కూడా రాష్ట్రం ప్రభుత్వం ఖాతాల్లో జమ చేసుకుని నిధులు విడుదలలో జాప్యం చేస్తుందని విమర్శించారు. జిల్లా పరిషత్తు ఛైర్‌పర్సన్ రాష్ట్రం నుంచి వచ్చే నిధుల కోసం పోరాటం చేయకుండా కేంద్ర నిధుల కోసం పోరాటం చేస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా ఈ సమావేశంలో జడ్పీటీసీ సభ్యురాలు భూక్య సరళ, సారంగాపూర్, జగిత్యాల మండల ఉపాధ్యక్షులు కోండ్ర రాంచందర్‌రెడ్డి, గంగం మహేష్, ఇబ్రహీం, గుడిసె జితేందర్, మోత్కూరి ప్రసాద్, కొయ్యడి మహిపాల్‌రెడ్డి, కర్నె నర్సింహారెడ్డి, ఆసాది రాజం, తదితరులు పాల్గొన్నారు.


జడ్పీ సమావేశంలో చర్చించే ఎజెండా అంశాల పత్రాలను చూపిస్తున్న జీవన్‌రెడ్డి

రాష్ట్రంలో సామాన్యులకు రక్షణ కరవైంది

తెలంగాణ ప్రజాసంఘాల ఐకాస అధ్యక్షుడు గజ్జెల కాంతం

వెల్గటూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రజాస్వామ్యం స్థానంలో పోలీసు రాజ్యం కొనసాగుతుండటంతో సామాన్యులకు రక్షణ కరవైందని తెలంగాణ ప్రజాసంఘాల ఐకాస అధ్యక్షులు గజ్జెల కాంతం ఆరోపించారు. వెల్గటూరు మండలం ఎండపల్లిలో ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన ఏఈఈ శ్రీకాంత్ కుటుంబాన్ని బుధవారం ఆయన పరామర్శించారు. అనంతరం వెల్గటూరులో విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటివరకు ఏ ప్రభుత్వాలు కూడా హక్కులను కాలరాయలేదన్నారు. అన్ని వర్గాల ప్రజలు, 1100 మంది అమరుల త్యాగాల ఫలితంతోనే తెలంగాణ ఏర్పడిందని, ఇది ఎవరి ఒక్కరి సొత్తుకాదని పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే మేలు జరుగుతుందనుకుంటే దాడులు పెరిగాయన్నారు. దళితులపై పాలకులు ఉక్కు పాదం మోపుతున్నారని ఆరోపించారు. ఏఈఈ దేవి శ్రీకాంత్‌ను ఈఈ రఘువీరా రెడ్డి కులం పేరిట దూషిస్తూ వేధింపులకు పాల్పడటంతోనే బలవన్మరణానికి పాల్పడ్డారన్నారు. ఈఈ, ఈఎన్‌సీలపై ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీలను, ఉద్యోగులను అణిచివేసే ధోరణిలో ఉందన్నారు. ఈఈపై చర్య విషయమై జిల్లా ఎస్పీతో మాట్లాడితే ఏమీ తెలియనట్లు జవాబివ్వడం శోచనీయమన్నారు. ఈ విషయమై ఎస్సీ, ఎస్టీ ప్రజాప్రతినిధులు స్పందించాలని సత్యం డిమాండ్ చేశారు. మంథనిలో మధు, బొంపల్లి, నేరెళ్ల తదితర ఘటనల్లో దళితులపై జరిగిన దాడులు బాధాకరమన్నారు. శ్రీకాంత్ ఆత్మహత్య విషయాన్ని డీజీపీ, ముఖ్య కార్యదర్శి, ఎస్సీ, ఎస్టీ జాతీయ కమిషన్, రాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్లామన్నారు. రఘువీరారెడ్డిని ఉద్యోగం నుంచి తొలగించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, శ్రీకాంత్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగంతో పాటు, కుటుంబానికి రూ.50లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి సురేందర్‌సన్ని, మల్లేశం, అజయ్, మహేశ్, చొప్పదండి బుచ్చిలింగం తదితరులు పాల్గొన్నారు.


ఎండపల్లిలో శ్రీకాంత్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న కాంతం

ప్రతిభ

Junior Inter
STUDY PLAN
Zoology

Generally, the aim of a student joined in Intermediate Bi. P. group is to secure a seat in a reputed Medical College to study M.B.,B.S. or other allied Medical Course. To get a seat in M.B.,B.S. one has to face the National Eligibility Entrance Test (NEET) and secure a good rank. Hence, while preparing for Intermediate Public Examination (IPE), critical, analytical and planned study is required.

Tips to tap good score...

In IPE, the Zoology Paper is for 60 marks. Out of the 60 marks, 20 marks are allocated for Very Short Answer Questions [VSAQ : 10 questions × 2 marks], 24 marks are allotted for Short Answer Questions [SAQ : 6 questions × 4 marks] and 16 marks for Long Answer Questions [LAQ : 2 questions × 8 marks]. The syllabus of Zoology is divided into 8 Units. Weightage (approximate) of Marks for each unit is given below:

S. No.	Unit	Marks Allocated
I	Diversity of Living World	06
II	Structural Organisation in Animals	10
III	Animal Diversity - I (Nonchordates)	06
IV	Animal Diversity - II (Chordates)	06
V	Locomotion and Reproduction in Protozoans	08
VI	Biology in Human Welfare	14
VII	*Periplaneta americana* (Type Study)	12
VIII	Ecology and Environment	14

- As there is no choice for VSAQ, all questions should be answered. To answer these questions, all topics are to be understood clearly, read thoroughly and remember the subject matter. Answer for these questions must be direct and brief. For example...

Q. A person is suffering from bowel irregularity and abdominal pain. His stools contains blood and mucus. Based on these symptoms, name the disease and the causative organism.

Ans. a. Disease : Intestinal amoebiasis / Amoebic dysentery.

b. Causative organism: *Entamoeba histolytica*

- Eight SAQ will be given. One has to answer any six in 15-20 lines each. Some questions are related to drawing the diagram and labelling also. Answer for some SAQ may not be in 20 lines and for some, it may be more than 20 lines. Hence, do not count the number of lines. Write the perfect and complete answer. If diagram is asked, draw it with a sharply pointed pencil and label the parts towards right side. If space is not sufficient, write on left side also. Generally diagrams are asked from the units II and VII.
- Regarding LAQ, three questions will be given. You have to answer any two which are familiar to you. Each answer should be in 45-60 lines. Illustrations are also necessary for these questions. This type of questions are selected from the units II, VI, VII and VIII.

Important...

- *Generally for IPE, the questions for public examination are selected from the list of questions given at the end of each unit of BIE / Telugu Akademi Text Book.*
- *While preparing a unit, first read LAQ. They cover some SAQ and VSAQ.*
- *Then read remaining SAQ. They cover some VSAQ. Then read the remaining VSAQ.*



Writer:
K. Sreeramulu
Subject Expert

Syllabus and Questions

I. Zoology - Diversity of Living World

- Generally a two marks question will be given from this unit from branches of Zoology, species, nomenclature etc.
- Four marks question is generally given from basic concepts of classification, species concept and biodiversity.

II. Structural Organisation in animals

- From the topics symmetry-types, body cavity-types two and four marks questions are common. From animal tissues, two and four marks, diagram related questions and sometimes eight marks question may be asked.

III. Animal Diversity - I


- This unit is related to the characters and classification of non-chordates. Two and four marks questions are asked from this unit.
- To study the characters, classification; characters of different classes and examples - one has to prepare tables with the help of your text book. Hence, it becomes easy to remember the features and examples.

IV. Animal Diversity - II


- From this unit two and four marks questions are asked from the characters, classification and examples of chordates.
- As in unit III, prepare tables with the help of your text book. So that it becomes easy to remember the things.

V. Locomotion and reproduction in protozoans

- Generally two and four marks questions will be given from this unit.
- Prepare tables regarding locomotory organelles and examples of protozoans and study them.
- Study the mechanisms of locomotion.
- Practice the diagrams of *Euglena* and *Paramoecium.*
- Read the transverse and longitudinal binary fission and definition of conjugation.



Euglena




Paramoecium

VI. Biology in Human welfare


- As more marks are allocated to this unit, concentrate much on this unit.
- Study the types of parasites, hosts, effects of parasites on their hosts thoroughly.
- Keep special attention on structure, life history and pathogenecity of *Entamoeba histolytica, Plasmodium, Ascaris* and *Wuchereria.*
- Also study the symptoms, causative organism and control of typhoid, Pneumonia, common cold and ring worm disease besides TDA abuse.
- All the three types of questions will be given in this unit.

VII. *Periplaneta americana* (Cockroach)

- This unit contains structure, locomotion and body systems of cockroach.
- From the body systems eight marks question may be asked.
- Practice all diagrams thoroughly for a four marks question.
- As this unit is also allocated by more marks, much attention is needed.



Salivary glands of Cockroach



Mouth parts of Cockroach

VIII. Ecology and Environment

- Like units VI and VII, for this unit also more marks are allotted. At the same time, quantity of subject matter is also more.
- As all the topics are related the activities going on around us, understanding these topics is very easy and interesting also.
- Different definitions, abiotic factors in ecosystem and their effects on organisms; population interactions, adaptations, food chains, food web, energy flow, nutrient cycles, pollution etc. need special attention.
- All the three types of questions will be given in this unit.
- While reading concentrate your mind on the Lesson. Victory is yours.

Remember...

- ✓ You have to read more and more. To acquire good knowledge on particular topics you have to read more. Make note of points of what you read. Because it's all about Latin and Greek terms and terminologies in Zoology.
- ✓ Get the latest edition of Zoology Text Book Published by the Telugu Akademi / Board of Intermediate Education for reference and thorough study of the topics.
- ✓ You have to practice a much. Write the answers again and again. It seems laborious and old fashioned but one advantage through practice is you can improve your writing skills and your writing speed increases.
- ✓ An important aspect in Zoology is diagrams. Diagrams are the key factors during your exam preparation. If you study a topic straight, you might not understand it, but with diagram, the same concept can understood well. And during exams, one method which would more appropriate is, draw the diagram first, you can explain the concept easily referring to the diagram, chances of missing the points will be less.
- ✓ Develop patience. Every concept cannot be easily understood. If any concept is taking more time, leave it and begin with easy one. It will build your confidence and you can take on the earlier concept with ease.
- ✓ Start preparing as early as possible. Do not wait till the end. Opening the book at the last moment makes you panic and results in great disappointment.

Send your feedback to
pratibhadesk@eenadu.net

For Tenth, Intermediate Study material please visit...
www.eenadupratibha.net

ప్రతిభ

ప్రపంచీకరణ అంటే ఏమిటి...?

భారతదేశంలోని ఆర్థిక సంస్కరణలను మూడు ప్రతిపాదనలకు సంబంధించిన అంశంగా పరిగణించాలి. అవి: ప్రయివేటీకరణ, సరళీకృత విధానాల అమలు, ప్రపంచీకరణ. ప్రయివేటీకరణ - ప్రభుత్వరంగ సంస్థలు, విధులను ప్రయివేటు రంగపరం చేయడాన్ని తెలుపుతుంది. సరళీకృత విధానాలు - ప్రభుత్వ ఆంక్షలు, నియంత్రణలను సడలించి పారిశ్రామిక, ద్రవ్య, విత్త, విదేశీ విధానం, విదేశీ పెట్టుబడుల్లో ఉదార వైఖరిని పాటించడాన్ని వివరిస్తాయి. ప్రపంచీకరణ - మూలధనం, సాంకేతిక విజ్ఞానం, వస్తుసేవలు, శ్రామిక గమనశీలతపై ఆంక్షలను తొలగించి స్వేచ్ఛా విధానం ద్వారా 'విశ్వ గ్రామానికి' మార్గం సుగమం చేయడాన్ని సూచిస్తుంది.

జనరల్ స్టడీస్

ఇండియన్ ఎకానమీ



రచయిత
సీహెచ్. వెంకట్ రెడ్డి
అసిస్టెంట్ ప్రొఫెసర్

భారతదేశంలో ఆర్థిక సంస్కరణలు

సంస్కరణలకు పూర్వం భారతదేశంలో వృద్ధిరేటు అల్పంగా, అసంతృప్తికరంగా ఉండేది. దీనికి కారణం ప్రభుత్వరంగ సంస్థల అసమర్థత, ప్రయివేటు రంగంపై నియంత్రణలు, విదేశీ మూలధనం, విదేశీ పెట్టుబడులపై ఉన్న ఆంక్షలు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో 1991 ప్రారంభంలో భారతదేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంది. 1980 దశకంలో భారత ప్రభుత్వం అమలు చేసిన సురక్షితంకాని స్థూల ఆర్థిక విధానాలే ఆర్థిక అసమతౌల్యానికి దారితీశాయి. 1980-81 లో స్థూల దేశీయోత్పత్తిలో 5.1 శాతంగా ఉన్న కోశలోటు 1990-91 నాటికి 7.8 శాతానికి చేరుకుంది. ఈ లోటు సర్దుబాటు కోసం ప్రభుత్వం దేశీయ రుణ సమీకరణ చేసింది. 1980-81 లో ఈ రుణం స్థూల దేశీయోత్పత్తిలో 30 శాతం కాగా, 1990-91 నాటికి 50 శాతానికి చేరింది. ఇంతేకాకుండా విదేశీ వ్యాపార చెల్లింపుల శేషపు కరెంట్ ఖాతా లోటు 1980-81 లో స్థూల దేశీయోత్పత్తిలో 1.39 శాతం లేదా 2 బిలియన్ డాలర్లు కాగా, 1990-91 నాటికి 3.9 శాతం లేదా 9.7 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఈ విపత్కర పరిణామాల కారణంగా భారత ప్రభుత్వ విదేశీ రుణం 1980-81 లో జీడీపీలో 12 శాతం ఉండగా, 1990-91 నాటికి 23 శాతానికి చేరింది. విదేశీ మారక నిధులు కేవలం ఒక వారానికి సరిపడే దిగుమతుల స్థాయికి పడిపోయాయి. ద్రవ్యోల్బణం 1980-81 లో 6.7 శాతం నమోదు కాగా 1990-91 నాటికి 10 శాతానికి చేరుకుంది. దీనికి తోడు 1990 ఆఖరి దశకంలో ఏర్పడిన గల్ఫ్ సంక్షోభం పెట్రోలు ధరల పెరుగుదలకు కారణమై ఆర్థిక సంక్షోభాన్ని మరింత తీవ్ర స్థాయికి చేర్చింది.

ఆర్థిక సంక్షోభాన్ని నివారించి అంతర్గత, బహిర్గత నమ్మకపు స్థాయిని నిలబెట్టుకోవడానికి అప్పటి ప్రధాని పి.వి.నరసింహారావు, ఆర్థిక మంత్రి మన్మోహన్ సింగ్ చొరవతో 1991 లో ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టారు. అందుకే వీటిని 'రావు-మన్మోహన్ నమూనా' అని కూడా పిలుస్తారు. ఈ సంస్కరణల ఫలితంగా భారతదేశ ఆర్థిక వ్యవస్థలో చెప్పుకోదగ్గ స్థాయిలో విధానపరమైన మార్పులు చోటు చేసుకున్నాయి. ప్రభుత్వం ప్రపంచస్థాయిలో దేశం శీఘ్రతర ఆర్థికాభివృద్ధి సాధించే దిశగా సరళీకరణ, ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ (LPG) విధానాన్ని అమలు చేసింది.

ఆర్థిక సంస్కరణల లక్ష్యాలు

ఎ) కోశ లోటును, రెవెన్యూ లోటును తగ్గించడం.

బి) ప్రభుత్వరంగ పరిధిని తగ్గించి, ప్రయివేటు రంగానికి అప్పగించడం.

సి) పారిశ్రామిక లైసెన్సులు ఎత్తివేయడం.

డి) విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించడం, విదేశీ వ్యాపారంలో సుంకాలు, కోటాలు ఎత్తివేయడం.

ఇ) ఆర్థిక వృద్ధిరేటును పెంచడం.

ఎఫ్) సంపూర్ణ ఉద్యోగితను సాధించడానికి ఉపాధిని విస్తరించడం.

జి) పేద, ధనిక వర్గాల మధ్య వ్యత్యాసాలు తగ్గించడం.

హెచ్) దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న జనాభాను తగ్గించడం.

ఐ) ప్రాంతీయ అసమానతలు తగ్గించడం.

సంస్కరణల్లోని ముఖ్యాంశాలు

1980 వ దశకం మధ్యలో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం విదేశీ వర్తకం, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, విదేశీ మూలధనంపై ఆంక్షలను సడలించడానికి ప్రయత్నించినప్పటికీ, పూర్తిస్థాయి సంస్కరణలు మాత్రం 1991 లోనే జరిగాయి. ఈ నూతన ఆర్థిక సంస్కరణలను రెండు విధాలుగా చెప్పవచ్చు. 1) స్వల్పకాలానికి సంబంధించిన స్థూల ఆర్థిక స్థిరీకరణ చర్యలు, 2) దీర్ఘకాలానికి సంబంధించిన నిర్మాణాత్మక సర్దుబాటు చర్యలు.

స్థూల ఆర్థిక స్థిరీకరణ చర్యలు

ఆర్థిక వ్యవస్థలో వెంటనే సర్దుబాటు చేసేందుకు ఉపయోగించిన ఈ చర్యలనే డిమాండ్ నిర్వహణ చర్యలు అంటారు. దీనిలో భాగంగా ద్రవ్య సప్లయ్‌ని తగ్గించడం ద్వారా ద్రవ్యోల్బణాన్ని తగ్గించడం, కోశ సర్దుబాటు చర్యల్లో భాగంగా రాబడిని పెంచి, వ్యయాలను తగ్గించడం, విదేశీ చెల్లింపుల్లో లోటును తగ్గించేందుకు మూల్యహీనీకరణ లాంటి చర్యలను సూచించారు.

వీటిలో ప్రధానంగా పన్ను రాబడిని పెంచేందుకు 1991, 1998 లలో రాజా చెల్లయ్య కమిటీని, ప్రణాళికేతర వ్యయాన్ని తగ్గించేందుకు 2000 లో గీతాకృష్ణన్ కమిషన్‌ను నియమించారు. ఇవేకాకుండా పన్నేతర రాబడిని పెంచేందుకు నీటిపారుదల, విద్యుత్, రోడ్లు మొదలైన వాటిపై యూజర్ చార్జీలు విధించారు. కోశలోటును తగ్గించేందుకు భారత ప్రభుత్వం 2003 లో 'కోశ సంస్కరణల బడ్జెటరీ నిర్వహణ చట్టాన్ని' (FRBM) ప్రవేశపెట్టింది. దీనిలో భాగంగా అన్ని రాష్ట్రాలు రెవెన్యూ లోటును 2008–09 నాటికి 0 శాతానికి, కోశలోటును 3 శాతానికి తగ్గించగలగాలి. ఈవిధంగా తగ్గించిన రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తుంది. విదేశీ వ్యాపార చెల్లింపుల్లో లోటును తగ్గించేందుకు 1991 జులై 1, 3 తేదీల్లో రెండు సార్లు మూల్యహీనీకరణ (18% నుంచి 19% మేరకు) చేశారు.

నిర్మాణాత్మక సర్దుబాటు చర్యలు

ఇవి దీర్ఘ కాలానికి చెందినవి. సప్లయ్ ఆర్థిక వ్యవస్థకు సంబంధించినవి. దీనిలో భాగంగానే భారత ప్రభుత్వం సరళీకరణ, ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ అనే మూడు విధానాలను ప్రవేశ పెట్టడానికి కృషిచేసింది.

సరళీకరణ (Liberalisation)

ప్రభుత్వం నియంత్రిత, కేంద్రీకృత ఆర్థిక వ్యవస్థకు స్వేచ్ఛను కల్పించడాన్ని 'సరళీకరణ' అంటారు. అంటే ప్రభుత్వ జోక్యం తగ్గించి, మార్కెట్ శక్తులకు స్వేచ్ఛను కల్పించడం. లైసెన్సులు, పెట్టుబడి లాంటి విషయాల్లో సరళీకరణ వైపు మొగ్గుచూపారు. సంస్కరణలకు పూర్వం ఏ పరిశ్రమ స్థాపించాలన్నా ప్రభుత్వం నుంచి లైసెన్సులు పొందాల్సి వచ్చేది. కానీ, 1991 ఆర్థిక సంస్కరణల్లో భాగంగా, సరళీకరణ విధానం ద్వారా 18 రకాల పరిశ్రమలు మినహా మిగతా వాటికి లైసెన్సులు ఎత్తివేశారు. ప్రస్తుతం వీటి సంఖ్యను ఆల్కహాలు, సిగరెట్లు, ప్రమాదకర రసాయనాలు, రక్షణ పరికరాలు, పారిశ్రామిక పేలుడు పదార్థాల్లాంటి 5 పరిశ్రమలకు పరిమితం చేశారు.

విదేశీ పెట్టుబడులపై పరిమితిని సవరించారు. 49 శాతం అనే పరిమితిని ఎత్తివేశారు. చాలా పరిశ్రమల్లో 74 శాతం వరకు, కొన్ని గుర్తించిన పరిశ్రమల్లో 100 శాతం విదేశీ పెట్టుబడులను ఆహ్వానించారు. గనులు, పోర్టులు, టూరిజం, తేయాకు, కాఫీ, రబ్బరు లాంటి తోట పంటలు, కొరియర్ సేవలు లాంటి వాటిలో 100 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించారు.

ఏకస్వామ్యాల నియంత్రణ చట్టం (MRTP) పరిశ్రమల స్థాపన, విస్తరణకు అవరోధంగా మారిందని గుర్తించి సరళీకరణలో భాగంగా దీన్ని సవరించారు. మౌలిక రంగాలను ప్రభుత్వ రంగానికి పరిమితం చేసి, ఇతర పరిశ్రమల్లో ప్రయివేటు పెట్టుబడులను ప్రోత్సహించారు. పారిశ్రామిక తీర్మానాల్లో పరిశ్రమలను అత్యంత ప్రభావితం చేసిన వాటిలో 1991, జులై 24 న ప్రవేశపెట్టిన తీర్మానం ప్రధానమైంది. ప్రపంచీకరణ భావాలు దీనిపై ప్రభావం చూపాయి. ఆర్థిక సంస్కరణల్లో భాగంగా విదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకోవడానికి విధానాలను సరళతరం చేశారు. 1991 నుంచి విదేశీ మారక నియంత్రణ చట్టాన్ని (FERA) సడలిస్తూ, విదేశాల్లో భారతీయులు జరిపే లావాదేవీల విషయంలో స్వేచ్ఛను పెంచారు. చివరకు FERA ను 1999 లో విదేశీ మారక నిర్వహణ చట్టం (FEMA) గా మార్చారు. FEMA ను 2000 జూన్ 1 నుంచి అమల్లోకి తెచ్చారు.

ప్రయివేటీకరణ (Privatisation)

గత రెండున్నర దశాబ్దాలుగా ఎంతో ప్రాచుర్యం పొందిన పదం ప్రయివేటీకరణ. దీనికి అర్థం ప్రజల జీవన ప్రమాణాలను ప్రభావితం చేసే కార్యకలాపాల నుంచి ప్రభుత్వం వైదొలగి, మార్కెట్ వ్యవస్థను పటిష్ఠం చేయడం. పబ్లిక్ సంస్థల యాజమాన్యం, నిర్వహణ భారాన్ని ప్రయివేటుపరం చేసే ప్రయివేటీకరణ ప్రక్రియను 1969 లో ఆచార్య పీటర్ డ్రకర్ తన 'The Age of Discontinuity' లో ప్రస్తావించారు. 1980 లో మార్గరెట్ థాచర్ ఇంగ్లండ్‌లో పబ్లిక్ రంగ సంస్థలను ప్రయివేటు సంస్థలకు అప్పగించే ప్రక్రియ చేపట్టడంతో ఈ భావన ప్రాచుర్యంలోకి వచ్చింది.

1980 లలో మన దేశంలో కొన్ని రంగాల్లో ప్రయివేటీకరణ ప్రవేశ పెట్టినప్పటికీ ఆశించిన ఫలితాలనివ్వలేదు. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ పరిణామాలు, దేశంలో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం కారణంగా 1991 లో ప్రవేశపెట్టిన నూతన ఆర్థిక విధానం ప్రయివేటీకరణ ప్రక్రియకు పెద్దపీట వేసింది. పబ్లిక్‌రంగ సంస్థల యాజమాన్యం, ఆస్తులు ప్రయివేటుపరం చేయడం వల్ల సంస్థ యాజమాన్య సామర్థ్యం మెరుగుపడి, ఆర్థిక సమర్థత పెరుగుతుందన్న వాదం బలపడింది.

ప్రయివేటీకరణ ప్రక్రియను మన దేశంలో Disinvestment, ఇంగ్లండ్‌లో Denationalisation, ఆస్ట్రేలియాలో Prioritisations, బొలీవియాలో Industrial transition, బ్రెజిల్‌లో Destatisations, న్యూజిలాండ్‌లో Assets Sales Programme అనే భావనల ద్వారా అమలుచేస్తున్నారు.

1991 లో ప్రయివేటీకరణలో భాగంగా ప్రభుత్వానికి కేటాయించిన పరిశ్రమలను ప్రయివేటు రంగానికి అప్పగించారు. తద్వారా ప్రభుత్వ రంగానికి కేటాయించిన పరిశ్రమలను 8 కి తగ్గించారు. ప్రస్తుతం ఈ పరిశ్రమల సంఖ్యను 2 కి తగ్గించారు. అణుశక్తి, రైల్వే రవాణా మినహా మిగతా అన్ని పరిశ్రమలను ప్రయివేటు రంగంలో స్థాపించుకోవచ్చు.

ప్రయివేటీకరణలో భాగంగానే ప్రభుత్వరంగ సంస్థల్లోని పెట్టుబడుల ఉపసంహరణ విధానాన్ని రూపొందించారు. ప్రభుత్వరంగ సంస్థల్లో ప్రభుత్వానికి ఉన్న వాటాలను ప్రజలకు, సంస్థలకు, మ్యూచువల్ ఫండ్స్‌కు అమ్మివేయడాన్ని 'పెట్టుబడుల ఉపసంహరణ' (Disinvestment) అంటారు. వ్యూహాత్మకంకాని ప్రభుత్వరంగ సంస్థల్లో భారీగా పేరుకుపోయిన ప్రభుత్వ వనరులను సాంఘిక రంగం వైపు మళ్లించడం, మితిమీరుతున్న ప్రభుత్వ రుణ భారాన్ని తగ్గించే లక్ష్యంతో పెట్టుబడుల ఉపసంహరణ విధానాన్ని ప్రవేశపెట్టారు. పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా వచ్చిన నిధులను 75 శాతం సాంఘిక సేవలపై, మిగిలిన 25 శాతం లాభాలు వచ్చే ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడులు పెడతామని ప్రభుత్వం హామీ ఇచ్చింది.

ప్రభుత్వం అనుసరించే సరైన పెట్టుబడుల ఉపసంహరణ వ్యూహాన్ని సూచించమని ప్రొఫెసర్ రంగరాజన్ అధ్యక్షతన 1992 లో కమిటీని నియమించారు. అదేవిధంగా దీర్ఘకాలంలో ఉత్తమమైన పెట్టుబడుల ఉపసంహరణ కార్యక్రమాన్ని సూచించేందుకు జి.వి.రామకృష్ణ అధ్యక్షతన 1996 లో పెట్టుబడుల ఉపసంహరణ కమిషన్‌ను నియమించారు. తర్వాత దీన్ని పునర్ వ్యవస్థీకరించి ఆర్.హెచ్.పాటిల్ అధ్యక్షతన కమిషన్‌ను నియమించారు. పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి ఎన్డీయే ప్రభుత్వం 2000 లో పెట్టుబడుల ఉపసంహరణ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసింది.

ప్రపంచీకరణ (Globalisation)

వస్తుసేవలు, మూలధనం, సాంకేతిక విజ్ఞానం, శ్రామికుల ప్రవాహానికి ఎలాంటి అవరోధాలు ఏర్పడకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను అనుసంధానం చేసే ప్రక్రియను ప్రపంచీకరణగా వ్యవహరిస్తారు. ప్రపంచీకరణ నాలుగు అంశాల పరిధిలో జరుగుతుంది.

ఎ) వాణిజ్య అవరోధాలు తగ్గించి, వివిధ దేశాల మధ్య వస్తుసేవల ప్రవాహానికి ఉన్న ఇబ్బందులను తొలగించడం.

బి) సాంకేతిక విజ్ఞాన ప్రవాహానికి అనుకూల వాతావరణాన్ని కల్పించడం.

సి) మూలధన ప్రవాహానికి అనుకూల వాతావరణం కల్పించడం.

డి) శ్రామిక గమనశీలతను పెంచడానికి అనుకూలంగా ప్రోత్సహించడం.

ఆచార్య జగదీశ్ భగవతి 'దేశ ఆర్థిక వ్యవస్థను అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానం చేసి వ్యాపారం, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, స్వల్పకాల మూలధనం, మానవ వనరులు, సాంకేతిక విజ్ఞాన ప్రవాహాన్ని కొనసాగించడాన్ని స్వేచ్ఛా ఆర్థిక ప్రపంచీకరణ'గా నిర్వచించారు. 'దేశాల రాజకీయ సరిహద్దులను దాటి ఆర్థిక కార్యకలాపాలను విస్తరించడమే ప్రపంచీకరణ' అని దీపక్ నాయర్ నిర్వచించారు.

ప్రపంచీకరణ లక్షణాలు

ఎ) అంతర్జాతీయ ద్రవ్య వ్యవహారాల్లో వేగవంతమైన వృద్ధి.

బి) వ్యాపార రంగంలో వృద్ధి వేగం సాధించడం, ప్రత్యేకించి బహుళజాతి సంస్థల వ్యాపార వృద్ధి.

సి) బహుళ జాతి సంస్థల ద్వారా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో పెరుగుదల.

డి) గ్లోబల్ మార్కెట్ల ఆవిర్భావం.

ఇ) రవాణా, కమ్యూనికేషన్ రంగాల శీఘ్రతర వృద్ధి వల్ల సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరించడం.

ప్రపంచీకరణ దిశగా చర్యలు

భారతదేశం ప్రపంచీకరణ దిశగా మూడు ముఖ్యమైన చర్యలను చేపట్టింది. i) రూపాయి బహిర్గత విలువ సవరణ, రూపాయి పరివర్తనం.

ii) దిగుమతుల సరళీకరణ.

iii) వివిధ దేశీయ ఉత్పత్తి రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం.


విదేశీ మారక ద్రవ్య మార్కెట్లో ప్రభుత్వ జోక్యం లేకుండా డిమాండ్, సప్లయ్ శక్తుల ద్వారా ద్రవ్యం విలువను నిర్ణయించడాన్ని ప్రపంచీకరణ ప్రక్రియలో అతి ముఖ్యమైన చర్యగా పరిగణిస్తున్నారు. 1991 లో నూతన ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన తర్వాత రూపాయిని పరివర్తనం చేసే ప్రయత్నం జరిగింది. ఈ దిశగా భారత ప్రభుత్వం రెండు దశల్లో జులై 1, 3 తేదీల్లో రూపాయి విలువను 18-19 శాతం వరకు తగ్గించి, మూల్యహీనీకరణ చేసింది.

ఆ తర్వాత సంపూర్ణ పరివర్తనం (Full Convertability) లక్ష్యాన్ని చేరుకునే ప్రయత్నంలో పురోగమన చర్యలు చేపట్టింది. 1992-93 బడ్జెట్‌లో పాక్షిక పరివర్తనం ద్వారా ద్వంద్వ మారకరేటు విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ పద్ధతిలో 40 శాతం విదేశీ మారక ద్రవ్య సంపాదనలను అధికార రేటు వద్ద, మిగిలిన 60 శాతం విదేశీ మారక ద్రవ్య సంపాదనలను మార్కెట్ నిర్ణయించిన రేటు వద్ద ఎగుమతిదారులు పరివర్తనం చేసుకున్నారు. 1993-94 బడ్జెట్‌లో వాణిజ్య ఖాతా లావాదేవీల ద్వారా పొందిన మారకపు ద్రవ్యాన్ని సంపూర్ణంగా (మార్కెట్ నిర్ణయించిన రేటు వద్ద) పరివర్తనం చేసుకునే అవకాశం కల్పించింది. 1994 ఆగస్టు 19 న వర్తమాన ఖాతా లావాదేవీలకు సంపూర్ణ పరివర్తనాన్ని ప్రవేశపెట్టింది.

హాయ్! బుజ్జీ!!

జీవితం అంటేనే పోరాటం, అది ఎప్పుడూ ధర్మం వైపునే ఉండాలి


– గౌతమ బుద్ధుడు





వడ్రంగి పిట్ట దాని ముక్కుతో చాలా వేగంగా చెట్టుకు రంధ్రం చేసేయగలదు. ఒక్క సెకెనులో అది ఏకంగా 20 సార్లు చెట్టుని పొడిచేయగలదంటే నమ్మగలరా?

కవలలేరి?













పదమూడేళ్ల పిల్లాడు... యోగా గురువయ్యాడు!

■ ఎవరీ పిల్లాడు? మన పేజీలోకి ఎందుకొచ్చాడు?

బోలెడు ఆసనాలు నేర్పించే యోగా గురువు. ఇంత వరకే అయితే చెప్పక్కర్లేదు. మన దగ్గర చిన్నారులు యోగా నేర్చుకోవడం మామూలే కావచ్చు. కానీ ఈ అబ్బాయిది మనదేశమే కాదు. అందుకే మన పేజీలోకి వచ్చాడు మరి.

■ మరి పేరేంటీ? ఊరేంటీ?

ఈ అబ్బాయి పేరు అడమ్ అవిన్. వయసు పదమూడేళ్లు. ఉండేది అమెరికా ఫ్లోరిడాలోని ఫోర్ట్ లాడెర్‌డేల్.

■ అసలీ అబ్బాయి యోగా ఎక్కడ నేర్పిస్తాడు?

పొద్దున్నే టీవీలో యోగా నేర్పించడం చూసే ఉంటారుగా. అలా ఈ పిల్లాడు కూడా ఇక్కడి 'చిల్డ్రన్స్ టెలివిజన్ నెట్‌వర్క్'లో చిన్నారులకు యోగాసనాలు చెబుతుంటాడు. ఈ కార్యక్రమానికి 'వుఫ్ శాంతి' అని పేరు కూడా పెట్టారు. పిల్లలకు బొమ్మలంటే తెగ ఇష్టం కదా... అందుకే అడమ్... పెద్ద కుక్కబొమ్మలాంటి దుస్తులు వేసుకుని టెడ్డీబేర్‌లా వస్తాడు. కెమెరా ముందు అక్కడున్న చిన్నారులకు రకరకాల ఆసనాలు నేర్పిస్తాడు. మంచి మంచి విషయాలు చెబుతుంటాడు. ప్రస్తుతం అక్కడ ప్రసారమయ్యే ఈ యోగా కార్యక్రమానికి ఆదరణ బాగా పెరిగిపోయిందట. అందుకే త్వరలో అమెరికా మొత్తం ప్రసారాలు చేయనున్నారు. ఫ్లోరిడాలో 'అతి చిన్న యోగా గురువు'గా పేరు తెచ్చేసుకుని ఫేస్‌బుక్‌ల్లాంటి వాటిల్లో వేల మంది అభిమానుల్ని తెచ్చేసుకున్నాడీ బుల్లి గురువు. అంతేకాదూ... చిన్నారుల ఆసుపత్రులకు వెళ్లి వాళ్లు సంతోషంగా ఉండటానికి సరదాగా యోగాసనాలు నేర్పిస్తున్నాడట.

■ ఇంతకీ అడమ్‌కీ యోగాపై ఆసక్తి ఎలా వచ్చింది?

అడమ్ వాళ్ల తాతయ్య 'నువ్వు నవ్వితే ప్రపంచమూ నవ్వుతుంది', 'నవ్వుతూ కృతజ్ఞతలు చెప్పాలి', 'మంచిగా ఆలోచిస్తే మంచే జరుగుతుంది' అనే మూడు మంత్రాలు చెప్పాడట. వాటి ప్రాముఖ్యతను అందరికీ చెప్పడానికి ఈ అబ్బాయి యోగా నేర్చుకుని పిల్లలకు చెప్పడం మొదలుపెట్టాడట. అడమ్ వాళ్ల అమ్మ రాసిన 'మై గ్రాండ్-డాగ్ వజ్ ఎ యోగా ఇన్‌స్ట్రక్టర్' పుస్తకానికి ఈ బుల్లి గురువు బొమ్మ కూడా వేశాడు. అచ్చం ఆ బొమ్మ వేషంలోనే తయారై టీవీలో యోగా చెప్పేస్తున్నాడన్నమాట.

■ మరి మనం చూడలేమా?

చక్కగా చూడొచ్చు. యూట్యూబ్‌లో ఈ కార్యక్రమానికి చెందిన వీడియోలున్నాయి. ఇంకా... త్వరలోనే యాపిల్ టీవీ, అమెజాన్ ఫైర్ టీవీ స్టిక్, సామ్‌సంగ్ స్మార్ట్ టెలివిజన్‌ల్లో ఈ యోగా గురువు కనిపించబోతున్నాడట.

సుడోకు

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డ, నిలువు వరుసల్లోనూ, 3x3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

2			4					
		6			7			3
	7	3	8	6		4		
4	2				1		3	
3				9				7
	6		2				9	8
		4		2	5	3	1	
6			3			5		
					4			2

రాయగలరా?

ఆధారాలతో ఆంగ్ల పదాలు రాసి రంగు గడుల్లోని అక్షరాల్ని వరుసగా చదివితే ఓ పదం వస్తుంది

ఆధారాలు:
1. హంస 2. కోతి
3. ఎలుక 4. పాము
5. గుడ్లగూబ 6. గాడిద

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Quip = ఎగతాళి
- మాతృక = అసలు గ్రంథం

నవ్వుల జల్లులు!

బిట్టు: అక్కా! కంచంలో భోజనంతో పాటు రెండు స్పూన్లు కూడా వేశా వెందుకు?

అక్క: నువ్వే కదరా రెండు స్పూన్లు నెయ్యి వెయ్యమన్నావు!

- డి. శ్రీలత, హైదరాబాద్

....

తల్లి: చింటూ! బొంబాయి రవ్వ తీసుకురా ఉప్మా చేసి పెడతా...

చింటు: ఇప్పుడు నేనొక్కడినే బొంబాయి వరకూ ఎలా వెళతానమ్మా!


- మా.శ్రీ. రాజు, పాల్వంచ


చిలిపి ప్రశ్న

తెల్లకోడిపుంజు గుడ్డు ఏ రంగులో ఉంటుంది?

- ఆర్. శ్యామల, హైదరాబాద్

దారేది?





ప్రశ్న : హరికేన్, టైఫూన్, సైక్లోన్, తుపాన్‌ల మధ్య తేడాలేమైనా ఉన్నాయా?

- టి. రజని, దేవరపల్లి

హరికేన్, తుపాన్‌ల మధ్య తేడాలేంటి?

జవాబు: ఇవన్నీ కూడా... మెల్లగా వీచే గాలిలో ఒక్కసారిగా మార్పులు రావడం ద్వారా గాలి వేగం మోతాదు పెరిగిపోవటం వల్ల తలెత్తే భారీ ప్రకృతి వైపరిత్యాలే. ఇవి పరిసరాల్ని నాగరిక జీవనాన్ని అతలాకుతలం చేస్తాయి. అయితే హరికేన్‌లు, టైఫూన్‌ల మధ్య తేడాని సాధారణంగా గాలి వేగాన్ని బట్టి విడమరుస్తారు. గాలివేగం గంటకు వంద కిలోమీటర్లను మించితే అది హరికేన్. గాలివేగం అంతకన్నా తక్కువగా ఉన్నట్లయితే టైఫూన్లు అంటారు. సైక్లోన్లు అంటే సముద్ర ఉపరితలంలో అల్పపీడన ద్రోణులు ఏర్పడ్డప్పుడు.... గాలి భూభాగం నుంచి సముద్రంలోకి వెళ్లి అక్కడ నీటి ఆవిరిని నింపుకుని తిరిగి తీర ప్రాంతాలకు చేరి ఉధృతమైన వర్షపాతానికి దారి తీస్తుంది. బంగాళాఖాతం, హిందూ మహా సముద్రాల్లో ఇలాంటి ద్రోణులు ఎక్కువగా ఏర్పడుతుంటాయి. గాలిలో పీడనాలు మారినా లేదా సైక్లోన్ల ద్వారా పెనుగాలులు వీచినట్లయితే వాటిని తుపాన్లు అంటుంటారు. శాస్త్రీయంగా ఈ నాల్గింటి మధ్య కచ్చితమైన వ్యత్యాసం లేదు. అమెరికా, మధ్య అమెరికా ప్రజలు అన్ని రకాల గాలి దుమారాల్నీ హరికేన్‌లు, టైఫూన్లు అంటుంటారు. ఆసియాలోని మనం వీటిని తుపానులు, సైక్లోన్‌లు అంటాం.

- ప్రొ॥ ఎ. రామచంద్రయ్య, నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

సుడోకు:

2	5	1	4	3	9	7	8	6
8	4	6	1	5	7	9	2	3
9	7	3	8	6	2	4	5	1
4	2	9	7	8	1	6	3	5
3	1	8	5	9	6	2	4	7
5	6	7	2	4	3	1	9	8
7	8	4	6	2	5	3	1	9
6	9	2	3	1	8	5	7	4
1	3	5	9	7	4	8	6	2

జవాబులు: **రాయగలరా:** 1.Swan 2. Monkey 3. Rat 4. Snake 5. Owl 6. Donkey దాగిన పదం: Season **కవలలేరి:** a, c **చిలిపిప్రశ్న:** అసలు కోడి పుంజు గుడ్డే పెట్టదుగా!

....

మా చిరునామా: హాయ్‌బుజ్జీ విభాగం, ఈనాడు ప్రధాన కార్యాలయం, రామోజీ ఫిలింసిటీ, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా 501 512 email : hai@eenadu.net



మిల్లులో తనిఖీ చేస్తున్న జేసీ

ధాన్యం మిల్లు తనిఖీ

జగిత్యాల, న్యూస్‌టుడే: జగిత్యాల-నిజామాబాద్ రహదారిపై శక్తి ధాన్యం మిల్లును జిల్లా సంయుక్త కలెక్టర్ ముషారఫ్ అలీ ఫారుఖీ బుధవారం తనిఖీ చేశారు. ధాన్యం నిల్వలు ప్రభుత్వానికి ఇవ్వాల్సిన కస్టం మిల్లింగ్ బియ్యం తదితర అంశాలను పరిశీలించారు. రబీ సీజన్‌లో మిల్లింగ్ కోసం తీసుకున్న ధాన్యానికి సంబంధించి ధాన్యం మిల్లుల యజమానులు జేసీని సత్కరించారు. మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం కోసం దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల, న్యూస్‌టుడే: షెడ్యూలు తెగల సహకార ఆర్థిక సంస్థ ద్వారా ఆర్థిక సహాయం కోసం అర్హత గలవారు నమోదు చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. చేపట్టే యూనిట్ బ్యాంకు రుణంతో అనుసంధానించామని ప్రభుత్వ పరంగా రాయితీ ఇస్తామని ఆసక్తిగలవారు సెప్టెంబర్ 15లోగా వెబ్‌సైట్‌లో పేర్లు నమోదు చేసుకుంటే పురపాలక సంఘాలు, మండల కమిటీలు అభ్యర్థులను ఎంపిక చేస్తామని పేర్కొన్నారు.

కొత్త విద్యా సంవత్సరం ఖరారుపై హర్షం

కరీంనగర్ విద్యా విభాగం, న్యూస్‌టుడే : తెలంగాణలో జూన్ ఒకటి నుంచే కొత్త విద్యా సంవత్సరం ప్రారంభించేలా విద్యాశాఖ తీసుకొన్న నిర్ణయంపై పీఆర్టీయూ తెలంగాణ జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పల్లెపాటి వేణుగోపాల్‌రావు, చొల్లేటి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలల విద్యాశాఖ విడుదల చేసిన విద్యా క్యాలెండర్‌తో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని బడుల్లో ఘనంగా నిర్వహించడంతో పాటు ఉద్యమ ప్రాధాన్యత విద్యార్థులకు చేరవవుతుందని చెప్పారు. జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించేందుకు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని తెలిపారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: **ఆరాధన:** శతక శంఖారావం ముగింపు మహోత్సవం... 06-30: **అన్నదాత,** 07-00: **ఈటీవీ న్యూస్,** 07-30: **శుభమస్తు:** విద్యాగణపతి ప్రత్యేకత ఏమిటి? వ్యాపారం పెరగడానికి గణేశ శ్రీవాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: **టాలీవుడ్ టైమ్,** 09-00: **ఈనాడు సినిమా: పాడుతా తీయగా...** (వినీత్, హీరా).

మధ్యాహ్నం

12-00: **అభి'రుచి':** ఘుమఘుమలు 'వంకాయ బజ్జీ కూర', మీచేతి వంట 'పెసల పులావ్', 'మేథి క్యారెట్ ఫ్రై', జస్ట్ ఎ మినిట్ 'బేసిన్ బర్ఫీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: **స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు** (విధి 2) (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: **వసంతం** (డైలీ సీరియల్), 04-30: **జీన్స్-2** (రిపీట్), 05-30: **ఆడాళ్ళా మజాకా:** రావులపాలెం అతివలు ఉత్సాహంగా పాల్గొన్న గేమ్ షో..., 06-00: **శ్రీ భాగవతం** (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్)

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతిచినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్,** 09-30: **జబర్దస్త్:** మనసారా నవ్వుకోవడానికి మంచి సమయం..., 10-30: **జబర్దస్త్ జల్సాటైం...**

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 ఆనందో బ్రహ్మ రిపీట్
01:15 డిజె రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 ఈ-జంక్షన్ రిపీట్
సాయంత్రం
04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే..పోరా
09:00 పటాస్
09:30 మైకేల్ మదన్ కామరాజు
09:45 ది బ్రేకప్ కన్సల్టెంట్
10:00 ఆనందో బ్రహ్మ
10:15 డిజె
10:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ. 09:30, మ. 2:00, సా. 04:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30).
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మిస్ 420 (అశ్వని నాచప్ప, రాజ్‌కుమార్), 10-00: మార్నింగ్ షో: రాధా కల్యాణం (రాధిక, చంద్రమోహన్), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: పోకిరి రాజా (వెంకటేశ్, రోజా), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఖబడ్దార్ (సాయికుమార్, భావన), రాత్రి: 7-00: ఫస్ట్ షో: బుద్ధిమంతుడు (ఏఎన్నార్), 10-00: యువ దర్శకుడు హను రాఘవపూడితో గుర్తుకొస్తున్నాయి...

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఫ్రైడ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ మూంగ్ స్ప్రౌట్స్ దోశ, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఎగ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ చికెన్ నగ్గెట్స్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – చిట్టి చెగోడీలు & పులిహోర, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – స్వీట్ పన్నీర్ బుర్జీ, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) – డైజెస్టివ్ డ్రింక్, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - గన్ పౌడర్ & ఇడ్లీ, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (తమిళనాడు క్యూసైన్) - డ్రై ఫ్రూట్స్ సుజీయాం, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – రామ్ లడ్డూ, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బ్రేక్‌ఫాస్ట్ ఉప్మా, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ప్రాన్స్ అండ్ బేబీకార్న్ కట్‌లెట్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మిక్స్ క్యూసైన్) – లాంబ్ స్కివర్స్ & జింజర్ గార్లిక్ ఆసియన్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - చికెన్ మిర్చి బజ్జీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – పెరటి రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ – కోల్హాపూరి పన్నీర్, మ.2.30: చోటా షెఫ్ – చికెన్ చీజ్, మ.5.15: స్నాక్స్ - పన్నీర్ చీజ్ తవ రోటి.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **లాలిజో పాపాయి, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ సిద్ధివినాయక స్వామి మందిరం, ప్రభాదేవి, ముంబయి, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం,07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ అష్టవినాయక దర్శనం, మహారాష్ట్ర, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **లాలిజో పాపాయి,** 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 31-08-2017

SVBC — **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడసేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 క్షేత్రదర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాధం + శ్రీనివాస గద్యం + లక్ష్మీనరసింహ కరావలంబస్తోత్రం, 08-00 నేను - నాస్వామి, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయదర్శనం - కర్నాటక, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం అశ్వమేధపర్వం.

భక్తి TV — **ఉదయం:** 06-00 సాయి హారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయి గీతామృతం, 08-00 గణపతి దర్శనం, 08-30 మహాగణపతిం (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందే హాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 శ్రీగణేశస్తోత్రం, 05-30 సాయి గీతామృతం, 06-00 సద్గురు స్తోత్రం, 07-00 భక్తివిశేషాలు, **రాత్రి:** 07-30 అమృతకలశం, 08-00 మహాగణపతిం(లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 జై..జై..గణేశా., 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు — **ఉదయం:** 07-30 శుభమస్తు, 08-00 సినిమా: త్రిపుర, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా:పంచాక్షరి.

మా — **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: **రాజా రాణి, మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: **అందరివాడు, సాయంత్రం:** 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

జెమిని — **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: ఇంగ్లీష్ పెళ్లాం ఈస్ట్ గోదావరి మొగుడు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: వీడే, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 09-30 సినిమా: జేమ్స్‌బాండ్.


పత్తిలో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు

తెలంగాణలో ఖరీఫ్‌లో పత్తిని ప్రధాన పంటగా లక్షల హెక్టార్లలో సాగు చేస్తున్నారు. జూన్ మొదటి పక్షం నుంచే ఈ పంటను విత్తుకున్నారు. ప్రస్తుతం పైరు పలు దశల్లో ఉంది. ప్రతికూల పరిస్థితుల్లో పత్తి పైరుపై తొలి దశలో ఆశించేచీడపీడలతో నష్టం ఎక్కువగా ఉంటుంది. వీటి నివారణ, ఎరువుల వాడకం వివరాలను నిర్మల్ జిల్లా భైంసా వ్యవసాయ సహాయ సంచాలకుడు అమరేశ్‌కుమార్ వివరించారు.

★ ఇటీవలి వర్షాలకు నేలలో తేమ పెరిగి, మొక్కలు వడలిపోతున్నాయి. నల్లరేగడి భూముల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. దీనిని అధిగమించేందుకు తోటలో వర్షపు నీరు నిల్వకుండా చూడాలి. ఒక లీటరు నీటికి 3 గ్రాములు కాపర్ ఆక్సీక్లోరైడ్ గాని, 2 గ్రాములు రిడోమిల్ గాని కలిపి మొక్కల వేర్లు తడిచేలా మొదళ్ల వద్ద పిచికారి చేయాలి.

రసంపీల్చే పురుగులు..

★ చేలో పేనుబంక ఆశించిన మొక్కలు 10-20 శాతం, పచ్చదోమలు ఆకుకు 2, తెల్లదోమలు 20, తామర పురుగులు ఆకుకు 10 ఉంటే పంటకు అధికంగా నష్టం వాటిల్లుతుంది. తొలి దశలో రసంపీల్చే పురుగుల వల్ల అధికంగా నష్టం వాటిల్లుతుంది. అలాంటి పైర్లకు కాండం పూత అవసరం. పైరు 20, 40, 60 రోజులకు కాండం పూత ఆచరించాలి. ఒక పాలు మోనోక్రొటోఫాస్ లేదా మిథైల్ డెమటాన్, నాలుగు పాళ్లు నీరు లేదా ఒక పాలు ఇమిడాక్లోప్రిడ్ 200 ఎస్.ఎల్, 20 పాళ్లు నీరు కలిపిన ద్రావణాన్ని మొక్కల లేత కాండంపై పూత పూయాలి. అవసరాన్ని బట్టి లీటరు నీటికి మోనోక్రొటోఫాస్ 1.5 మి.లీ. లేదా మిథైల్ డెమటాన్ 2 మి.లీ. లీటరు నీటికి వంతున కలిపి పిచికారి చేయాలి.



మొక్క కాండంపై పిండినల్లులు

★ పిండి పురుగులు లేత ఆకులు, కొమ్మల నుంచి రసాన్ని పీలుస్తాయి. ఇవి ఆకులపై విసర్జించిన పదార్థంపై మసి తెగులు వ్యాపించి మొక్కలు వడలిపోతాయి. ఈ పురుగుల నివారణకు గట్లపైన, అడవి బెండ, పార్థీనియం, చిలుకముక్కుఆకు వంటి కలుపు మొక్కలను తొలగించాలి. పిండి పురుగులు ఆశించిన మొక్కలను నాశనం చేయాలి. పురుగుల విసర్జితాలపై నల్ల చీమలు ఆశిస్తాయి. చీమల ఉనికి ఆధారంగా పిండి పురుగులు ఆశించినట్లు సులభంగా గుర్తించవచ్చు. పురుగుల ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు మిథైల్ పెరాథియన్ 2 మి.లీ. లేదా ట్రయిజోఫాస్ 2 మి.లీ. లేదా ప్రొఫెనోఫాస్ 2 మి.లీ. లేదా ఎసిఫేట్ 1.5 గ్రాములు + 0.5 మి.లీ శాండోవిట్, లీటరు నీటికి వంతున కలిపి చేతిపంపుతో పిచికారి చేయాలి.



పేనుబంక ఆశించిన మొక్క

★ అధికంగా బీటీ రకాలనే సాగు చేసినందున రసంపీల్చే పురుగులు మినహా మిగతా చీడపీడల ఉధృతి తక్కువగానే ఉంది. 10 కిలోల వేపగింజల పొడిని రాత్రంతా నీటిలో నానబెట్టి మరుసటి రోజు దీని కషాయాన్ని 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేస్తే రసంపీల్చే పురుగులు పైరు దరిచేరవు.

దిగుబడి పెంచే చర్యలు

★ పైరు 90-100 రోజుల వయసులో మొక్కల లేత చిగుర్లను తుంచి వెయ్యాలి. దీనివల్ల పక్క కొమ్మలు ఎక్కువగా వచ్చి పూత, కాత అధికంగా వస్తుంది. చిగుర్లపై పెట్టిన శనగపచ్చ పురుగుల గుడ్లు నశించి పైరుపై పురుగుల ఉధృతి తగ్గుతుంది. పత్తిలో కంచె పంటలు, ఆకర్షక పంటలు, అంతర పంటల సాగుతో పురుగులను చాలా వరకు అరికట్టవచ్చు.

★ చాలా మంది రైతులు ప్రస్తుతం భాస్వరం, కాంప్లెక్స్ ఎరువులను పైపాటుగా వేస్తున్నారు. భాస్వరాన్ని దుక్కిలోనే వేయాలి. పైపాటుగా భాస్వరాన్ని వేస్తే ఎరువు వృథా అవుతుంది. ఎకరాకు 48 కిలోల నత్రజని, 24 కిలోల పొటాష్‌నిచ్చే ఎరువులను మాత్రమే పైపాటుగా వేయాలి. యూరియాతో కలిసి ఉన్న పొటాష్‌ను కూడా ఎరువులో పోషకాల మోతాదును సరిచూసి పంటకు పైపాటుగా వేయవచ్చు.

– న్యూస్‌టుడే, కుంటాల

ముడుపులు లేనిదే పనులు జరగడం లేదు

భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు అంజిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న అంజిరెడ్డి

ఎల్లారెడ్డిపేట, న్యూస్‌టుడే: ప్రభుత్వ కార్యాలయాల్లో లంచాలు పెచ్చుమీరుతున్నాయని, ముడుపులు లేనిదే పనులు జరగడం లేదని భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు అంజిరెడ్డి అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ మార్కెట్‌యార్డు ఆవరణలో కిసాన్ సంఘ్ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంజిరెడ్డి మాట్లాడుతూ భారతీయ కిసాన్ సంఘ్‌లో పని చేసే వారందరూ మద్యం మానుకోవాలని అన్నారు. తాగిన మైకంలో మహిళా రైతులపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయాన్ని తీసుకున్నామని అన్నారు. నాలుగో తరగతి ఉద్యోగికి వచ్చే వేతనాన్ని సైతం రైతు కుటుంబాలు సంపాదించలేకపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీల కార్యకర్తలకే రాయితీ ట్రాక్టర్లు అందుతున్నాయని అన్నారు. కిసాన్ సంఘ్ నాయకులు, కార్యకర్తలు రాయితీ ట్రాక్టర్లను తీసుకోవద్దని అన్నారు. 60 శాతం ఉన్న రైతుల సంక్షేమానికి నాలుగేళ్లకు గాను రూ.17 వేల కోట్లను ప్రభుత్వాలు కేటాయిస్తుండగా కేవలం 15 శాతం ఉన్న సామాజిక వర్గానికి రూ.6 వేల కోట్లను మంజూరు చేస్తున్నాయని అన్నారు. దేశంలో రైతులు రాజకీయంగా విడదీయబడ్డారని, వచ్చే రూ.70 ఆదాయానికి గాను రూ.400 చొప్పున ఖర్చు చేస్తున్నారని అన్నారు. ప్రతీ గ్రామంలో 10 మంది చొప్పున భారతీయ కిసాన్ సంఘ్ సైన్యాన్ని తయారు చేయాలని అంజిరెడ్డి పిలుపునిచ్చారు.

జిల్లా అధ్యక్షుడిగా నారాయణరెడ్డి ఎన్నిక

భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు అంజిరెడ్డి సమక్షంలో సంఘం జిల్లా కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా నారాయణపూర్‌కు చెందిన నిమ్మ నారాయణరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా మిర్యాల్‌కార్ శ్రీనివాస్, కార్యదర్శిగా కొండం రాజిరెడ్డి, సహాయ కార్యదర్శిగా నేవూరి దేవేందర్‌రెడ్డి, కోశాధికారిగా సారకొండ అంజిరెడ్డి నియమితులయ్యారు. మంత్రి రాజం, వెంకట్‌రెడ్డి, భగవంతం, ఎం.దేవరెడ్డి సలహాదారులుగా వ్యవహరించనున్నారు. కార్యక్రమంలో నాయకులు రాము, మార్పు రాజిరెడ్డి, బండారి బాల్‌రెడ్డి, రాజం, సరేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అన్ని రకాల పంటలతోనే ఆదాయం



కలెక్టర్‌కు నూలుపోగుతో తయారు చేసిన చిత్రాన్ని బహూకరిస్తున్న శ్రీనివాస్

సిరిసిల్లపట్టణం, న్యూస్‌టుడే: రైతులంతా ఒకే రకమైన పంట పండించకుండా వివిధ రకాల పంటలు పండించినపుడే రైతులకు ఆదాయం పెరుగుతుందని జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్ అన్నారు. సిరిసిల్లలోని పొదుపుభవనంలో ఆత్మ ఆధ్వర్యంలో జరిగిన సంకల్పంతో సాకారం కార్యక్రమం బుధవారం జరుగగా ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు క్రాప్ కాలనీలను ఏర్పాటు చేసుకోవాలని, రైతులను ఒకే తాటిపైకి తీసుకురావడానికి రైతు సమన్వయ సంఘాలను గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో సెప్టెంబర్ 1 నుంచి 9వ తేదీ వరకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి అనిల్‌కుమార్, పొలాస శాస్త్రవేత్త వెంకటయ్య, కిరణ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు కలాం చిత్రం బహూకరణ

సిరిసిల్లపట్టణం: మాజీ రాష్ట్రపతి, దివంగత అబ్దుల్‌కలాం చిత్రాన్ని నేతకార్మికుడు కూరపాటి శ్రీనివాస్ నూలు పోగుతో తయారు చేశాడు. దానిని జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్‌కు బుధవారం అందజేశారు. శ్రీనివాస్ కళాప్రతిభను చూసిన కలెక్టర్ అభినందించారు.

ఆధార్‌తోనే ఎరువుల విక్రయం

సిరిసిల్లపట్టణం: ఆధార్ అనుసంధానంతోనే ఎరువుల విక్రయం జరుగుతుందని కలెక్టర్ కృష్ణభాస్కర్ అన్నారు. సిరిసిల్లలోని పొదుపు భవనంలో పీఓఎస్ మిషన్లను ఎరువుల డీలర్లకు బుధవారం అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎరువుల అమ్మకం ఈ మిషన్ల ద్వారానే చేయాలని, ఎరువులపై సబ్సిడీలో పారదర్శకతకోసం ఈ విధానాన్ని అమలులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ ఛైర్మన్ కొండూరి రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలి

వేములవాడ: చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ రజక సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పూసాల సంపత్ కోరారు. రాష్ట్రం ఏర్పాటు ఉద్యమంలో రజకులు క్రియాశీలక పాత్ర పోషించారని అన్నారు. రజకుల సమస్యలు పరిష్కరించాలని అనేక సందర్భాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వినతి పత్రం ఇచ్చామని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా ఎలాంటి గ్యారంటీ లేకుండా రుణాలు అందించాలన్నారు. ప్రమాద బీమా రూ.5 లక్షలు, వృద్ధాప్య పింఛను రూ.50వేలు చెల్లించాలని పేర్కొన్నారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ శ్రీలక్ష్మి చేపట్టిన పాదయాత్రకు పూర్తి మద్దతు ఇస్తున్నట్లు చెప్పారు. సెప్టెంబరు 18న జల్లా కమిటీ వేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగంపల్లి దేవయ్య, చింతలతాడెం శ్రీనివాస్, మొగిలి అంజయ్య, చింతలతాడెం రాజు, శంకర్, మైలారం దేవయ్య తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్‌నగర్‌లో పందుల విహారం

ఇదేనా స్వచ్ఛత

సిరిసిల్ల పట్టణం, న్యూస్‌టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం స్వచ్ఛతలో రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచినట్లు కేంద్రప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. సిరిసిల్ల పట్టణంలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. వీధుల్లో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. అంబేడ్కర్‌నగర్‌లో ఈ పందుల గుంపును చూస్తే పట్టణంలో ఏ మేరకు స్వచ్ఛత ఉందో అర్థమవుతుంది. ఈ దుస్థితిపై మంత్రి కేటీఆర్ స్పందించి పట్టణంలో పందులు కనిపించకుండా చేయాలని అనేకమార్లు మున్సిపల్ అధికారులకు సూచించినా మార్పు ఏ మాత్రం కనిపించడంలేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

మంచినీటి పైపులపై పందులు

సిరిసిల్ల(విద్యానగర్): స్థానిక తారకరామానగర్‌లో మంచినీటి పైపుల కోసం తవ్విన గుంతల్లో పందులు నివాసముంటున్నాయి. గుంతలు పూడ్చాలని కాలనీవాసులు పలుమార్లు వార్డు కౌన్సిలరుకు, పురపాలక సిబ్బందికి ఫిర్యాదు చేసినప్పటికీ లాభం లేకపోయింది. చిన్న వర్షం పడినా గుంతలో నీరు నిలువ ఉంటుంది. దీంతో దుర్వాసన, దోమల సమస్య పెరిగిందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పురపాలక సిబ్బంది చొరవ తీసుకొని పూడ్చాలని కోరారు.



మంచినీటి పైపుల కోసం తవ్విన గుంతలో ఉన్న పంది

ఇంకుడు గుంతల నిర్మాణంతో మురుగు సమస్య పరిష్కారం



మర్తన్‌పేటలో ఇంకుడు గుంతల నిర్మాణాన్ని పరిశీలిస్తున్న డీపీవో శేఖర్

మర్తన్‌పేట (కోనరావుపేట), న్యూస్‌టుడే: ఇంకుడు గుంతల నిర్మాణంతో మురుగు సమస్యకు పరిష్కారం లభిస్తుందని జిల్లా పంచాయతీ అధికారి వి.శేఖర్ అన్నారు. కోనరావుపేట మండలం మర్తన్‌పేటలో ఉపాధి హామీ పథకంలో భాగంగా నిర్మిస్తున్న ఇంకుడు గుంతల నిర్మాణాలను బుధవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంటింటికి ఇంకుడు గుంతల నిర్మాణంతో మురుగు సమస్య ఉండదని, దోమలు, ఈగలు ప్రబలకుండా నిరోధించవచ్చన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణంతో నీరు భూమిలోకి చేరి భూగర్భ జలాలు పెరగటానికి దోహదపడుతుందన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణ వ్యయం ప్రభుత్వమే భరిస్తుందని, ప్రజలు ముందుకురావాలని కోరారు. ఆయన వెంట సర్పంచి జవ్వాజీ తిరుపతిగౌడ్, ఎంపీడీవో అడెపు సత్యనారాయణ, ఏపీవో చంద్రయ్య, ఈవోపీఆర్డీ భారతి తదితరులు పాల్గొన్నారు.



విలాసాగర్‌లో మాట్లాడుతున్న శ్రీలక్ష్మి

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

బోయినపల్లి, న్యూస్‌టుడే: రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ శ్రీలక్ష్మి డిమాండ్ చేశారు. బుధవారం విలాసాగర్, రత్నంపేట, బోయినపల్లిలో రజక సంఘం నాయకులతో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. రజకులను ఎస్సీల జాబితాలో చేర్చాలని కోరుతూ ఖమ్మం జిల్లా నుంచి చేపట్టిన పాద యాత్ర అరవై రోజుకు చేరిందని చెప్పారు. రజకుల న్యాయమైన హక్కులు సాధించే వరకు పోరాడుతామని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని కోరారు. తెరాస మండల అధ్యక్షుడు ఏనుగుల కనకయ్య సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాగళ్ల అంజయ్య, జిల్లా కార్యదర్శి మైలారం దేవయ్య, జంగపల్లి నర్సయ్య, ప్రధాన కార్యదర్శి అక్కరాజు తిరుపతి, ఎడపల్లి లచ్చయ్య, కోశాధికారి రవి, విలాసాగర్ గ్రామ యూత్ అధ్యక్షుడు గంగపల్లి ప్రేమ్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.